సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

శుక్రవారం 6-3-2020

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 345

'రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కళకళలాడాలి. పాడిపంటలతో పులకించిపోవాలి'

ఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ ఢీ..

మహిళల టి20 ప్రపంచకప్‌లో తొలిసారి భారత్, ఆరోసారి ఆస్ట్రేలియా జట్లు ఫైనల్‌కు చేరాయి. గురువారం ఇంగ్లండ్‌తో జరగాల్సిన తొలి సెమీఫైనల్ వర్షం కారణంగా రద్దయింది. దాంతో టోర్నీ నిబంధనల ప్రకారం లీగ్ దశలో టాప్ ర్యాంక్‌లో నిలిచిన భారత్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. రెండో సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా ఐదు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. ఆదివారం మెల్‌బోర్న్ మైదానంలో భారత్, ఆస్ట్రేలియా జట్లు టైటిల్ కోసం తలపడతాయి. – స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సుమారు రెండు దశాబ్దాలుగా, భారతీయ స్కూటర్ రంగంలో, Activa గేమ్‌ని మారుస్తూ వస్తోంది. Activa 6Gలో జరుగుతున్న తాజా సాంకేతిక విప్లవం, స్కూటరింగ్ ప్రపంచాన్ని మొత్తం మార్చేయబోతోంది. సరికొత్త Activa 6G మరియు దాని కొత్త BS-VI ఇంజన్‌తో, హోండా ఒక బ్రహ్మాండమైన గేమ్‌ని మార్చేయగల 6ని స్కోర్ చేస్తోంది!

ఒక నిశ్శబ్ద విప్లవం | ఈ చిత్రంలో చూపబడిన ఉత్పాదన మార్కెట్లో లభిస్తున్న అసలు ఉత్పాదన కన్నా భిన్నంగా ఉండవచ్చు. ఈ చిత్రంలో చూపబడిన ఆక్సెసరీలు ప్రమాణిత ఎక్విప్‌మెంట్‌లో భాగం కావు. ^Activa 5G BS-IV కీలెస్ వేరియంట్‌తో పోలిస్తే, Activa 6G BS-VI కీలెస్ వేరియంట్‌కి, మైలేజ్ 10% ఎక్కువ అయింది. **షరతులు వర్తిస్తాయి. అన్ని విశేషతలూ అన్ని వేరియంట్స్‌లో భాగం కాకపోవచ్చు.

HET BS-VI | PGM-FI FUEL INJECTION | BEST DEAL HONDA Buy. Sell. Exchange | Joyclub | ALWAYS WEAR A HELMET WHILE RIDING | 3+3 అదనపు వారంటీ | Follow us on

హోండా అంటే HONDA

Honda Motorcycle and Scooter India Pvt. Ltd., Registered Office: Commercial Complex II, Sector - 49-50, Golf Course Extension Road, Gurugram - 122018 (Haryana), India; **Website:** www.honda2wheelersindia.com; **Customer Care:** customercare@honda2wheelersindia.com

Honda Exclusive Authorized Dealerships: NALGONDA: Sri Vigneshwara Honda - 9290143623, 9290053788; Kushal Honda - 08682-248822/33, 9160644472/73/74; **DVK ROAD:** Sri Vighneshwara Honda - 9000284042; **MIRYALGUDA:** Mereddy Honda - 9618688155, 08689230666/7; **KODAD:** GHR Honda - 8143121988; **HUZURNAGAR:** Mereddy Honda - 8683242888, 9618002354; **SURYAPET:** Sri Vigneshwara Honda - 8885312455, 8179181884; **DEVARAKONDA:** Mereddy Honda - 9010099967; **HALIA:** Mereddy Honda - 9618688166, 08680278822; **BHONGIR:** Kushal Honda - 08685-243555, 9154308152; **MOTHKUR:** Kushal Honda - 08694-287999, 9949939988; **THIRUMALGIRI:** Saraswathi Honda - 08693-243243 9505243243; **BIBINAGAR:** Kakateeya Honda - 9949588911, 9121886912; **CHITIYAL:** Sri Laxmi Narasimha - 9948138583, 9948537805; **ALER:** Kushal Honda - 9951208888; **CHOUTUPPAL:** Kushal Honda - 7330869678.

For Bulk/Institutional enquiries, please write us at: institutionalsales@honda2wheelersindia.com

విజయ్ సేల్స్

www.vijaysales.com
0253 6665566

TMC ఇప్పుడు

vijay sales®

ఎలక్ట్రానిక్స్ రేంజ్
అద్వితీయం, అద్భుతం!
అద్భుతాన్ని మించిన
అనుభూతి మీ సొంతం!!

ఎలక్ట్రానిక్స్ మరియు గృహోపకరణాలకు పెట్టింది పేరుగా నిలిచిన విజయ్‌సేల్స్, ముంబై వేదికగా 1967లో స్థాపించబడింది మొదలు... మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్ మరియు ఢిల్లీ రాష్ట్రాల వ్యాప్తంగా శరవేగంగా విస్తరించుకుంది. ఇప్పుడిక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సగర్వంగా అరంగేట్రం చేయనుంది.

స్మార్ట్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్, ఎయిర్ కండిషనర్స్, ఎలక్ట్రానిక్స్ & హోమ్ అప్లయన్సెస్‌తో కూడిన విస్తృత శ్రేణి లభ్యత – 'విజయ్‌సేల్స్' విశిష్టత.
కొనుగోలు అనంతర సేవల విశ్వసనీయత – 'విజయ్‌సేల్స్' ఘనత.

ఎప్పటికీ చెరగని జ్ఞాపకంగా మీ షాపింగ్‌ను మలచటం మా వంతు.
'విజయ్‌సేల్స్'కు సకుటుంబంగా విచ్చేయండి.
మా అతిథులుగా మీకిదే సుస్వాగతం.

52 ఏళ్ళ ఘనమైన చరిత్ర | **100** కు పైగా షోరూమ్‌లు | **20** నగరాలలో అందుబాటు (దేశ వ్యాప్తంగా) | **లక్షలాది** అభిమాన అతిథులు

VIJAY SALES SHOWROOMS: HYDERABAD | WARANGAL | VIJAYAWADA | VISAKHAPATNAM | RAJAHMUNDRY | TIRUPATI | GUNTUR | KAKINADA
MUMBAI | DELHI | THANE | NAVI MUMBAI | PUNE | SURAT | VADODARA | AHMEDABAD | GURUGRAM | FARIDABAD | NOIDA | INDIRAPURAM

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 345

శుక్రవారం 6-3-2020

'పారిశ్రామిక రంగానికి దీటుగా సేద్యరంగం ఎదగాలి. వ్యవసాయ ఫలాలు పదింతలు పెరగాలి'

శ్రీమంతులు పెరిగారు!
గ్లోబల్ నైట్‌ఫ్రాంక్ వెల్త్ రిపోర్ట్-2020 వెల్లడి - బిజినెస్‌లో

ఆర్‌బీఐ గుప్పిట్లోకి 'యస్'
విత్‌డ్రాయల్స్‌పై పరిమితులు.. ఏప్రిల్ 3 దాకా మారటోరియం -బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

● లోక్‌సభ నిర్ణయం

కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్

స్పీకర్ టేబుల్ నుంచి కాగితాలను లాగి.. విసిరేసినందుకు కాంగ్రెస్ సభ్యులైన గౌరవ్ గొగొయి, టీఎన్ ప్రతాపన్, దీన్ కురియకోస్, మనీకా ఠాగోర్, రాజ్‌మోహన్ ఉన్నిథన్, బెన్నీ బెహనన్, గుర్జీత్‌సింగ్ ఔజ్లాలను సస్పెండ్ చేస్తున్నట్లు లోక్‌సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

- 3లో

● నిర్భయ దోషుల ఉరి

మార్చి 20న..

నిర్భయ దోషులను ఈ నెల 20న ఉదయం 5:30 గంటలకు ఉరి తీయాలంటూ ఢిల్లీ కోర్టు గురువారం తీర్పు నిచ్చింది. దోషులకు ఉన్న అన్ని చట్టపరమైన దారులు ముగిశాయని, కాబట్టి ఉరి తేదీ ఖరారు చేయాలంటూ ఢిల్లీ ప్రభుత్వం కోర్టును కోరగా జడ్జి ధర్మేంద్ర రాణా ఈ మేరకు తీర్పు చెప్పారు.



- 3లో

● పీఎఫ్ వడ్డీ రేటు

8.5 శాతానికి తగ్గింపు

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ 2019-20 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్‌పై వడ్డీ రేటును 8.5 శాతానికి సవరించింది. అంతకు ముందు ఏడాది ఈ రేటు 8.65 శాతంగా ఉండగా.. ఈసారి ఏకంగా 7 ఏళ్ల కనిష్ట స్థాయికి తగ్గించింది. సీబీటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ తెలిపారు.

- బిజినెస్‌లో

● చైతన్యం.. ఆదర్శం

శక్తి స్వరూపం..

శక్తికి స్కెచ్ గీస్తే స్త్రీ రూపం వస్తుంది. శక్తికి స్క్రీన్‌ప్లే ఇస్తే స్త్రీ రూపకం అవుతుంది. ఎలా చెప్పడం? ఊరికే అనేయడమేనా శక్తి అంటే స్త్రీ అనీ, స్త్రీ అంటేనే శక్తి అని! ఊరికే కాదు. ప్రతి సందర్భంలోనూ మహిళా శక్తి కనిపిస్తుంది. మహిళ.. శక్తి స్వరూపంలా సాక్షాత్కరిస్తుంది.

- ఫ్యామిలీలో

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల. చిత్రంలో హెల్త్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ శంకర్

ఆ రెండూ నెగెటివ్

పుణే ల్యాబ్ నుంచి సమాచారం..

అనుమానం ఉన్న మరో 21 కేసులూ నెగెటివ్.. అవసరమైతే 10 వేల పడకలు

'ప్రైవేటు'లో ఫీజుల ధరలు నిర్ణయిస్తాం: వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి ఈటల

సాక్షి, హైదరాబాద్: గాంధీ ఆస్పత్రిలో పరీక్షలు చేసిన తర్వాత అనుమానం వచ్చి పుణేకు పంపిన రెండు కోవిడ్ వైరస్ కేసులు నెగెటివ్ వచ్చినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. కరోనా బాధితుడికి అపోలో ఆస్పత్రిలో సేవలు చేసిన శానిటరీ వర్కర్‌కు, ఇటీవల ఇటలీ వెళ్లొచ్చిన ఐటీ ఉద్యోగి ఇద్దరికీ వైరస్ సోకలేదని గురువారం ప్రకటించారు. ఈ ఇద్దరూ మూడ్రోజుల కింద గాంధీ ఆస్పత్రిలో చేరారు. ఇక్కడ చేసిన పరీక్షల్లో వైరస్ లోడ్ ఎక్కువగా ఉందని రావడంతో నమూనాలను పుణేకు పంపారు. అక్కడ కూడా బుధవారం చేసిన పరీక్షల్లో స్పష్టత రాలేదు. గురువారం మరోసారి పరీక్షలు చేసి వైరస్ సోకలేదని తేల్చారు. పుణే వైరాలజీ ల్యాబ్ ఇచ్చిన వైద్య పరీక్షల నివేదికలను మంత్రి మీడియాకు విడుదల చేశారు. నాలుగు రోజులుగా చాలా టెన్షన్ పడ్డామని, ఆ ఇద్దరికీ వైరస్ నెగెటివ్ రావడంతో కాస్త ఊరటగా ఉందని పేర్కొన్నారు. బుధవారం 21 మందికి కోవిడ్ పరీక్షలు చేశామని, వాళ్లకు కూడా నెగెటివ్ వచ్చిందని తెలిపారు. గురువారం మరో 10 మందికి సంబంధించి కోవిడ్ పరీక్షలు చేశామని చెప్పారు. వైరస్ కట్టడికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. ప్రజలెవరూ అతిగా స్పందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గాంధీలో చికిత్స తీసుకుంటున్న వైరస్ బాధితుడు కోలుకుంటున్నాడని తెలిపారు. అతడితో

> మాస్కుల ధరలు పెంచి అమ్ముతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ధరలు పెంచి అమ్ముతున్న షాపులను సీజ్ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలిచ్చాం. వైరస్ అనుమానితులు మాస్కులు వేసుకుంటే సరిపోతుంది.
> -మంత్రి ఈటల

మిగతా 2వ పేజీలో ▶

కోవిడ్ కలకలం నేపథ్యంలో వెలవెలబోతున్న హైటెక్ సిటీ ప్రాంతం

8న రాష్ట్ర బడ్జెట్ — ప్రవేశపెట్టనున్న మంత్రి హరీశ్

నేటి నుంచి అసెంబ్లీ

ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ తమిళిసై

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ 15వ సమావేశాలు శుక్రవారం ఉదయం 11 గం.కు ప్రారంభం కానున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తమిళిసై సౌందరరాజన్ తొలిసారిగా శాసనమండలి, శాసనసభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. శనివారం గవర్నర్ ప్రసంగంపై ప్రభుత్వం ప్రతిపాదించే ధన్యవాద తీర్మానంపై ఉభయ సభల్లోనూ చర్చ జరగనుంది. రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2020-21ను ఆదివారం శాసనసభలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టనున్నారు. అలాగే శాసనమండలిలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి బడ్జెట్ ప్రసంగాన్ని వినిపించనున్నారు. సోమవారం హోలీ కావడంతో సోమ, మంగళవారాలు అసెంబ్లీ సమావేశాలకు విరామం ప్రకటించి తిరిగి బుధవారం నుంచి సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ మేరకు బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీలో చర్చించి సభ ఎన్ని రోజులపాటు నిర్వహించాలనే అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నెల 22లోగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. శాసనసభను 10-12 రోజులు, మండలిని 5 రోజులపాటు నిర్వహించే అవకాశం ఉంది. 2019-20 పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌ను గతేడాది సెప్టెంబర్ 9 నుంచి 22 వరకు నిర్వహించగా శాసనసభ 11 రోజులు, మండలి 4 రోజులపాటు సమావేశమైంది. పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) వ్యతిరేకిస్తూ ఈ సమావేశాల్లో ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసే అవకాశం ఉంది. టీఆర్ఎస్‌కు చెందిన శాసనసభ, మండలి సభ్యులు శుక్రవారం ఉదయం 10 గంటలకు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి సమావేశాలకు హాజరుకానున్నారు.

> రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ
> 22 వరకు సమావేశాలు నిర్వహించే అవకాశం
> సీఏఏను వ్యతిరేకిస్తూ తీర్మానం!

నేటి నుంచి రాజ్యసభ నామినేషన్లు...
రాష్ట్ర కోటాలో రాజ్యసభ నుంచి ఏప్రిల్ 9న ఇద్దరు సభ్యులు రిటైర్ అవుతుండటంతో ఖాళీ అవుతున్న స్థానాలకు శుక్రవారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 18న నామినేషన్ల ప్రక్రియ ముగించి ఎన్నిక అనివార్యమయ్యే పక్షంలో 26న పోలింగ్ నిర్వహించడంతోపాటు అదే రోజు సాయంత్రం ఫలితం ప్రకటిస్తారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల ప్రక్రియ జరుగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

మండలి చైర్మన్ నూతన చాంబర్...
శాసనమండలి ఆవరణలో చైర్మన్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన చాంబర్‌ను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మండలి చైర్మన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావుతోపాటు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు పాల్గొన్నారు.

రేపు కేబినెట్ భేటీ

బడ్జెట్‌కు ఆమోదం తెలపనున్న మంత్రి మండలి అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

సాక్షి, హైదరాబాద్

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన శనివారం సాయంత్రం ప్రగతి భవన్‌లో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరగనుంది. ఈ భేటీలో 2020-21 వార్షిక బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకు సంబంధించిన తుది గణాంకాలపై సీఎం కేసీఆర్ ఇప్పటికే కసరత్తు పూర్తి చేశారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై అసెంబ్లీలో తీర్మానం, ఇతర అంశాలకు సంబంధించి మంత్రివర్గ సహచరులకు కేసీఆర్ దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహంపై సహచరులతో చర్చించి ఖరారు చేయనున్నారు.

తమిళనాడుకు తాగునీరు

ఏపీ సీఎం వైఎస్ జగన్‌తో చర్చించాక కేసీఆర్ సూత్రప్రాయ అంగీకారం

తమ రాష్ట్రానికి తాగునీటిని విడుదల చేయాలని తమిళనాడు విజ్ఞప్తి

సీఎంతో తమిళనాడు మంత్రుల బృందం ప్రత్యేక భేటీ



సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తమిళనాడు మంత్రులు జయకుమార్, ఎస్పీ వేలుమణి

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో సంప్రదింపులు జరిపిన అనంతరం తమిళనాడుకు తాగునీరు సరఫరా చేసేందుకు రాష్ట్ర సీఎం కేసీఆర్ సూత్రప్రాయంగా అంగీకరించారు. గురువారం ప్రగతిభవన్‌లో తమిళనాడు మంత్రులు సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యి తమ రాష్ట్రానికి తాగునీరు ఇవ్వాలని అభ్యర్థించారు. వారి అభ్యర్థనపై కేసీఆర్ స్పందిస్తూ.. ఈ విషయంపై ఏపీ సీఎంతో కూడా సంప్రదింపులు జరపాల్సి ఉన్నందున.. తమిళనాడు ముఖ్యమంత్రి నుంచి అధికారికంగా ఇరు రాష్ట్రాలకూ లేఖలు రాయాలని వారికి సూచించారు. అనంతరం మూడు రాష్ట్రాల అధికారులు, నిపుణుల స్థాయిలో సమావేశం జరపాలని.. ఈ సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ఒక నివేదిక రూపొందించాలని తెలిపారు. అనంతరం అధికారుల స్థాయిలో ఏకాభిప్రాయం వచ్చిన తర్వాత తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తద్వారా పరస్పర సహకారంతో రాష్ట్రాలు ఏం సాధించగలుగుతాయో దేశానికి వెల్లడవుతుందన్నారు. తాగునీటి సమస్య విషయంలో పొరుగు రాష్ట్రాలు ఉదారంగా వ్యవహరించాలని అన్నారు. గతంలో ఇదే విషయాన్ని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రస్తావించానని చెప్పారు. తమిళనాడు తాగునీటి సమస్య అంశాన్ని కూడా టీఆర్ఎస్ ఎంపీలు ఒకటి రెండు పర్యాయాలు లోక్‌సభలో ప్రస్తావించిన విషయాన్ని కేసీఆర్ గుర్తు చేశారు. తాగునీటి విషయంలో తమిళనాడు ఎదుర్కొంటున్న సమస్యపై దేశం మొత్తం సిగ్గుపడాలన్నారు. దేశంలో 70వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, సాగునీటికి కేవలం 30 వేల టీఎంసీలు మాత్రమే అవసరమవుతాయని, మరో 10 వేల టీఎంసీలతో దేశ తాగునీటి అవసరాలు తీర్చవచ్చని కేసీఆర్ అన్నారు. మిగతా అన్ని విషయాల కంటే తాగునీటి అంశంపైనే పోరాడేం దుకు ప్రత్యేక వ్యూహాన్ని సిద్ధం చేసుకోవాలని ప్రతినిధుల బృందానికి సూచించారు.

దేశం అర్థం చేసుకున్నప్పుడే పరిష్కారం..
తమిళనాడు తాగునీటి అవసరాలను దేశం మొత్తం అర్థం చేసుకున్నప్పుడే

మిగతా 2వ పేజీలో ▶

కుండకత్

మీరు ఆ మాస్క్ తొలగిస్తే అల్లర్లపై వివరణ ఇస్తారట మేడం!

రేవంత్‌రెడ్డి అరెస్టు

కేటీఆర్ బంధువుల ఫాంహౌస్‌ను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించడంపై కేసు

విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మల్కాజ్‌గిరి ఎంపీ

అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచిన పోలీసులు

14 రోజుల రిమాండ్.. చర్లపల్లి జైలుకు తరలింపు

మణికొండ/కుషాయిగూడ

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బంధువులకు చెందిన ఫాంహౌస్‌ను అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాతో చిత్రీకరించిన కేసులో మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డి అరెస్టయ్యారు. ఇదే కేసులో ఆయన అనుచరులు ఎం.జైపాల్‌రెడ్డి, ఓంప్రకాశ్‌రెడ్డి, ప్రవీణ్‌పాల్ రెడ్డి, విజయసింహారెడ్డి, డ్రోన్ ఆపరేటర్లు రాజేశ్, శివకృష్ణను పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో రేవంత్‌ను మొదటి నిందితుడిగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విచారణ నిమిత్తం గురువారం నార్సింగి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన రేవంత్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయం తెలియడంతో ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. తమ నాయకుడితో మాట్లాడాలని, స్టేషన్ లోపలకు అనుమతించాలంటూ వాదనకు దిగారు. దీంతో రేవంత్‌ను మరో గేటు నుంచి బయటకు తరలించారు. ఆ గేటు దగ్గరే ఉన్న రేవంత్ అనుచరులు పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్‌ను తొలుత గోల్కొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉప్పర్‌పల్లిలోని 14వ మెట్రోపాలిటన్ కోర్టు జడ్జి సంతోష్‌కుమార్

గురువారం రాత్రి రేవంత్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలిస్తున్న పోలీసులు

మిగతా 2వ పేజీలో ▶

జ్వరం, జలుబుంటే తగ్గే వరకు బడికి రాకండి

కోవిడ్ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్

కోవిడ్ నేపథ్యంలో పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్లకు జ్వరం, జలుబు, శ్వాస సంబంధ సమస్యలుంటే మూడ్రోజులపాటు బడికి రావద్దని లేదా ఆ లక్షణాలు తగ్గే వరకు రావద్దని పాఠశాల విద్యాశాఖ స్పష్టంచేసింది. అలాగే ఆ లక్షణాలుంటే వెంటనే డాక్టర్‌కు చూపించుకోవాలని, తగిన చికిత్స తీసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు గురువారం పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ సీహెచ్ రమణకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. డీఈవోలు తమ జిల్లాల్లోని పాఠశాలల్లో కోవిడ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం పాఠశాల అసెంబ్లీలో కోవిడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. తరచూ సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటివి చేయాలని విద్యార్థులకు చెప్పాలన్నారు. పాఠశాలల పనివేళల్లో కనీసం మూడు నాలుగుసార్లు చేతులు శుభ్రపరచుకునేలా అవసరమైన లిక్విడ్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ జారీ చేసిన జాగ్రత్తలను పాఠశాలల నోటీసు బోర్డుల్లో డిస్‌ప్లే చేయాలని పేర్కొన్నారు. పాఠశాలల తలుపులు, దర్వాజాలు సబ్బుతో క్లీన్ చేయాలని పేర్కొన్నారు. ఎవరి కుటుంబాల్లోనైనా కోవిడ్ బాధిత దేశాల నుంచి వచ్చిన వారు ఉంటే వారిని 14 రోజుల పాటు ప్రత్యేకంగా ఉంచి తగిన చర్యలు చేపట్టాలన్నారు.

పాత్రికేయ ప్రముఖుడు 'పొత్తూరి' అస్తమయం

అనారోగ్యంతో కన్నుమూత మహాప్రస్థానంలో అంత్యక్రియలు

సాక్షి, హైదరాబాద్: విలువలతో కూడిన సుదీర్ఘ జర్నలిజం ప్రస్థానంతో పాటు చివరి శ్వాస వరకు పాఠకుల్లో, బలహీనుల పక్షాన నిలిచిన సీనియర్ జర్నలిస్టు, ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ పొత్తూరి వెంకటేశ్వరరావు (86) గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. మాసబ్‌ట్యాంక్ విజయనగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆయన కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఫిబ్రవరి 7వ తేదీ నుంచి బంజారా హిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన చివరి కోరిక మేరకు మూడు రోజుల క్రితమే ఆస్పత్రి నుంచి ఇంటికి తరలించారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి

మిగతా 2వ పేజీలో ▶

వచ్చే నెల 7న 'నిజామాబాద్ ఎమ్మెల్సీ' పోలింగ్

- 12న నోటిఫికేషన్, 19 వరకు నామినేషన్లు
- ఏప్రిల్ 7న ఉప ఎన్నిక, 9న ఓట్ల లెక్కింపు

సాక్షి, హైదరాబాద్/న్యూఢిల్లీ: తెలంగాణ శాసన మండలిలో సుమారు ఏడాదికి పైగా ఖాళీగా ఉన్న నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నిజామాబాద్ స్థానిక సంస్థల కోటాలో టీఆర్ఎస్ పక్షాన శాసన మండలికి ఎన్నికై న ఆర్.భూపతిరెడ్డి పార్టీ ఫిరాయించారనే కారణంతో గత ఏడాది జనవరి 16న మండలి చైర్మ న్ అనర్హత వేటు వేశారు. 2022, జనవరి 4 వరకు నిజామాబాద్ కోటా శాసన మండలి సభ్యుడి పద వీ కాలం ఉండ టంతో ఖాళీని భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 12న ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేసి 19 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 23వ తేదీ నామినేషన్ల ఉప సంహరణకు గడువు కాగా, ఎన్నిక అనివార్యమయ్యే పక్షంలో ఏప్రిల్ 7వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రి ల్ 9న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితం ప్రకటిస్తారు. ఏప్రిల్ 13లోగా నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఉప ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌లో పేర్కొంది.

ప్రాజెక్టుల్లో 'ఆవిరి' లెక్కలెంత..?

- సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులవారీ చెప్పాలని తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్‌లో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఆవిరి నష్టాలు (ఎవాపరేషన్ లాస్సెస్)పై కృష్ణా బోర్డు దృష్టి పెట్టింది. ప్రస్తుతం వేసవి సీజన్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టుల్లో ఉండే ఆవిరి నష్టాల లెక్కలు తేల్చాలని నిర్ణయించింది. ఇప్పటికే తనవద్ద ఉన్న వివరాలతో ఆవిరి నష్టాలను అంచనా వేసిన కృష్ణాబోర్డు, దీనిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అభిప్రాయాలను సైతం కోరింది. ఈ నష్టాలను లెక్కిస్తున్న తీరు, ఇంతవరకు జరిగిన ఆవిరి నష్టాలపై తమకు నివేదిక సమర్పించాలని కోరుతూ గురువారం బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం ఇరు రాష్ట్రాలకు లేఖలు రాశారు. ఇందులో ప్రాజెక్టుల నుంచి గత ఏడాది జూన్ నుంచి ఇంతవరకు రెండు ప్రాజెక్టుల పరిధిలో నీటి విడుదల, ప్రవాహాలు, విద్యుత్ వినియోగం, నిల్వలు తదితర వివరాల ఆధారంగా ఆవిరి నష్టాలపై తన అభిప్రాయాన్ని తెలిపింది. శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో గత ఏడాది జూన్‌నుంచి ఫిబ్రవరి చివరి వరకు 50 రోజులు ఎలాంటి ఆవిరి నష్టాలు లేవని, 128 రోజుల్లో మాత్రం 300 క్యూసెక్కులు అంతకుమించి ఆవిరి నష్టం ఉందని తెలిపింది. ఆగస్టు, అక్టోబర్ మధ్యలో ఆవిరి నష్టాలు 450 నుంచి 900 క్యూసెక్కుల మేర ఉన్నాయంది. మొత్తంగా శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో 2016-17లో 7.40 టీఎంసీ, 2017-18లో 3.02, 2018-19లో 4.07, 2019-20 (ఫిబ్రవరి) వరకు 6.65 టీఎంసీలుగా ఉందని బోర్డు వెల్లడించింది. ఇక సాగర్ పరిధిలో 143 రోజుల పాటు 300 క్యూసెక్కులకు పైగా ఆవరి నష్టాలున్నాయని బోర్డు వెల్లడించింది. ఇక 2016-17లో 10.58, 2017-18లో 8.88, 2018-19లో 11.66, 2019-20లో 7.64 టీఎంసీల మేర ఆవిరి నష్టాలున్నాయని తెలిపింది.తెలుగు రాష్ట్రాలు 2019-20 ఏడాదిలో ఏ మేరకు ఆవిరి నష్టాలు గమనించాయో తమకు తెలియజేయాలని కోరింది.

మహమ్మారి.. మాటునే ఉంది

- అప్రమత్తంగా ఉండాలి.. కోవిడ్ వ్యాప్తిపై హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: 'చైనాలో మొదలైన కోవిడ్-19 (కరోనా) కోరలు చాచి విశ్వాన్ని వణికిస్తోంది. రాష్ట్రంలో ఆ వైరస్ ఉన్నట్లుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఆ మహమ్మారి మాటునే ఉందనుకుని అప్రమత్తంగా ఉండాలి'అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిలతో కూడిన ధర్మాసనం సూచించింది. హోలీ వేడుకల్ని నిషేధించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్‌కు చెందిన జి.సిద్ధలక్ష్మి దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని ధర్మాసనం గురువారం మరోసారి విచారించింది. కేవలం విమానాశ్రయాల ద్వారానే ఈ వైరస్ వ్యాప్తి అవుతుందనే అభిప్రాయం కరెక్టు కాదని గుర్తుంచుకోవాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సామాన్యులు ప్రయాణించే బస్సులు, రైల్వేస్టేషన్లనైనా దృష్టి కేంద్రీకరించి, ప్రత్యేక వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే మురికివాడల సమీపంలో ఐసోలేటెడ్ వార్డులు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది. తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదావేసింది.

టెస్కాబ్ చైర్మన్‌గా మళ్లీ రవీందర్‌రావు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టెస్కాబ్) ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. హైదరాబాద్‌లోని టెస్కాబ్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష పదవికి కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, వైస్ చైర్మన్ పదవికి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నామినేషన్లు వేశారు. రెండు పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైంది. టెస్కాబ్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రవీందర్‌రావు, గొంగిడి మహేందర్‌రెడ్డిలను వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి, హైదరాబాద్ నగర మేయర్ బొంతు రామ్మోహన్, విప్ భానుప్రసాద్, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కొండూరు రవీందర్‌రావు టెస్కాబ్‌కు రెండోసారి ఎన్నిక కావడం గమనార్హం.

రవీందర్‌రావు

మహేందర్‌రెడ్డి

ద్వితీయ సంవత్సర పరీక్షలకు 15,483 మంది గైర్హాజరు

- 22 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు
- జవాబు పత్రాలను ఎత్తుకెళ్లిన ఒకరిపై ఎఫ్ఐఆర్ నమోదు

సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో మొదటి రోజైన గురువారం ద్వితీయ భాష పేపరు పరీక్షకు 15,483 మంది (3.69 శాతం) గైర్హాజరయ్యారు. మొత్తంగా పరీక్షలు రాసేందుకు 4,18,944 మంది రిజిస్టర్ చేసుకోగా, 4,03,459 మంది హాజరయ్యారు. అందులో 22 మంది మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడటంతో వారిపై మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేశారు. నిజామాబాద్‌లో ఇద్దరు, యాదాద్రిలో 5 మంది, రంగారెడ్డిలో 12 మంది, మహబూబ్‌నగర్‌లో ఒకరు, మెదక్‌లో ఒకరు, నారాయణ్‌పేట్‌లో ఒకరిపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదుచేశారు. మహబూబ్‌నగర్‌లో జవాబు పత్రాలను ఎత్తుకెళ్లిన ఒకరిని పట్టుకొని, పోలీసులకు అప్పగించామని, అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ వెల్లడించారు.

శత్రువుల డ్రోన్లను హ్యాక్ చేస్తాయి

- సరికొత్త డ్రోన్లను డిజైన్ చేసిన 'ఐఐటీ మద్రాస్'
- వ్యక్తులు, వాహనాలను గుర్తించేందుకూ వాడొచ్చు
- పోలీసులు, మిలిటరీ వర్గాలకు ఎంతో ఉపయుక్తం

సాక్షి, హైదరాబాద్

పెళ్లిళ్లు మొదలుకొని వ్యవసాయం వరకు.. డ్రోన్లను వాడని రంగం అంటూ లేదంటే అతిశయోక్తి కాదేమో. అయితే.. ఉగ్రవాదులెవరైనా ఈ డ్రోన్లను వాడితే? దేశ రక్షణకు కీలకమైన స్థావరాలపై దాడులకు పాల్పడితే? ఏం ఫర్వాలేదంటున్నారు ఐఐటీ మద్రాస్ పరిశోధకులు. ఇలాంటి శత్రు డ్రోన్లను గుర్తించేందుకు వీరు ఓ కొత్త రకం డ్రోన్లను డిజైన్ చేశారు. కృత్రిమ మేధ సాయంతో పనిచేస్తూ, శత్రువుల డ్రోన్లను హ్యాక్ చేసి, వాటి దిశ మార్చి సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా చేస్తాయని ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ డ్రోన్లను ఇంటర్నెట్ ద్వారా ఎక్కడి నుంచైనా నియంత్రిం చొచ్చు. ఇవి పోలీసులు, మిలిటరీ వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొంటున్నారు.

ఇవి ఎంతో భిన్నం..

ఇప్పుడు అందుబాటులో ఉన్న డ్రోన్ల పని తీరుకు ఇవి పూర్తి భిన్నంగా పనిచేస్తాయి. ఇంటర్నెట్ ద్వారా డ్రోన్లను నియంత్రించే అవకాశం ఉండటం వల్ల ఒకటి కంటే ఎక్కువ డ్రోన్లను ఏకకాలంలో ఉపయోగించొచ్చు. వాహనాలు, మానవులు, ఇతర వస్తువులను గుర్తించేందుకు ఒకేసారి బోలెడన్ని ఈ డ్రోన్లను వాడొచ్చన్నమాట.

చీకట్లోనూ పనిచేస్తుంది..

ఈ డ్రోన్లను ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థి వసు గుప్తా, ఐఐటీ మద్రాస్‌లోని ఆర్ఏఎఫ్‌టీ ల్యాబ్‌కు చెందిన రిషభ్ వశిష్టలు కలసి రూపొందించారు. 'ఇవి తమ చూపుతోనే నేరుగా వస్తువులను, వ్యక్తులను కచ్చితంగా గుర్తించగలవు. నమూనా డ్రోన్ల సామర్థ్యాన్ని పరీక్షించిన తర్వాత అవసరమైన వారికి అందుబాటులోకి తీసుకొస్తాం'అని ప్రాజెక్టుకు నేతృత్వం వహించిన ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రంజిత్ మోహన్ వివరించారు. అవసరాలకు తగ్గట్టుగా వీటితో పనిచేయించుకోవచ్చని, ఒకేసారి బోలెడన్ని వాహనాలను ట్రాక్ చేయడమూ సాధ్యమని తెలిపారు. డీప్ న్యూరల్ నెట్‌వర్క్స్ సాయంతో పనిచేసే ఈ కొత్త డ్రోన్ల సాయంతో చీకటిలోనూ కదలికలను గుర్తించొచ్చనని, ఇందుకు పరారుణ కాంతి కిరణాలను వాడాల్సిన అవసరం ఉండదని చెప్పారు.

గాల్లోనే హ్యాక్ చేస్తాయి..

ఈ కొత్త డ్రోన్లు నకిలీ జీపీఎస్ సంకేతాలను ప్రసారం చేయడం ద్వారా శత్రు డ్రోన్లను తప్పుదోవ పట్టిస్తాయని, నకిలీ జీపీఎస్ ప్యాకెట్లను విడుదల చేస్తూ వాటిని కావాల్సిన చోట సురక్షితంగా దింపేస్తాయని వసు గుప్తా, రిషభ్ వశిష్టలు తెలిపారు. శత్రువుల డ్రోన్ల కోసం ప్రత్యేకంగా జీపీఎస్ సంకేతాలను అభివృద్ధి చేసి వాటిని హ్యాక్ చేస్తాయన్నమాట. తాము ఇప్పటికే ఈ సాఫ్ట్‌వేర్ ఆధారిత నకిలీ జీపీఎస్ సంకేతాలను అందుబాటులో ఉన్న అన్ని రకాల జీపీఎస్ రిసీవర్లతో పరిశీలించి చూశామని, నాలుగైదు సెకన్ల లోనే శత్రువుల డ్రోన్లను తమ అధీనంలోకి తీసుకురావడం సాధ్యమైందని వివరించారు.

డ్రోన్‌తో పాటు వసు గుప్త, రిషభ్ వశిష్ట

ఇష్టారాజ్య వసూళ్లు కుదరదు!

- తాము చెప్పినట్లే వసూలు చేయాలని సర్కారు ఆదేశం
- ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో మంత్రి ఈటల సమావేశం
- 80 ఆస్పత్రుల యాజమాన్యాలకు సూచనలు, మార్గదర్శకాలు

సాక్షి, హైదరాబాద్: కోవిడ్ వైద్యం పేరుతో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేయకుండా సర్కారు అడ్డుకట్ట వేసింది. కోవిడ్ వైరస్ లక్షణాలతో వచ్చిన వారికి ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేసేందుకు సర్కారు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తారన్న ప్రజల ఫిర్యాదు నేపథ్యంలో కట్టుదిట్టమైన నిర్ణయాలు తీసుకుంది. ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రుల్లో కోవిడ్ అనుమానంతో ఎవరైనా చేరి చికిత్స పొందేంత వరకు ఆస్పత్రి వర్గాలు ఎంత ఫీజు వసూలు చేస్తాయన్న దాంతో తమకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ఒకవేళ వారికి కోవిడ్ ఉన్నట్లు తేలితే తదుపరి చేసే వైద్యానికి ఫీజును తామే ఖరారు చేస్తామని, ఆ ప్రకారమే వసూలు చేయాలని సర్కారు స్పష్టం చేసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ గురువారం హైదరాబాద్ సహా చుట్టుపక్కల ఉన్న ప్రముఖమైన కార్పొరేట్ ఆస్పత్రులు సహా మొత్తం 70-80 ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేశారు. కోవిడ్ పేరుతో ప్రైవేటు ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేయకుండా పర్యవేక్షించాలని నిర్ణయించారు.

ఆదేశాల మేరకే నడుచుకోవాలి..

కోవిడ్ చికిత్స విషయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను, ప్రొటోకాల్ పద్ధతులను వారికి మంత్రి వివరించారు. కోవిడ్ ఐసోలేషన్ వార్డుల ఏర్పాటులో ఎలాంటి విధానాలు పాటించాలి.. వైద్య సిబ్బందికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి.. ప్రధానంగా శాంపిల్స్ సేకరణ, క్వారంటైన్‌లో పాటించాల్సిన జాగ్రత్తలను ఆస్పత్రులకు వివరించారు. కోవిడ్ అనుమానిత కేసులు వస్తే వారికి అందించే చికిత్స విషయంలో ఎంత ఫీజు వసూల్ చేయాలన్నది తామే నిర్ధారించి వెల్లడిస్తామని తెలిపారు. అలాగే ఓపీలో చేసుకోవాల్సిన మార్పుల గురించి అధికారులు ప్రైవేటు ఆస్పత్రులకు వివరించారు. ప్రధానంగా కోవిడ్ బాధితులు, రోగుల విషయంలో తమ ఆదేశాల మేరకే నడుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి జిల్లా నుంచి 10 మంది సిబ్బంది

కోవిడ్ నేపథ్యంలో హైదరాబాద్‌లో పని చేసేందుకు ప్రతి జిల్లా నుంచి 10 మంది వైద్య సిబ్బందిని డిప్యూటేషన్‌పై వేశారు. వారంతా గురువారం రిపోర్టు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కరోనా విషయంలో పాటించాల్సిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఆ వైరస్‌ను సమర్థంగా ఎదుర్కోవడంపై ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రం తన కార్యాకలాపాలను ప్రారంభించారు. కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు చేపట్టే చర్యల విషయంలో రోజూ ఉదయం 10 గంటలకు సమావేశం కావాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. రోజువారీ కార్యాచరణను సిద్ధం చేయనుంది. ఇప్పటికే ఆరు కమిటీలను కూడా వేసింది. గురువారం మంత్రి ఈటల రాజేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోఉన్నతాధికారులతోసమావేశమయ్యారు. కోవిడ్‌పై చేపట్టిన చర్యలు, తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.

సర్వైలైన్స్ కమిటీతో ఈటల సమావేశం

కాగా, బుధవారం వేసిన ఆరు కమిటీల సభ్యులకు సంబంధించిన వివరాలపై గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆరు కమిటీల్లో ఒకటైన సర్వైలెన్స్ కమిటీ సభ్యులతో గురువారం మంత్రి ఈటల రాజేందర్ సమావేశమయ్యారు. ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలో అధికారులకు ఆయన వివరించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో పనిచేసే సిబ్బందికి అదనపు వేతనం, సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. కాగా, కోవిడ్ వ్యాప్తి చెందకుండా చర్యలపై రాష్ట్ర సర్కారు సన్నద్ధతపై తెలుసుకునేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చింది. కొన్ని రోజుల పాటు ఆ బృందం ఇక్కడే ఉంటుంది. గురువారం గాంధీ, చెస్ట్ ఆస్పత్రులను సందర్శించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ బృందం కూడా కోవిడ్ ఏర్పాట్లపై పర్యవేక్షించింది.

కేరళకు వైద్య బృందం..

కేరళకు 10 మంది సభ్యులతో కూడిన వైద్య బృందం గురువారం వెళ్లింది. వైరస్ సోకిన వారికి అందిస్తున్న చికిత్స, వైద్య విధానాలపై అధ్యయనం చేయనుంది. దీంతో పాటు విమానాశ్రయాల్లో ఎటువంటి స్క్రీనింగ్ చేస్తున్నారు.. కంట్రోల్ రూం నిర్మాణం, కాల్‌సెంటర్ పనితీరు, పలు కమిటీల ఏర్పాటు, కమ్యూనిటీ స్ట్రాటజీ, ఐసోలేషన్ సౌకర్యాలు, కేసును డీల్ చేసిన వైద్య బృందంతో చర్చలు జరుపుతుంది. 3 రోజుల పాటు అధ్యయనం చేసి 8న తిరిగివస్తారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. మరోవైపు శుక్రవారం ఆరుగురు సభ్యుల వైద్య బృందాన్ని కోవిడ్‌పై ప్రత్యేక శిక్షణ కోసం ఢిల్లీకి పంపిస్తున్నారు. కాగా, గాంధీ ఆస్పత్రి నుంచి కోవిడ్ ఐసోలేషన్ వార్డులను ఎత్తివేయాలని గాంధీ మెడికల్ కాలేజీకి చెందిన తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అందులో చికిత్స పొందుతున్న అనుమానితులు, రోగులను వికారాబాద్ టీబీ ఆసుపత్రికి తరలించాలని కోరింది.

ఆస్పత్రులకు మార్గదర్శకాలివే..

- ప్రతి ఆస్పత్రిలో కోవిడ్ అవగాహన సమాచారంతో బోర్డులు ఏర్పాటు చేయాలి.
- ఫ్లూ లక్షణాలతో వచ్చే వారికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి.
- రోగి ప్రయాణానికి సంబంధించిన వివరాలు తెలుసుకోవాలి.
- విదేశీ ప్రయాణికులు, వారితో కలిసి, లక్షణాలున్న ప్రతివారి వివరాలను కచ్చితంగా రికార్డు చేయాలి.
- ఏదైనా ఆస్పత్రిలో అలాంటి లక్షణాలతో చేరితే, ఐసోలేషన్ వార్డులో ఉంచి, శాంపిళ్లు సేకరించి గాంధీ ఆస్పత్రికి పంపాలి.
- శాంపిల్స్ సేకరణ, వాటి రవాణా, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటులో కచ్చితంగా ప్రొటోకాల్ ప్రకారం నడుచుకోవాలి.
- ఆస్పత్రులన్నీ తమ వైద్య సిబ్బందికి వ్యక్తిగత శుభ్రతతో పాటు రక్షణ చర్యలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి నివారణలో ప్రతి ఆస్పత్రి కచ్చితమైన విధానాలు పాటించాలి.
- వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు, వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి.

ఆ రెండూ నెగెటివ్

▶ మొదటి పేజీ తరువాయి

అతి సన్నిహితంగా మెలిగిన తల్లిదండ్రులకు, అపోలో వైద్య సిబ్బందికి కూడా వైరస్ సోకలేదన్న విషయాన్ని గమనించాలన్నారు. వైరస్ సోకిన వ్యక్తికి దగ్గర్లో ఉన్నంత మాత్రాన ఇది సోకదని చెప్పారు. నెగెటివ్ వచ్చినంత మాత్రా నతామువిశ్రమించబోమని పేర్కొన్నారు.

10 వేల పడకలు సిద్ధం..

అన్ని ప్రైవేటు టీచింగ్ ఆసుపత్రుల్లో ఐసోలేషన్ వార్డులు సిద్ధమయ్యాయని చెప్పారు. ఆయా ఆసుపత్రుల్లో 10 వేల పడకలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటన్నింటినీ వాడుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఎలాంటి భయాందోళనలు పడాల్సిన అవసరంలేదని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారన్నారు. ఒకవేళ అవి నిండినా డబుల్ బెడ్రూం ఇళ్లల్లోనూ 80 వేల గదులు అందుబాటులో ఉన్నాయని సీఎం చెప్పిన విషయాన్ని ఈటల ప్రస్తావించారు.

ఇక్కడి వాతావరణం అననుకూలం..

అధిక ఉష్ణోగ్రతలు కోవిడ్ వైరస్‌కు అనుకూలంగా లేదన్న విషయాన్ని మంత్రి పునరుద్ఘాటించారు. కోవిడ్ వ్యాప్తి, నియంత్రణ తదితర అంశాలపై 200 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని వ్యవహరించొద్దని మెడికల్ షాపుల యజమానులకు మంత్రి హెచ్చరించారు. మాస్కుల ధరలు పెంచి అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ధరలు పెంచి అమ్ముతున్న షాపులను సీజ్ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలిచ్చామని తెలిపారు. అయితే వైరస్ అనుమానితులు మాస్కులు వేసుకుంటే సరిపోతుందని, అందరూ వేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొంతమంది దగ్గ వచ్చినా గాంధీకి వస్తున్నారని, టెస్టులు చేయాలని కోరుతున్నారని చెప్పారు. అవసరమైతే డబ్బులు కూడా ఇస్తామంటున్నారని, డబ్బులు ఇస్తే చేసే టెస్టులు కావని వ్యాఖ్యానించారు. కోవిడ్ లక్షణాలు ఉండి, విదేశాలకు వెళ్లి వచ్చిన వారికే టెస్టులు చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒకరి నుంచి ఒకరికి వైరస్ వ్యాపించలేదన్న విషయాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. దగ్గు, జలుబు వచ్చిన వాళ్లంతా కోవిడ్ అని భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ పేరిట ప్రైవేటు హాస్పిటళ్లు కూడా ప్రజలను భయపెట్టొద్దని చెప్పారు. కోవిడ్ అనుమానితులకు, పాజిటివ్ కేసులకు చికిత్స ఇచ్చే ఆస్పత్రులకు ఈ విషయంపై స్పష్టం చేశామని తెలిపారు. కోవిడ్ పేషెంట్ల ట్రీట్‌మెంట్ ప్రొసీడర్, ఖర్చును సైతం ప్రభుత్వమే డిసైడ్ చేస్తుందని చెప్పారు. సమావేశంలో ప్రజారోగ్య డైరెక్టర్ శ్రీనివాసరావు, వైద్య విద్య డైరెక్టర్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

పాత్రికేయ ప్రముఖుడు 'పొత్తూరి' అస్తమయం

▶ మొదటి పేజీ తరువాయి

విషమించి గురువారం కన్నుమూశారు. ఆయనకు భార్య సత్యవాణి, కుమారులు ప్రేమ్‌గోపాల్, రహీ ప్రకాష్, కుమార్తెలు వాత్సల్య, పద్మజ ఉన్నారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే పలువురు జర్నలిస్టులు, పాత్రికేయ సంఘాల ప్రతినిధులు మాసబ్‌ట్యాంక్ విజయనగర్ కాలనీలోని ఆయన నివాసానికి వచ్చి నివాళులర్పించారు. అనంతరం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించారు.

సుదీర్ఘ పాత్రికేయ ప్రస్థానం

గుంటూరు జిల్లా పొత్తూరులో 1934 ఫిబ్రవరి 8న జన్మించిన పొత్తూరి వెంకటేశ్వరరావు.. 1957లో తన సమీప బంధువైన బీవీ రాజు సారథ్యంలో వెలువడిన ఆంధ్రజనత పత్రిక ద్వారా జర్నలిజంలోకి అడుగుపెట్టారు. ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ఈనాడు, ఉదయం పత్రికల్లో కీలక హోదాల్లో పనిచేశారు. జర్నలిజంలో విలువలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన ఆయన తన అభీష్టానికి భిన్నంగా ఓ పత్రిక యాజమాన్యం ఒక వార్తను నిలిపివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ సంపాదక బాధ్యతల నుంచి తప్పుకున్నారు. 2005లో అప్పటి ప్రభుత్వం మావోయిస్టులతో జరిపిన చర్చల్లోనూ పొత్తూరి ప్రతినిధిగా పాల్గొన్నారు. ఆయన వ్యాసప్రభ, చింతన, నాటి పత్రికలు -మేటి విలువలు తదితర పుస్తకాలతో పాటు 'విధి నా సారథి' పేరుతో ఆత్మకథను రాశారు.

సీఎం కేసీఆర్ సంతాపం

సీనియర్ జర్నలిస్టు పొత్తూరి వెంకటేశ్వరరావు మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన కృషిని, అందించిన సేవలను ముఖ్యమంత్రి కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పొత్తూరి అందించిన నైతిక మద్దతును సీఎం గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.అదేవిధంగా ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా వెంకటేశ్వరరావు మరణం పట్ల శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, టి.హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి ,ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం తెలిపారు. అదే విధంగా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ , టీపీసీసీ అధ్యక్షుడు,ఎంపీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, సీపీఐ నేత సురవరం సుధాకరరెడ్డి, సీపీఐ కార్యదర్శి చాడవెంకటరెడ్డి, సీపీఎం కార్యదర్శి తమ్మినేనివీరభద్రంలు వేర్వేరు ప్రకటనల్లో తమ సంతాపం వ్యక్తపరిచారు.

సనోఫి సంస్థ ప్రతినిధి జెఫ్రాయ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రులు కేటీఆర్, దయాకర్‌రావు, ప్రశాంత్‌రెడ్డి. చిత్రంలో వరప్రసాద్‌రెడ్డి, అన్నపూర్ణ దాస్, జయేశ్‌రంజన్

కేటీఆర్‌తో సనోఫి బృందం భేటీ..

- సనోఫికి సహకారం అందిస్తాం: మంత్రి

సాక్షి, హైదరాబాద్: నూత

అష్టదిగ్బంధనం

కోవిడ్‌తో ఇరాన్‌లో 107, ఇటలీలో 107 మంది మృతి

- పలు దేశాల్లో మూతపడుతున్న విద్యాసంస్థలు
- ప్రపంచ ప్రఖ్యాత బెత్లెహాం చర్చ్ మూసివేత

న్యూఢిల్లీ: ప్రపంచం నలుమూలలకీ అత్యంత వేగంగా విస్తరిస్తోన్న కోవిడ్ ప్రజలను బెంబేలెత్తిస్తోంది. వైరస్ విజృంభణతో ప్రపంచ ప్రజల దైనందిన జీవితంలోనూ పెనుమార్పులు సంభవిస్తున్నాయి. విదేశీయుల రాకపోకలపై ఆంక్షలు పెరిగాయి. పాఠశాలలు, ప్రార్థనాలయాలు మూతపడ్డాయి. చైనాలో వైరస్ ప్రభావం తగ్గుముఖం పడుతోంటే, ఇటలీ, ఇరాన్ లాంటి ఇతర దేశాల్లో తీవ్రతరమౌతోంది. కరోనా కలకలం అంతర్జాతీయంగా దాదాపు 30 కోట్ల మంది విద్యార్థులను వారంపాటు విద్యాలయాలకు దూరం చేసింది. భారత్‌లో కరోనా బాధితుల సంఖ్య 30కి చేరడంతో ఢిల్లీలో ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మూసివేసింది. ఇటలీ, దక్షిణ కొరియాల నుంచి వచ్చే వారిపై ఆంక్షలు కొనసాగుతున్నాయి. విదేశీయులను కోవిడ్ సోకలేదని వైద్యుల ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని భారత్ కోరుతోంది.

భారత్‌లో 30 కోవిడ్ కేసులు

ఇటలీకి చెందిన పర్యాటకులతో సహా మార్చి 4వ నాటికి భారత్‌లో 29 కరోనా వైరస్ కేసులు నమోదైనట్టు ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. 28,529 మందిని వైద్యపరిశీలనలో ఉంచినట్టు వెల్లడించారు. ఇటీవలే ఇరాన్‌లో పర్యటించి వచ్చిన ఘజియాబాద్‌కు చెందిన వ్యక్తికి ఈ వైరస్ సోకినట్టు నిర్ధారణ అయ్యింది. దీంతో భారత్‌లో కరోనా కేసుల సంఖ్య 30కి చేరింది. వైరస్‌ను గుర్తించేందుకు జిల్లా, గ్రామస్థాయిల్లో బృందాలను ఏర్పాటు చేయాలని కేంద్రం రాష్ట్రాలను కోరింది.

మొత్తం 95 వేల మంది..

ప్రపంచవ్యాప్తంగా 95,000 మంది ప్రజలకు వైరస్ సోకగా, 3,200 మంది మరణించారు. ఇప్పటి వరకు 80 దేశాలకు కోవిడ్-19 వ్యాపించింది. చైనాలో తగ్గుముఖం పట్టిన వైరస్ వ్యాప్తి, చైనాలో కన్నా ఇతర ప్రాంతాల్లో ఎక్కువగా విస్తరిస్తోంది. గురువారం 31 మంది మృతిచెందగా ఇప్పటి వరకు మరణాల సంఖ్య 3,012కి చేరింది. 80,400 మందికి వైరస్ సోకినట్టు తేలింది. అమెరికాలో కోవిడ్ మృతుల సంఖ్య 11కు చేరడంతో కరోనాపై పోరాడేందుకు 8 బిలియన్ డాలర్లను వెచ్చించాలని అమెరికన్ కాంగ్రెస్ తీర్మానించింది. ఇరాన్‌లో మృతుల సంఖ్య 107కి చేరింది. 3,515 మందికి వైరస్ సోకినట్టు చేరింది. ఇటలీలోనూ కరోనా మృతుల సంఖ్య 107, బాధితులు 3000 మంది. దక్షిణ కొరియాలో బాధితుల సంఖ్య 6,000కు చేరింది. జీసస్ జన్మస్థలమైన పాలస్తీనాలోని బెత్లెహాం చర్చ్‌ని తాత్కాలికంగా మూసివేశారు. జపాన్, ఫ్రాన్స్‌లలో పాఠశాలలు మూసివేశారు.

మోదీ బెల్జియం పర్యటన వాయిదా

యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ప్రధాని మోదీ బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో జరగాల్సిన సదస్సు వాయిదా పడినట్లు భారత్ తెలిపింది. ఈ నెల 13న ఈ సమావేశం కోవిడ్ కారణంగా ఈ పర్యటన వాయిదా పడింది. ఇరు వర్గాలకూ కుదిరే మరో సమయంలో భేటీ జరుగనుంది.

ఇటలీలోని మిలాన్ పాలిటెక్నిక్ వర్సిటీలో వైరస్ భయంతో విద్యార్థులు లేక ఖాళీగా ఉన్న క్లాస్‌రూం. ఆన్‌లైన్‌లోనే విద్యార్థుల థీసిస్‌ను వింటున్న ఎగ్జామినర్లు

యూఏఈలో భారతీయ బాలికకు..

ఢిల్లీలోని మొగల్ గార్డెన్‌లోకి ప్రజల సందర్శనలను నిలిపివేస్తున్నట్టు రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. ఫ్లూతో బాధపడే ఉద్యోగులకు ఇంటినుంచి పనిచేసే అవకాశం ఇవ్వాలని కర్ణాటక ప్రభుత్వం యోచిస్తోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 16 ఏళ్ల భారతీయ బాలికకు కోవిడ్ సోకినట్టు తేలింది.

జెనీవా:

ప్రపంచంలోని చాలా దేశాలు కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు తగు చర్యలు తీసుకోవడం లేదని, ఇది సరైన

చాలా దేశాలు ఏమీ చేయడం లేదు..

విధానం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ముంచుకొస్తున్న ముప్పునకు తగ్గ చర్యలు తీసుకోవడంలో పట్టుదల చూపడం లేదని తెలిపింది.

ఆక్టెమ్‌రాతో కోవిడ్‌కు చెక్?

ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌కు విరుగుడు దొరికిందా? అవును అంటోంది స్విట్జర్లాండ్ ఫార్మా కంపెనీ రోష్! ఆర్థరైటిస్ రోగుల్లో మంట/వాపులను తగ్గించేందుకు ఉపయోగించే ఆక్టెమ్‌రా అనే మందు కరోనా వైరస్ కట్టడికీ ఉపయోగపడవచ్చునని రోష్ చెబుతోంది. వ్యాధికి కేంద్రబిందువైన చైనాలో ఆక్టెమ్‌రాను వాడేందుకు ఇప్పటికే చైనా ప్రభుత్వ అనుమతి పొందిన రోష్ సుమారు 20 లక్షల డాలర్ల విలువైన మందులను చైనా ప్రభుత్వానికి ఉచితంగా అందజేసింది.

ఆక్టెమ్‌రాను వైద్య పరిభాషలో టోసిలిజుమాబ్ అని పిలుస్తారు. 2010 నుంచి దీనిని అమెరికాలో ఆర్థరైటిస్ చికిత్సలో వాడుతున్నారు. దీంట్లో అత్యధిక మోతాదులో ఇంటర్‌ల్యూకిన్ (తెల్ల రక్త కణాలు విడుదల చేసేవి) ప్రొటీన్లు ఉంటాయి. చైనా ప్రభుత్వం బుధవారం ప్రచురించిన మార్గదర్శకాల ప్రకారం కరోనా కారణంగా ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతిన్న వారికి ఆక్టెమ్‌రాను వాడవచ్చు.

20న నిర్భయ దోషుల ఉరి

న్యూఢిల్లీ: నిర్భయ దోషులకు మార్చి 20న ఉదయం 5.30 గంటలకు ఉరి వేయాలంటూ ఢిల్లీ కోర్టు గురువారం ఆదేశించింది. దోషులకు ఉన్న అన్ని చట్టపరమైన దారులు ముగిశాయని, కాబట్టి ఉరి తేదీ ఖరారు చేయాలంటూ ఢిల్లీ ప్రభుత్వం కోర్టును కోరింది. దోషుల్లో ఒకడైన పవన్ ఇటీవల రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్ పెట్టుకోవడం.. దాన్ని రాష్ట్రపతి తిరస్కరించడంతో ఉరి తేదీలు ఖరారు చేయాలంటూ ఢిల్లీ ప్రభుత్వం కోర్టును చేరింది. దీంతో ఈ నెల 20న ఉదయం అయిదున్నరకు ఉరి వేయాల్సిందిగా అడిషనల్ సెషన్స్ జడ్జి ధర్మేంద్ర రాణా తెలిపారు. దీనికి ఎలాంటి నోటీసు అవసరం లేదని ప్రాసిక్యూషన్ లాయర్ తెలిపారు. కోర్టు తీర్పుపై నిర్భయ తల్లి స్పందిస్తూ.. ఈ నెల 20 ఉదయం తమ జీవితాల్లో వెలుగు నింపే ఉదయమని చెప్పారు. దోషుల మరణాన్ని చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చట్టంలోని లొసుగులను దోషులు చక్కగా ఉపయోగించుకుంటున్నారని, ఏది జరగకూడదో అదే జరుగుతోందని శివసేన పార్టీకి చెందిన పత్రిక సామ్నా తెలిపింది. ఇలాంటి చర్యల వల్ల ప్రజలు కోర్టుల మీద నమ్మకం కోల్పోరని భావిస్తున్నట్లు చెప్పింది. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఖరారు చేశాక అవి అమలు జరిగితీరాలని చెప్పింది.

దానిపై 23న విచారిస్తాం: సుప్రీంకోర్టు

నిర్భయ కేసు దోషులను ఒకేసారి ఉరితీయాలంటూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేంద్రం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఈ నెల 23న విచారిస్తామని సుప్రీంకోర్టు గురువారం తెలిపింది. ఒకే నేరానికి సంబంధించిన దోషులను వేరు వేరుగా ఉరి తీసే అంశంపై లోతుగా పరిశీలన జరుపుతామని చెప్పింది. ఢిల్లీలోని ట్రయల్ కోర్టు మార్చి 20న దోషులకు ఉరిని ఖరారు చేసిందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా జస్టిస్ ఆర్ భానుమతి నేతృత్వంలోని ధర్మాసనానికి తెలిపారు. దోషులు చట్టంలోని లొసుగులతో ఆడుకుంటున్నారని చెప్పారు. ఈ నెల 23న విచారణ జరుగుతుందని, ఇకపై వాయిదాలు ఉండబోవని ధర్మాసనం స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టు వద్ద ఓ మహిళను హత్తుకుంటున్న నిర్భయ తల్లి

హోలీ సెలవుల్లో 'సుప్రీం' వెకేషన్ బెంచ్

న్యూఢిల్లీ: హోలీ సెలవుల్లో అత్యవసర కేసుల విచారణకు సుప్రీం కోర్టు మొదటిసారి ప్రత్యేకంగా వెకేషన్ బెంచ్ ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు వేసవి విరామ సమయంలో మాత్రమే సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్‌ను ఏర్పాటు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బాబ్డే ఓ కేసు సందర్భంగా ఈ ప్రకటన చేశారు. 'హోలీ సెలవుల్లో అత్యవసర వ్యాజ్యాలను వెకేషన్ బెంచ్ విచారిస్తుంది. ఒక్క హోలీ రోజున మాత్రం సెలవుంటుంది' అని చెప్పారు. మార్చి 9 నుంచి 13 వరకు హోలీ నేపథ్యంలో సుప్రీంకోర్టుకు సెలవులున్నాయి.

యూఎస్ ప్రైమరీల్లో భారతీయుల హవా

వాషింగ్టన్: అమెరికాలో నవంబర్‌లో జరిగే ప్రతినిధుల సభ(హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్) ఎన్నికలకు సంబంధించి ప్రైమరీ ఎన్నికల్లో ఇద్దరు మహిళలు సహా అరడజను భారతీయ అమెరికన్లు విజయం సాధించారు. వీరిలో ప్రస్తుత హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్స్ ఆర్ఓ ఖన్నా, అమీ బెరా ఉన్నారు. కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి అమీ బెరా, 17వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఆర్ఓ ఖన్నా విజయం సాధించారు. ఈ ఇద్దరూ డెమొక్రటిక్ పార్టీకి చెందిన వారే. బెరా ఐదోసారి, ఖన్నా మూడోసారి బరిలో నిలిచారు.

కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్

- స్పీకర్ టేబుల్‌పైనున్న కాగితాలను లాగేసి, ఆ స్థానాన్ని అవమానించారన్న ప్రభుత్వం

న్యూఢిల్లీ: బడ్జెట్ మలి దశ సమావేశాలు ముగిసేవరకు ఏడుగురు కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేస్తూ లోక్‌సభలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్ టేబుల్ పై నుంచి కాగితాలను లాగేసి, విసిరేసిన అనుచిత చర్యకు పాల్పడినందుకు గానూ కాంగ్రెస్ సభ్యులైన గౌరవ్ గొగొయి, టీఎన్ ప్రతాపన్, దీన్ కురియకోస్, మనీకా ఠాగోర్, రాజ్‌మోహన్ ఉన్నిథన్, బెన్నీ బెహనన్, గుర్జీత్‌సింగ్ ఔజ్లాలను సస్పెండ్ చేస్తున్నట్లు ఒక తీర్మానాన్ని గురువారం లోక్‌సభ ఆమోదించింది.

ఈ దుష్ప్రవర్తన సహించం

పలు వాయిదాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు లోక్‌సభ సమావేశమైంది. అనంతరం ఏడుగురు కాంగ్రెస్ సభ్యులను ఒక రోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ స్థానంలో ఉన్న మీనాక్షి లేఖి ప్రకటించారు. 'ఖనిజ చట్టాలు(సవరణ) బిల్లు, 2020' పై సభలో చర్చ జరుగుతున్న సమయంలో ఈ సభ్యులు స్పీకర్ పోడియం నుంచి సంబంధిత కాగితాలను లాగేసి, విసిరేశారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా' అని ఆమె పేర్కొన్నారు. విపక్ష సభ్యుల నిరసనల మధ్య ఆ తీర్మానం మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ఆ తరువాత, సభ శుక్రవారానికి వాయిదా వేశారు.

ఎంపీని సస్పెండ్ చేయాలంటూ లోక్‌సభలో..

రాజస్తాన్‌కు చెందిన రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఎంపీ హనుమాన్ బెణివాల్ కాంగ్రెస్ చీఫ్ సోనియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనను సస్పెండ్ చేయాలంటూ కాంగ్రెస్ సభ్యులు చేసిన ఆందోళనలతో సభ మూడు సార్లు వాయిదా పడింది. నాలుగో సారి సమావేశమైన తరువాత ..ఢిల్లీ అల్లర్ల అంశాన్ని కూడా లేవనెత్తుతూ.. వెల్‌లోకి వచ్చి 'సస్పెండ్ ఎంపీ.. మోదీ సర్కార్ షేమ్ షేమ్' అంటూ నినాదాలు చేశారు. స్పీకర్ పోడియంపై ఉన్న కాగితాలను గౌరవ్ గొగొయి తీసుకుని చించి, గాల్లోకి విసిరేయడం కనిపించింది. దాంతో, సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేస్తూ స్పీకర్ స్థానంలో ఉన్న రమాదేవి నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, మూడు రౌండ్ల బుల్లెట్లతో పార్లమెంటు కాంప్లెక్సులో ప్రవేశించబోయిన ఘజియాబాద్‌కు చెందిన అక్తర్ ఖాన్ (44)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడికి లైసెన్సు కలిగిన ఆయుధం ఉండటంతో అనంతరం విడిచిపెట్టారు. జేబులో నుంచి బుల్లెట్లను తీయడం మరిచిపోయినట్లు అతడు తెలిపారు.

జైల్లోనే నీరవ్ మోదీ

లండన్/ముంబై: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు కుచ్చుటోపీ, మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను యూకే కోర్టు గురువారం అయిదోసారి తిరస్కరించింది. గతేడాది మార్చిలో అరెస్టయినప్పటి నుంచి నీరవ్ నైరుతీ లండన్‌లోని వాండ్స్‌వర్త్ జైలులో ఉన్నాడు.

ఆస్తులను జప్తు చేసిన ముంబై కార్పొరేషన్: బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)కి బాకీ ఉన్న పన్నుల వసూలుకు గాను ఆ సంస్థ వజ్రాల వ్యాపారి, పీఎన్‌బీ స్కాంలో నిందితుడి నీరవ్ మోదీకి చెందిన 3 ఆస్తులను అటాచ్ చేసింది. నీరవ్ బీఎంసీకి రూ. 9.5 కోట్ల పన్ను చెల్లించాలని, ఇందుకు గాను అతని 4 ఆస్తుల్లో మూడింటిని అటాచ్ చేసినట్లు బీఎంసీ తెలిపింది.

నీరవ్ మోదీ ఆస్తుల వేలం: రుణాల ఎగవేతదారు నీరవ్ మోదీ ఆస్తులను వేలం వేయగా రూ. 51 కోట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు వచ్చినట్లు అధికారులు గురువారం తెలిపారు. వేలం వేసిన వస్తువుల్లో రోల్స్ రాయిస్ కారు, పలు ప్రముఖ చిత్రలేఖనాలు, డిజైనర్ బ్యాగు సహా మొత్తం 40 వస్తువులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండండి: రజినీ



సాక్షి ప్రతినిధి, చెన్నై: తమిళనాడులో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలని 'రజినీ మక్కల్ మన్రం(ఆర్ఎంఎం)' శ్రేణులకు ప్రముఖ నటుడు రజనీకాంత్ పిలుపునిచ్చారు. రాజకీయ రంగప్రవేశానికి సహకరించే ఉద్దేశంతో రజినీకాంత్ 'రజినీ మక్కల్ మన్రం(ఆర్ఎంఎం)' అనే సంస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. చెన్నైలో గురువారం ఆర్ఎంఎం జిల్లా కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. కమల్‌తో కలిసి వెళ్తే లాభమా..నష్టమా? ఒంటరిగా పోటీ చేస్తే విజయావకాశాలు ఎలా ఉంటాయి? అని చర్చించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం ఆ వివరాలను రజినీ మీడియాతో పంచుకున్నారు. 'చాలా విషయాలు చర్చించుకున్నాం. వాళ్లంతా సంతృప్తి చెందారు. నాకే ఒక విషయంలో మోసపోయానన్న భావన ఉంది. సమయం వచ్చినప్పుడు దాని గురించి వివరిస్తా' అని రజినీ వ్యాఖ్యానించారు. సమావేశం జరుగుతున్న విషయాన్ని మీడియాకు లీక్ చేయడమే రజినీ అలా స్పందించడానికి కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. సీఏఏ, ఎన్పీఆర్‌లపై తమ అభ్యంతరాలను కేంద్రం దృష్టికి తీసుకురావాలని కొందరు ముస్లిం మత పెద్దల బృందాన్ని తాను కోరానని రజినీ వెల్లడించారు.

సాక్షి
శుక్రవారం, మార్చి, 6

రాజకీయ అనిశ్చితిలో ఇజ్రాయెల్

ఏడాది వ్యవధిలో వరసగా మూడోసారి ఎన్నికలు వచ్చినా ఇజ్రాయెల్ పార్లమెంటు కెన్సెట్ ఎన్నికల్లో ఓటర్లు విస్పష్టమైన తీర్పునివ్వలేకపోయారు. అమెరికా ఆశీస్సులతో వెస్ట్ బ్యాంక్ భూభాగంలోని మెజారిటీ ప్రాంతాన్ని కబ్జా చేయడానికి పథకరచన చేసిన ప్రధాని నెతన్యాహూ ఆశలకు ఈ ఎన్నికలు గండికొట్టాయి. అధికారికంగా ఈ నెల 10న ఫలితాలు ప్రకటించాల్సివున్నా 120 స్థానాలుండే కెన్సెట్‌లో నెతన్యాహూ నేతృత్వంలోని మితవాద పక్షం లికుడ్ పార్టీకి అంచనాకు తగ్గట్టు సీట్లు రాలేదు. ఆ పార్టీకి గత ఎన్నికలకన్నా నాలుగు అదనంగా లభించి అది 36 సీట్ల దగ్గరే ఆగిపోగా, బెన్నీ గాంట్జ్ ఆధ్వర్యంలోని ప్రత్యర్థి పక్షం బ్లూ అండ్ వైట్ పార్టీకి 33 స్థానాలొచ్చాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదల్చుకున్న పక్షానికి పార్లమెంటులో ఉండాల్సిన కనీస స్థానాలు 61. నిరుడు ఏప్రిల్‌లో ఒకసారి, సెప్టెంబర్‌లో ఒకసారి ఎన్నికలు జరిగినప్పుడు నెతన్యాహూ ఏదోవిధంగా అధికారంలో కొనసాగారు. కానీ ఈసారి అది అంత తేలిగ్గా అందే అవకాశం కనబడటం లేదు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఇప్పుడు కూడా మెజారిటీ పక్ష నేతగా నెతన్యాహూకే ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానం అందుతుంది. అయితే ప్రత్యర్థి పక్షం బ్లూ అండ్ వైట్ పార్టీ చేతులు కలిపితేనే సుస్థిర ప్రభుత్వం స్థాపించే అవకాశం వుంది. కానీ ఆ రెండు పార్టీలూ దగ్గరయ్యే అవకాశం లేదు. ఇతర మితవాద పక్షాలైన షాస్, యమినా, తోరా జుడాయిజంవంటివాటితో నెతన్యాహూ కూటమి ఏర్పరిచినా, కనీస మెజారిటీకి మూడు స్థానాలు తక్కువే వుంటాయి. ఏతావాతా ఆయన ప్రభుత్వం దినదిన గండంగానే గడపాలి. నెతన్యాహూ పార్టీకి సొంతంగా 58 స్థానాలొస్తాయని విశ్లేషకులు జోస్యం చెప్పారు. తోటి మితవాద పక్షాలను కూడగట్టి సునాయాసంగా సుస్థిర ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని నెతన్యాహూ నమ్మారు. కానీ చివరకు ఆయనకు నిరాశే మిగిలింది.

ఈ ఎన్నికల ప్రచారంలో ఎప్పటిలాగే నెతన్యాహూ పాలస్తీనాకు వ్యతిరేకంగా నిప్పులు కక్కారు. 'ఇంకెంత... మరో రెండు నెలల్లో వెస్ట్‌బ్యాంకు ప్రాంతాన్ని విలీనం చేసుకోవడం ఖాయమ'ని ప్రకటించారు. ఆయన మాత్రమే కాదు...ఆయన ప్రత్యర్థి గాంట్జ్ కూడా వెస్ట్‌బ్యాంక్ విషయంలో అదే రకమైన అభిప్రాయంతో వున్నారు. కానీ ఆయన కూడా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేరు. ఈ సంగతలా వుంచి నెతన్యాహూ పాలనపై ఇజ్రాయెల్ ప్రజానీకంలో వ్యతిరేకత పాలు అధికంగానే ఉన్నదని తాజా ఎన్నికల ఫలితాలు నిరూపిస్తున్నాయి. దేశ ప్రజలెదుర్కొంటున్న సమస్యల్ని తీర్చడంలో విఫలమవుతూ వస్తున్న నెతన్యాహూ జాత్యహంకార పోకడలనే ఆశ్రయిస్తున్నారు. ఆ పోకడల పర్యవసానంగా లికుడ్ పార్టీకి మిగిలిన పక్షాలకంటే అధిక స్థానాలు లభిస్తున్నాయి. అధికారమూ దక్కుతోంది. కానీ వేరే పార్టీలతో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పర్చక తప్పడం లేదు. ఇంతకుముందు రెండు ఎన్నికల సమయంలోనూ నెతన్యాహూపై అవినీతి ఆరోపణలు మాత్రమే వస్తే, ఈసారి ఆ ఆరోపణల్లో ప్రాథమిక ఆధారాలున్నాయని నిర్ధారించి కేసులు కూడా దాఖలు చేశారు. నెతన్యాహూ, ఆయన భార్య అక్రమంగా బహుమతులు స్వీకరించారని, అధిక సర్క్యులేషన్ ఉన్న ఒక పత్రిక యజమానితో లాలూచీపడి అందులో తనకు బాగా ప్రచారం ఇచ్చేట్టు చేసుకున్నారని, దానికి ప్రతిఫలంగా దాని ప్రత్యర్థి పత్రిక దెబ్బతినేవిధంగా చట్టం తీసుకొచ్చారని, ఒక వెబ్‌సైట్‌లో తనకు అనుకూల వార్తలు రాయించుకుని, దాన్ని నిర్వహిస్తున్న టెలికాం సంస్థకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నారని ఆ ఆరోపణల సారాంశం. అంచం ఆరోపణలు రుజువైతే నెతన్యాహూకు గరిష్టంగా పదేళ్లు శిక్షపడుతుంది. అలాగే విశ్వాసఘాతుకానికి సంబంధించిన ఆరోపణల్లో మూడేళ్లు శిక్ష పడే అవకాశంవుంది. కనుకనే ఈ ఎన్నికల్లో మంచి మెజారిటీతో నెగ్గి అధికారంలోకొచ్చినా నెతన్యాహూకు అది మూన్నాళ్ల ముచ్చటే అయ్యేది. ఈ దఫా ఎన్నికల ప్రచారంలో వెస్ట్‌బ్యాంక్‌తో పాటు నెతన్యాహూ ఈ అవినీతి ఆరోపణలపైనే కేంద్రీకరించారు. తనకు అధికారం దక్కకుండా చేయడానికే ప్రత్యర్థులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కానీ ఆయన మాటల్ని జనం విశ్వసించలేదని చెప్పడానికి ఎన్నికల ఫలితాలే రుజువు. ఈ ఆరోపణలపై న్యాయస్థానాల్లో విచారణ మొదలు కావాలంటే సుదీర్ఘ సమయం పడుతుంది. ఆరోపణలు రుజువై శిక్ష పడినా, ఆఖరి అప్పీల్‌లో వ్యతిరేకంగా తీర్పు వచ్చేంతవరకూ అధికారంలో కొనసాగడానికి అడ్డంకు లేమీ ఉండవు. కానీ ఇలాంటి సమస్య తలెత్తకుండా చూసేందుకు అధికారంలోకొచ్చిన వెంటనే చట్టసవరణకు పూనుకొని ప్రధాని పదవిలో వుండేవారికి ప్రాసిక్యూషన్ బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని నెతన్యాహూ గట్టిగా కోరుకున్నారు. ఇప్పుడు అధికారం రావడం, దాన్ని నిలబెట్టుకోవడం పెద్ద సమస్యగా మారింది. తోటి మితవాద పక్షాలు కూటమిలో చేరినా, ఈ సవరణకు అంగీకరిస్తాయా అన్న సందేహం అందరిలో వుంది.

ఇజ్రాయెల్‌లో ఇప్పుడు నెలకొన్న రాజకీయ అనిశ్చితి మున్ముందు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందన్నది వేచి చూడాలి. ఈసారి నెతన్యాహూ కెన్సెట్‌లో విశ్వాస పరీక్ష నెగ్గలేకపోతే నాలుగో దఫా ఎన్నికలు అనివార్యమవుతాయి. అందుకు అన్ని పార్టీల ఎంపీలూ వ్యతిరేకంగా వున్నారని అంటున్నారు. కనుక పార్టీలకు అతీతంగా కొందరు నెతన్యాహూకు మద్దతిచ్చే అవకాశం లేకపోలేదు. ఆయనే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరిచి, వెస్ట్‌బ్యాంకు భూభాగం కబ్జాకు ప్రయత్నిస్తే ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణలు ప్రమాదకర స్థాయికి చేరతాయి. ఆ ప్రాంత పాలస్తీనా వాసులకు గూడు కరువవుతుంది. తనను తాను ప్రాసిక్యూషన్‌నుంచి మినహాయించుకుంటూ చట్ట సవరణకు నెతన్యాహూ పూనుకుంటే అది ఆ దేశ ప్రజాస్వామిక వ్యవస్థను మరింత భ్రష్టు పట్టిస్తుంది. మొత్తానికి ఇజ్రాయెల్ ఇప్పుడొక సంధి దశలో పడింది. దాన్నుంచి అది క్షేమంగా బయటపడుతుందా లేక మరో నిరంకుశ నేత ఆగమనానికి దారితీస్తుందా అన్నది చూడాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, తిథి శు.ఏకాదశి ఉ.7.20 వరకు, తదుపరి ద్వాదశి, నక్షత్రం పునర్వసు ఉ.6.37 వరకు, తదుపరి పుష్యమి వర్జ్యం ప.2.26 నుంచి 4.02 వరకు, దుర్ముహూర్తం ఉ.8.40 నుంచి 9.27 వరకు, తదుపరి ప.12.33 నుంచి 1.20 వరకు అమృతఘడియలు... రా.11.50 నుంచి 1.23 వరకు.

సూర్యోదయం : 6.21
సూర్యాస్తమయం: 6.03
రాహుకాలం : ఉ.10.30 నుంచి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుంచి 4.30 వరకు

నమస్కార్ కరోనా!

దిలీప్ రెడ్డి

భారతదేశపు పలకరింపు నమస్కారానికి చేతులెత్తి నమస్కరించారు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహూ. ప్రపంచమంతటా కోవిడ్-19 (కరోనా వైరస్ డిసీజ్) మహమ్మారి వ్యాపిస్తున్న నేపథ్యంలో కరచాలనాల (షేక్ హ్యాండ్) కన్నా పరస్పర పలకరింపులకు భారతీయుల్లాగా నమస్కారం చెప్పడమే సంస్కారమన్నారు. అది అలవర్చుకొండంటూ ఆయన తమ దేశ వాసులకు పిలుపునిచ్చారు. ఇదొక్కటే కాదు... చాలా చాలా సంప్రదాయిక విలువలు కొన్ని వేల సంవత్సరాల పాటు భారతీయుల్ని సురక్షితంగా ఉంచాయి. సంస్కృతి-సంప్రదాయాలు, విలువల జీవనం పరంగా ఎంతో జ్ఞాన సంపదను భారత్ ప్రపంచానికి అందించింది. కానీ, కాలక్రమ పరిణామాల వల్ల ఆహారపు అలవాట్లు, పనితీరు, జీవనశైలి మారి ఇప్పుడు మనం ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి వస్తోంది. కోవిడ్-19 వ్యాప్తిస్తున్న సంక్లిష్ట సందర్భంలోనూ అది కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. మన ఆహార అలవాట్లు మారడం, పనిచేసే తత్వంలో వచ్చిన అలసత్వం, ఇతరేతరంగా జీవనశైలి గతి తప్పడం మన ఆరోగ్య భద్రతకు, ప్రగతికి, జీవన ప్రమాణాల మెరుగుకు అవరోధంగా మారింది. ఫలితంగా ఇలాంటి విపత్తులు ముంచుకు వచ్చినపుడు ప్రతికూల ప్రభావానికి గురి కావాల్సి వస్తోంది. ఈ దుస్థితిని తప్పించడానికి యుద్ధప్రాతిపదికన సమైక్య చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. కేంద్ర-రాష్ట్రాల ప్రభుత్వాలు ఉమ్మడిగా పనిచేస్తూ.. వైద్యారోగ్య విభాగాలు, ప్రయివేటు ఆస్పత్రులు, కార్పొరేట్లు, ప్రసార మాధ్యమాలు, పౌర సమాజం మధ్య సమన్వయం సాధించి ఉపద్రవాన్ని అధిగమించే కృషి చేయాలి. నిజమే! వదంతుల వ్యాప్తి ప్రజల్లో అలజడిని సృష్టిస్తుంది. కానీ, వాస్తవాల్ని మరుగుపరచి, పైపై మాటలతో కాలం వెల్లబుచ్చడం కూడా అంతే ప్రమాదకరం. వైరస్ ప్రభావిత కేసులు ఒక్కసారిగా పెరిగితే, వైద్యపరంగా, పలు విషయాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు లేని మన వ్యవస్థలు ఏ మేరకు తట్టుకొని నిలువ గలుగుతాయన్నది ప్రశ్నార్థకమే! కలకలం చెందకుండానే దేశ ప్రజలు విషయం అర్థం చేసుకునేలా అవగాహన పెంచాలి. అలవాట్లు, పద్ధతులు, వ్యవహార శైలిలో పౌరులు జాగ్రత్త తీసుకునేలా ప్రచారం ముమ్మరం చేయాలి.

వ్యాప్తి నిరోధం మన చేతుల్లోనే...

కోవిడ్-19 గురించి దేశం లోపల, బయట చాలా మందికి సరైన అవగాహన లేదు. కరోనా వైరస్ ఆ జాతికి చెందిన పలు వైరస్‌ల కన్నా తక్కువ ప్రమాదకారే! అందుకే, వ్యాధి సోకిన వారిలో మృతుల సంఖ్య 3 శాతం లోపే ఉంది. 50 సంవత్సరాల లోపు వయస్కులకు ఇదే మంత ప్రమాదకారి కాదని రుజువౌతోంది. వయసుతో నిమిత్తం లేకుండా రోగనిరోధక శక్తి లోపించిన వారికి వైరస్ హాని కలిగిస్తోంది. సత్వర చికిత్సతో ఫలితాలుంటాయి. కానీ, ఇప్పటికి అది వ్యాప్తి చెందుతున్న తీరే ఆందోళన కలిగిస్తోంది. చైనా నుంచి మొదలై ప్రపంచంలోని మూడో వంతు పైగా దేశాలకు(77) విస్తరించింది. వైరస్ లక్షణాన్ని బట్టి... మనుషులు వ్యవహరించే తీరులో జాగ్రత్తలు తీసుకుంటే ఆ వ్యాప్తిని తేలిగ్గా నిరోధించవచ్చు. ఇప్పుడు చైనా చేసిందదే! ఆరంభంతో పోల్చి చూస్తే, గడచిన మూడు రోజులుగా వ్యాప్తి చాలావరకు అదుపులోకొచ్చింది. కొత్తగా వ్యాధి సోకిన వారి సంఖ్య, ఆరు వారాల్లోనే అత్యల్పంగా బుధవారం 119గా నమోదైంది. వ్యాధిగ్రస్తుల నుంచి వెలువడే ద్రవదినుసు (డ్రాప్‌లెట్)లో తప్ప బయట దీర్ఘకాలం ఈ వైరస్ బతకలేదు. గాలిలో ఒకర్నుంచి మరొకరికి సోకదు. వ్యాధి సోకిన వారు గట్టిగా దగ్గినపుడో, తుమ్మినపుడో, ఉమ్మినపుడో... ద్రవదినుసులో బయటకు వస్తుంది. మూడు అడుగుల వరకు అలా వ్యాప్తి చెందగలుగుతుంది. అందుకే, ఇతరులతో కనీసం ఒక మీటర్ ఎడంతో ఉండమని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. ఏవైనా వస్తువులపై ద్రవదినుసు పడినపుడు కొన్ని గంటల పాటు వైరస్ అక్కడ మనగలుగుతుంది. ఈ లోపు ఇతరులెవరికైనా అది సోకే ప్రమాదముంటుంది. తగు జాగ్రత్తల ద్వారా దాన్ని అడ్డుకోవాలి. మాస్క్‌లు ధరించమనడం, తరచూ చేతులు శుభ్రంగా కడుక్కోమనడం, చీటికి మాటికి చేతులతో

సమకాలీనం



కళ్లు, ముక్కు, ముఖం రాసుకోవద్దని చెప్పడం ఇందుకోసమే! ఏ ప్రభుత్వ పథకాలు, విశేష కార్యక్రమాలు కూడా పౌరులే పాటించాల్సిన ఈ చర్యలకు ప్రత్యామ్నాయాలు కాజాలవు!

రోగనిరోధక శక్తి దివ్యౌషధం

మనిషిలో సహజంగా ఉండే రోగనిరోధక శక్తి ఏ రకమైన వైరస్‌నైనా సమర్థంగా ఎదుర్కొంటుంది. అది జీవుల శరీర నిర్మాణంలోని గొప్పదనం. కానీ, అసహజమైన మన ఆహారపు అలవాట్లతో ఆ శక్తిని నశింపజేస్తున్నాం. వైరస్‌లను ఎదుర్కోలేని, వ్యాధుల్ని తట్టుకోలేని బలహీన మనుషులుగా మిగులుతున్నాం. దాదాపు ముప్పై ఏళ్ల కింద మొదలైన ప్రపంచీకరణ, తర్వాతి పట్టణీకరణ మన ఆహారపు అలవాట్లను, జీవన శైలిని సమూలంగా మార్చేసింది. అంతకు ముందు, చేలలో పండిన పంట ధాన్యంతో, సీజన్ల వారీగా లభించే కాయగూరలు, ఫలాలతో సమతుల ఆహారం తీసుకునేది. మంచి పౌష్టికాహారం, శారీరక శ్రమ వల్ల రోగనిరోధక శక్తి ఆ తరం వారిలో పుష్కలంగా ఉండేది. కానీ, ప్రపంచీకరణలో పుట్టుకొచ్చిన మార్కెట్ మాయాజాలం మనను ఫక్తు వస్తు వినిమయదారులుగా మలిచింది. జంక్ ఫుడ్‌కు బానిసను చేసింది. కోట్ల రూపాయల ప్రచారంతో దూసుకొచ్చే విషరసాయన పానీయాలు, పీచులేని కృతక ఆహారాల ముప్పేట దాడికి సంప్రదాయిక సమతులాహారం వెనుక వరుసలోకి వెళ్లింది. సత్తువలేని దేహాలు మనకు మిగిలాయి. వైరస్‌లు విజృంభిస్తున్నాయి. 'భారత్, చైనా వంటి తూర్పు దేశాల్లోని సంప్రదాయిక ఆహారం, ఆహార అలవాట్లు వేల సంవత్సరాల పాటు వారిని పటిష్టమైన రోగనిరోధక శక్తితో నిలిపాయి, పాశ్చాత్తీకరణే గత కొన్ని దశాబ్దాలుగా వారిని దెబ్బతీసింద'ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2012-13 లో జరిపించిన ఓ అధ్యయన నివేదిక చెప్పింది. పారిశ్రామికీకరణ, ఐటీ విప్లవం తర్వాత వ్యక్తుల కొనుగోలు శక్తి పెరగడం, భార్యాభర్తలు ఉద్యోగులు కావడం, ఒకరో, ఇద్దరో పిల్లలు కలిగిన చిన్న కుటుంబాలుగా మిగలడం... అత్యధికుల ఆహారపు అలవాట్లను, జీవన శైలిని సమూలంగా మార్చింది. అది వ్యక్తుల అంతర్గత రోగనిరోధక శక్తికి శాపమైంది. దానికి తోడు, విలువలు నశించిన పక్కా వ్యాపార వైద్యరంగం ఈ పరిస్థితిని పెంచి పోషించింది. కాలగతిలో వచ్చిన ఒక విపరిణామాన్ని తమ ఇబ్బడిముబ్బడి సంపాదనకు, దోపిడీకి భూమిక చేసుకుంది. మనిషి అవసరాలు చూసి స్పందించే మానవతా విలువలు గాలికిపోయాయి. సగటు మనిషి అవసరాన్నే అవకాశంగా పిండుకుంటోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఒక్కసారిగా తలెత్తిన సర్జికల్ మాస్క్‌లు, వెంటిలేటర్ల కొరత ఇటువంటిదే!

ప్రపంచ సంస్థ హెచ్చరించినా....

భారతీయ సనాతన సమాజం వైద్యాన్ని ఎప్పుడూ వ్యాపారంగా చూడలేదు. ప్రాణం నిలిపే వైద్యుడు జీవం పోసే దేవుడితో సమానమంది. అతి సాధారణ చార్జీలతో వైద్యం చేసే వైద్యులు కూడా కలరా, ప్లేగు వంటి విపత్తులు సంభవించినపుడు పూర్తి ఉచితంగా వైద్యం చేసిన దాఖలాలున్నాయి. అవే విలువలతో వేల ఏళ్లపాటు ఈ భూభాగంపై ఆరోగ్యసమాజం పరిఢవిల్లింది. సర్జికల్ మాస్క్‌లతో పాటు సాధారణ మాస్క్‌లు కూడా ఈ రోజు తేలిగ్గా దొరకటం లేదు. మాస్క్‌లైనా, వెంటిలేటర్లయినా, ఈ విపత్కాలంలో అవసరమైన ఏ వైద్య వస్తువులైనా... ఉత్పత్తి తగ్గించడం, అక్రమ నిల్వల ద్వారా కృత్రిమ కొరత సృష్టించడం నేరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ జెనీవా నుంచి హెచ్చరించింది. 'తగిన సర్జికల్ మాస్క్‌లు పరికరాలతో మా సిబ్బంది ప్రాణాలు కూడా కాపాడుకోకుంటే మేమీ వ్యాధిని అరికట్టలేమ'ని డబ్లుహెచ్‌వో అధినేత స్పష్టం చేశారు. దేశంలో తగినన్ని వైరాలజీ ల్యాబ్‌లు లేవు. కరోనా వైరస్‌ను గుర్తించే కిట్స్ లేవు. కోవిడ్-19 వ్యాధిగ్రస్తుల్ని విడిగా ఉంచే ఐసొలేషన్ కేంద్రాలు తగిన ప్రమాణాలతో లేవు. ఉన్న అరకొర కేంద్రాల్లో కూడా అప్పటికప్పుడు ఒకటో, రెండో, మరెన్నో పడకల్ని సర్దుబాటు చేసి బయట బోర్డు పెడుతున్నారు తప్ప వాటికి ప్రత్యేక మూత్రశాలలు కూడా లేవు. మూత్ర విసర్జన కోసం కోవిడ్-19 రోగులు జనరల్ వార్డుల్లోని మూత్ర శాలలకు వస్తుంటే, వ్యాధి తమకెక్కడ సోకుతుందోనని అక్కడి రోగులు జడుసుకుంటున్నారు. ప్రజాసుపత్రుల నుంచి 'ఐసొలేషన్ యూనిట్'లను తొలగించండని మొరపెట్టుకుంటున్నారు. రాష్ట్రాల రాజధానుల్లోనే ఈ పరిస్థితి ఉంటే, ఇక జిల్లా కేంద్రాల్లో స్థితిని ఊహించవచ్చు.

వ్యాక్సినే గొప్ప ఉపశమనం

ప్రపంచంలో గొప్ప పేరున్న దాదాపు అన్ని వైరాలజీ, ఇతర వైద్య ప్రయోగశాలల్లో పరీక్షలు జరుగుతున్నాయి. కరోనాకు విరుగుడు కనుగొనే యత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మనుషులపై అతి ప్రభావం చూపిన రెండు పోగుల్ని (స్ట్రేయిన్స్) చైనా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ వ్యాధి పుట్టిన వుహాన్‌లో కరోనా వైరస్ నుంచి సేకరించిన 'జన్యు పటం' (జీనోమ్ సీక్వెన్స్ డాటా)పై విస్తృత పరిశోధనల తర్వాత ఈ విషయం కనుగొన్నట్టు గురువారం వెల్లడించారు. వ్యాధి ప్రభావానికి 70 శాతం ఒక (దూకుడు) పోగు కారణం కాగా 30 శాతానికి మరో (అణకువ)పోగు కారణంగా గుర్తించారు. మిగతా ప్రపంచమంతటా వ్యాధి కారకమైన వైరస్ జన్యు పటాల్ని విశ్లేషిస్తే చిత్రం మరింత స్పష్టమౌతుంది. ఇది వ్యాధి నివారణ మందు, వ్యాక్సిన్ కనుగొనేందుకు ఎంతో ఉపకరిస్తుంది. నేపాల్, వియత్నాం, కంబోడియాతో సహా ఇప్పటికి 23 దేశాలు, తమ దేశాల్లో కరోనా వైరస్ నుంచి సేకరించిన జన్యుపటాలను 'గ్లోబల్ ఇనిషియేటివ్'తో పంచుకున్నాయి. దాంతో ప్రపంచ వ్యాప్త పరిశోధనలకిది అందుబాటులోకి వచ్చినట్టయింది. ఈ పని చైనా జనవరి 11నే చేసింది. కానీ, మన దేశం ఇప్పటివరకు జన్యు పటాన్ని విశ్వవేదికపై (పబ్లిక్ డాటాబేస్) పొందుపరచలేదు. ఎందుకింత అలసత్వం? ఇది భారత సంస్కృతి, సంప్రదాయానికి విరుద్ధమైన పోకడ! విపత్కాలంలో వదంతులు ఎంత చేటో అలసత్వం అంతే ప్రమాదకారి. మరింత చిత్తశుద్ధి, తగి నంత నిబద్ధత చూపిస్తేనే విపత్తు నుంచి బయటపడుతాం!

ఈ-మెయిల్ : dileepreddy@sakshi.com

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

తలబరువు గొప్పా?

"రైల్వే స్టేషన్‌లో మహిళా కూలీలు అంత పెద్ద పెద్ద బ్యాగులు మోస్తున్న దృశ్యాలను ఇండియన్ రైల్వే ప్రశంసిస్తూ ట్వీట్ చేయడం దేశానికి మంచి పేరు తెచ్చిపెట్టదు. అన్ని స్టేషన్లలో ట్రాలీలు, ర్యాంపులను ఏర్పాటు చేస్తే ఆడ, మగ ప్రయాణికులు తమ లగేజీని తామే తీసుకెళ్లగలరు. మనుషులకు సాధికారతను కల్గించే పనులు చేయకుండా పురాతన విధానాలను ఇప్పటికీ కొనసాగిస్తుండటం సిగ్గుచేటు. మహిళా పోర్టర్‌ల తలపై అంత బరువు పెట్టి మోయాలని చెప్పడం దోపిడీయే తప్ప అది మనకు గర్వకారణమా?"

- శశిథరూర్, కాంగ్రెస్ నేత

ప్రవర్తన

"కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగోయ్, టీఎన్ ప్రతాపన్, డీన్ కురికోస్, ఆర్. ఉన్నిథన్, మాణిక్యం ఠాగూర్, బెన్నీ బెహ్నన్, గుర్జీత్ సింగ్‌లను లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా బహిష్కరించారు. స్పీకర్‌పై పేపర్లు విసిరినందుకు వీరిపై వేటు పడింది. వీళ్లకంటే ఎల్‌కేజీ చదివే పిల్లలు చక్కగా ప్రవర్తిస్తారు"

- మహేష్ విక్రమ్ హెగ్డే, జర్నలిస్ట్

గ్రేట్

"విద్వేష వాతావరణాన్ని మరింతగా పెంచే సందేశాలను వాట్సాప్‌లో షేర్ చేస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఢిల్లీ పోలీసులు పూర్తి పేజీ యాడ్ విడుదల చేశారు. కానీ ఆశ్చర్యం ఏమిటంటే రాజకీయ నాయకులు మాత్రం ద్వేషాన్ని ప్రేరేపించే ప్రసంగాలు చేయవచ్చు. అయినా తమ చేతులకు బురద అంటకుండా తప్పించుకోవచ్చు. ఢిల్లీ పోలీసులు నిజంగానే గ్రేట్ మరి"

- కమల్జిత్ సంధూ, జర్నలిస్ట్

ఇదీ దేశభక్తి

"ప్రభుత్వాన్ని ప్రశ్నించడాన్ని కొనసాగించండి. రాజకీయనాయకులు జవాబుదారీతనం కలిగి ఉండాలని మీరు నిలదీయకుండా ఉండటానికి ఐటీ సెల్స్, బెదిరింపులు, బురదజల్లడం లేక నిజాయితీ కరువైన టీవీ యాంకర్లు శతవిధాలా ప్రయత్నించవచ్చు. కానీ ఒక పౌరుడిగా మీరు నిర్వర్తించాల్సిన గొప్ప దేశభక్తియుతమైన చర్య ఏదైనా ఉంది అంటే అది రాజకీయనేతలను నిలదీస్తుండటమే"

- రోహిణి సింగ్, జర్నలిస్ట్

గెలుపు

"ఈ పోరాటం పార్లమెంటులో గెలుపు సాధించలేదు. సుప్రీం కోర్టులో కూడా సాధ్యపడదు. ఎన్నార్సీ, జమ్మూ కశ్మీర్ వంటి విషయాల్లో సుప్రీంకోర్టు ఏం చేసిందో, చేస్తోందో మనం చూస్తూనే ఉన్నాం. మానవత్వాన్ని, సమానత్వాన్ని, లౌకికతత్వాన్ని సుప్రీంకోర్టు కాపాడలేదని తెలుస్తోంది. కానీ మనం ప్రయత్నిద్దాం. మన పోరాటం అహింసా పద్ధతుల్లో వీధుల్లోనే గెలుపు సాధిస్తుంది"

- అరవింద్ గుణశేఖర్, జర్నలిస్ట్

సీఏఏ

"సీఏఏ తప్పనిసరి. చాలామంది చేస్తున్న ఆరోపణలు రాజ్యాంగ విరుద్ధమైనవి. బర్ఖా దత్, శేఖర్ గుప్తా, రాజ్‌దీప్ సర్దేశాయ్ తదితరులు సీఏఏ గురించి అబద్ధాలు చెబుతూ, తప్పుడు కథనాలు వెలువరిస్తున్నారు. వాళ్లందరికీ నిజమేమిటో హరీష్ సాల్వే చూపిస్తున్నాడు"

- మోహన్‌దాస్ పాయ్, జర్నలిస్ట్

పెద్దదిక్కు 'పాత్తూరి'

కల్లూరి భాస్కరం

నాలుగు అక్షరాలే కానీ, నాలుగు రాళ్ళు వెనకేసుకోలేని పరిస్థితి తెలుగు పత్రికారంగంలో గతంలో ఎక్కువగా ఉండేది. ఆదాయం తక్కువై శ్రమ ఎక్కువైనా, వేళాపాళా లేకపోయినా చాలామంది పత్రికారంగాన్ని పట్టుకుని వేళ్లాడడానికి కారణం, ఆ వృత్తిపట్ల ఆసక్తి, దాని విలువలపట్ల నిబద్ధతే. పొత్తూరి వెంకటేశ్వరరావు అలాంటి తరానికి చెందిన పాత్రికేయులు. ఆంధ్రజనత, ఆంధ్రభూమి, ఈనాడు, ఆంధ్ర ప్రభ, ఉదయం పత్రికలలో సబ్-ఎడిటర్ నుంచి సంపాదకుని వరకు వివిధ హోదాలలో పనిచేసిన పొత్తూరిగారు పాత్రికేయ కులపతులలో ఒకరుగా పరిణమించి తదుపరి తరాలవారికి మార్గదర్శి అయ్యారు. ఆయన తొంభైల ప్రారంభంలోనే పదవీవిరమణ చేసినప్పటికీ ఆ తర్వాత కూడా ఏనాడూ కలం దించలేదు, నడుము వాల్చలేదు. మధ్యలో కొన్నేళ్లు ప్రెస్ అకాడెమీ ఛైర్మన్‌గా ఉన్నారు. 'ఆంధ్రజాతి అక్షరసంపద తెలుగుపత్రికలు' అనే పరిశోధనాత్మక గ్రంథం పత్రికారంగానికి వారిచ్చిన అమూల్యమైన కానుక. అలాగే, సామాజిక, రాజకీయ పరిణామాలను పట్టించుకున్నారు. డెబ్బై, ఎనభై దశకాలలో పత్రికారంగంలోకి వచ్చినవారిలో ఆయన దగ్గర తర్ఫీదైనవారు చాలామంది ఉన్నారు. వారి మృతి వారం దరిలోనూ వారి జ్ఞాపకాలను రేపే విషాద సందర్భం.

రామ్‌నాథ్ గోయెంకా సారథ్యంలోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్-ఆంధ్రప్రభ గ్రూపులో పనిచేయడం వల్ల సంపాదకునిగా తన స్వేచ్ఛను ప్రకటించుకుని, తన ముద్రను స్థాపించుకునే అవకాశం పొత్తూరిగారికి లభించింది. గోయెంకా తన సంస్థలో దిద్దిన ఒరవడి అది. సంపాదకుల విధులు, విధానాలలో ఆయన జోక్యం చేసుకునేవారు కాదు, ఇంకొకరిని చేసుకొనిచ్చేవారు కాదు. ఎందులోనైనా సంపాదకునిదే తుదిమాట కావాలని శాసించేవారు. పత్రిక విధానాన్ని రూపొందించుకునే తన స్వేచ్ఛను యజమాని ప్రశ్నిస్తున్నారని పొత్తూరిగారు శంకించి రాజీనామా చేయడం, ఒక పాఠకునిగా నా అభిప్రాయం చెప్పే స్వేచ్ఛ నాకు లేదా అని గోయెంకా ప్రశ్నిస్తూ రాజీనామాను చించి చెత్తబుట్టలో వేయడం ఒకటి రెండుసార్లు సంభవించాయి. 'విధి నా సారథి' పేరుతో తను రచించిన ఆత్మకథలో పొత్తూరి తెలిపిన ఇలాంటి ఉదంతాలు సంపాదకునికీ-యజమానికీ మధ్య ఉండాల్సిన ఆదర్శబంధాన్ని వెల్లడిస్తాయి.


నివాళి

సంపాదకునిగా పొత్తూరిగారు చాలా విషయాలలో చాలా ఉదారవాదిగా వ్యవహరించేవారు. సిబ్బందిని నియమించుకోవడంలో అది స్పష్టంగా కనిపించేది. అతివాదులు, మితవాదులు, మతవాదులు, మధ్యేవాదులతో సహా అన్ని రకాల ఆలోచనా పంథాల వారికీ; అన్ని సామాజికవర్గాల వారికీ పత్రికలో చోటు ఇచ్చేవారు. ప్రోత్సాహం, పదోన్నతి అందించడంలో సామర్థ్యానికి ప్రాధాన

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
శుక్రవారం ॥ 6-3-2020

రంగుల వసంతం ఫ్యాషన్ పేజీలో

జోడీ సెట్ సినిమా పేజీలో

శక్తి స్వరూపం

శక్తికి స్కెచ్ గీస్తే స్త్రీ రూపం వస్తుంది. శక్తికి స్క్రీన్‌ప్లే ఇస్తే స్త్రీ రూపకం అవుతుంది. ఎలా చెప్పడం? ఊరికే అనేయడమేనా శక్తి అంటే స్త్రీ అనీ, స్త్రీ అంటేనే శక్తి అని! ఊరికే కాదు. ఇక్కడి ఒక్కో సందర్భం చూడండి. ప్రతి సందర్భంలోనూ మహిళా శక్తి కనిపిస్తుంది. మహిళ.. శక్తి స్వరూపంలా సాక్షాత్కరిస్తుంది.

● అంకితభావం

బిడ్డతో డ్యూటీకి

ఏడాది కొడుకు. తల్లిని వదలట్లేదు. తల్లి వదిలి ఉండగలదని కాదు. ఆమెకు డ్యూటీ పడింది. సాదాసీదా డ్యూటీ కాదు. నోయిడాలో ఉత్తరప్రదేశ్ సీఎం ఆదిత్యానాథ్ హాజరవుతున్న డ్యూటీ. ఆమె పోలీస్. రద్దీని నియంత్రించాలి. తోపులాటలు జరక్కుండా చూడాలి. ముఖ్యంగా... తన పై అధికారులకు మాట రాకుండా విధులను నిర్వర్తించాలి. సెలవు పెడతానంటే కుదరదు. అందుకే కొడుకును చంకేసుకుని వచ్చేసింది. అలాగని డ్యూటీకేం తక్కువ చెయ్యలేదు. ఒక చేతిలో బిడ్డ, ఇంకో చేతిలో డ్యూటీ. మొత్తానికి విధి నిర్వహణ విజయవంతమైంది. ఇంతకీ ఆ పెద్ద మనిషి ఏమైనట్లు? ఆవిడ భర్తేనా?! ఆయనకు ఏదో పరీక్ష ఉందట. అటు వెళ్లారు. ఈవిడ ఇటు పరీక్షా సమయంలాంటి డ్యూటీకి వచ్చారు.

● చైతన్యం

చొరవకు ప్రేరణ

ఆంధ్రప్రదేశ్‌లో 'దిశ' చట్టం వచ్చాక, మిగతా స్టేట్స్‌లలో కూడా మహిళల కోసం భద్రత దీపాలు వెలుగుతున్నాయి. ఈ మహిళా దినోత్సవానికి ఉత్తరాఖండ్ ప్రభుత్వం మహిళలందరికీ ప్యానిక్ బటన్‌లు పంపిణీ చేస్తోంది. బ్రేస్‌లెట్, నెక్లెస్, ఉంగరం.. ఎక్కడైనా ఆ బటన్‌లను తగిలించుకోవచ్చు. పోకిరీలు ఎవరైనా వేధిస్తుంటే బటన్‌ని నొక్కగానే ఆ సమాచారం వాళ్ల ఫోన్‌ల నుంచి డైరెక్టుగా పోలీసులకు వెళ్లిపోతుంది. తర్వాతి సీన్ ఏమిటో మనం ఊహించుకోవచ్చు. ఊహకు అందకపోతే ఈ సీన్‌ని ఒకసారి చూడండి. ఫిబ్రవరి 11, 2020. ఉదయం 4.21 నిముషాలు. విశాఖ నుంచి విజయవాడ వెళ్తోంది ఆ ప్రైవేటు బస్సు. ప్రయాణికులంతా నిద్రలో ఉన్నారు. ఒక మగ పిశాచి మేల్కొనే ఉంది. సభ్యతను మరిచి తోటి మహిళతో అసభ్యంగా ప్రవర్తించింది. ఆ మహిళ వెంటనే 'దిశ' యాప్ నుంచి సమాచారం పంపింది. సరిగ్గా ఆరు నిముషాల్లో పోలీసులు వచ్చి, అతడిని తమతో తీసుకుపోయారు. ఏపీ ప్రభుత్వం ఫిబ్రవరి 8న దిశ యాప్‌ను ప్రారంభించింది. ఏపీ మహిళకు లభించిన దిశ.. ఆమె చొరవకు ప్రేరణ ఇచ్చింది.

● స్వతంత్రం

మన చేతుల్లోనే

జీవితం ఎప్పుడు ఎలా పరుగులు తీయమని ఆదేశిస్తుందో చెప్పలేం. అందుకే డ్రైవింగ్ తెలిసి ఉండాలి. ఆడపిల్లకు ధైర్యమెంత ముఖ్యమో డ్రైవింగ్ అంత ముఖ్యం. ఫిబ్రవరి 21న ఒక యువతి ఊబర్ క్యాబ్‌లో వెళుతోంది. 28 ఏళ్ల యువతి. ముంబై నుంచి పుణెకు బుక్ చేసుకుంది. క్యాబ్‌లో కూర్చుంది. కొన్ని కిలోమీటర్ల తర్వాత క్యాబ్ మూవ్‌మెంట్‌లో ఏదో తేడా కనిపించింది ఆమెకు. డ్రైవర్‌ని చూసింది. కునికిపాట్లు పడుతూ డ్రైవ్ చేస్తున్నాడు. క్యాబ్‌ని ఓ పక్కకు తీసుకుని ఆపమంది. ఆపాడు. 'నువ్వు వెనక కూర్చో, నేను ముందు కూర్చుంటా' అంది. ముందంటే స్టీరింగ్ సీట్లో! ఆ క్యాబ్ డ్రైవర్‌కి నిద్ర లేదట. పుణె చేరాక దిగి అతడి స్టీరింగ్‌ని అతడి చేతికిచ్చి ఆ యువతి వెళ్లిపోయింది. తర్వాత ఊబర్ ఆమెకు సారీ చెప్పింది. లైఫ్‌లో మనల్ని డ్రైవ్ చేయడానికి చుట్టూ ఎంతోమంది ఉండొచ్చు. మనకూ డ్రైవింగ్ వచ్చి ఉండాలని ఈ ముంబై అమ్మాయి తేజస్విని దివ్యా నాయక్ అమ్మాయిలకు సందేశం ఇచ్చిందనే అనుకోవాలి.

● ఆదర్శం

ఐఎఎస్ డెలివరీ

బిడ్డ అడ్డం తిరిగిందో, బిడ్డ మెడకు పేగే చుట్టుకుందో.. సిజేరియన్ చేయాలన్నారు. ఆమెకది రెండో కాన్పు. మొదటి కాన్పు నార్మల్. రెండో కాన్పు అబ్‌నార్మల్. సిజేరియన్ తప్పదు. అలాంటప్పుడు జాగ్రత్త కోసం మామూలు వాళ్లు కూడా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తారు. పైగా ఆమె ఐఎఎస్ ఆఫీసర్. డిప్యూటీ కమిషనర్. ప్రైవేటు ఆసుపత్రి అక్కర్లేదు. ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్తాను అంది! చకచకా ఏర్పాట్లు చేసి, బిడ్డను బయటికి తీశారు ప్రభుత్వాసుపత్రి వైద్యులు. మగ బిడ్డ. తల్లీ బిడ్డ ఇద్దరూ క్షేమం. విషయం తెలిసి జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్ ట్వీట్ చేశారు. ''ప్రభుత్వాసుపత్రులలో వైద్య సదుపాయాలు సరిగా ఉండవు అనే దురభిప్రాయాన్ని మీరు పోగొట్టారు'' అని అభినందించారు. ఆ తల్లి పేరు కిరణ్ పసి. జార్ఖండ్ లో గొడ్డా ప్రాంత పాలనాధికారి. ఏదైనా మహిళలే చేయగలరు. ప్రాణాలతో పని. అయినా ప్రైవేట్ ఆసుపత్రితో నాకేం పని అనుకున్నారు పసి.

● ఆత్మ గౌరవం

భర్తకన్నా ముఖ్యం

స్త్రీపై చెంపదెబ్బ చాలా తేలిగ్గా పడిపోతుంటుంది మన సమాజంలో. ఇంట్లో భార్యని భర్త, బయట ప్రేయసిని ప్రియుడు.. అదేదో తమ డ్యూటీలో భాగంగా కొట్టేసినట్లు కొట్టేస్తుంటారు. అదేమంటే చక్కదిద్దడానికి అంటారు. ఎవర్ని చక్కదిద్దడానికి, ఏం చక్కదిద్దడానికి? మగాడికి మాట్లాడ్డం చేత కానప్పుడే స్త్రీ చెంపమీదకి చెయ్యి లేస్తుంది. 'అర్జున్‌రెడ్డి'లో హీరో అంత పెద్ద మగాడైనా ఏం చేశాడు.. ఆమెను చెంపదెబ్బ కొట్టాడు! ఆమె పరిస్థితిని అర్థం చేసుకున్నవాడైతే చెయ్యి పైకి లేపేవాడా! 'థప్పడ్' స్క్రిప్టు విన్నప్పుడు, 'థప్పడ్' షూటింగ్ జరుగుతున్నప్పుడు ఆ సినిమా కో-రైటర్ మృణ్మయిని కొందరు అడిగారు.. 'స్టోరీ బాగా వీక్‌గా ఉందేమో, భార్యాభర్తలు విడిపోడానికి కేవలం ఒక చెంపదెబ్బ కారణం అన్నట్లు చూపిస్తున్నాం' అని! మృణ్మయి ఆశ్చర్యపడ్డారు. భార్యను భర్త కొట్టే చెంపదెబ్బ ఎంత కామనైపోయిందీ అనుకున్నారు. 'థప్పడ్'లో భార్య తాప్సీ, భర్త తనను చెంప దెబ్బ కొట్టినందుకు విడాకుల వరకు వెళుతుంది. 'ఇది మామూలు విషయమే కదా.. అంటే కాదు. ఇది నా ఆత్మగౌరవం అంటుంది'. భర్త దగ్గర భార్యకు ఆత్మగౌరవం ఏమిటి అనే పురుషోత్తములు కూడా సినిమా చూశాక.. భార్యకు భర్త కన్నా ఆత్మగౌరవం ఎంత ముఖ్యమో అర్థం చేసుకునే విధంగా సినిమా ఉందని రివ్యూలు వస్తున్నారు. అనుభవ్ సిన్హా ఈ సినిమా దర్శకుడు. ఆయనతో కలిసే మృణ్మయి స్క్రిప్ట్ రాశారు.

● సంయమనం

విరుపుపై గెలుపు

గ్రెటా థన్‌బర్గ్ మీద ఆయిల్ కంపెనీలకు పీకల్దాకా ఉంది. ఉన్నా ఏం చేయగలవు? మంచి విషయమే చెబుతోంది ఆ స్వీడన్ అమ్మాయి. 'భూగోళంపై కాలుష్యం పెరిగిపోతోంది. కొంచెం బాధ్యతగా బిహేవ్ చెయ్యండి' అని. అయితే.. ఒక టీనేజ్ ఎలుక.. సింహం లాంటి మాకు చెప్పడం ఏమిటని కెనడాలోని ఎక్స్-సైట్ ఎనర్జీ సర్వీసెస్ అనే ఆయిల్ కంపెనీ ఆమె పై కార్టూన్ గీయించి, దాన్ని స్టిక్కర్‌గా వేయించింది. నవ్వు తెప్పించే కార్టూన్ కాదు అది. ఆ అమ్మాయి ఒంటి మీద బట్టల్లే కుండా చేసి, రెండు జడలు పట్టుకుని లాగుతున్న కార్టూన్ స్టిక్కర్! కానీ గ్రెటా బాధపడలేదు! ''మనం గెలిచాం'' అంది. ''మన ఉద్యమాన్ని ఎదుర్కోలేక, మనల్ని వ్యక్తిగతంగా కించపరుస్తున్నారంటే మనం గెలిచామనే'' అని ట్వీట్ చేసింది. దెబ్బకి ఆయిల్ కంపెనీ ముఖం మాడిపోయింది. దిగొచ్చి అపాలజీ చెప్పింది. స్టిక్కర్‌లను వెనక్కు తీసేసుకుంది. యోధురాలి మౌనానికీ శక్తి ఉంటుంది.

● సమరం

ఏడడుగుల దూరం

'మీటూ' మూవ్‌మెంట్ వచ్చిన మొదట్లో మగవాళ్లు జోకులేశారు. అయితే ఇదేదో సీరియస్ వ్యవహారమేనని తెలుసుకోడానికి వారికి ఇంతకాలం పట్టినట్లుంది. హాలీవుడ్‌లో మీటూ నిందితుడు హార్వీ వైన్‌స్టీన్ మొత్తానికి అరెస్ట్ అయ్యాడు. మన బాలీవుడ్‌లో, తక్కిన దక్షిణాది ఉడ్‌లలో కూడా మీటూ మార్చింగ్ నడుస్తూనే ఉంది. దోషులు ఎలాగూ ఇవాళ కాకపోతే రేపు కలుగుల్లోంచి బయటికి వస్తారు. నటి కాజోల్ కూడా ఇదే మాట అంటున్నారు. ''ఒకటి గమనించారా! మగవాళ్లెవరూ ఇప్పుడు.. వాళ్లు మంచి వాళ్లయినా, చెడ్డవాళ్లయినా, ఆడవాళ్లంటే అసలు పట్టనివాళ్లయినా.. ఎందుకైనా మంచిదని ఏడడుగులు వెనకే నడుస్తున్నారు. ఏడుసార్లు ఆలోచిస్తున్నారు. అంటే మీటూ సక్సెస్ అయిందనే కదా..'' అని. ఆ మాట నిజమే. దోషికి శిక్షపడటం కన్న పెద్ద విజయం.. కొత్త దోషుల్ని తయారు కానివ్వకపోవడం. మీటూ సక్సెస్ కాదు, గ్రాండ్ సక్సెస్.

● స్వేచ్ఛ

అర్ధరాత్రి నిర్భయంగా

మహిళా దినోత్సవం సందర్భంగా పంజాబ్ ప్రభుత్వం మార్చి ఏడు సాయంత్రం 7 గంటల నుంచి, అర్ధరాత్రి దాటాక ఒంటి గంట వరకు పంజాబ్‌లోని ప్రతి జిల్లా కేంద్రంలో, ముఖ్య పట్టణాల్లో ప్రధాన రహదారులను మూసేయబోతోంది. అంటే మహిళల కోసం తెరవబోతోంది. ఇక ఆ దారిలో పురుషులకు.. వాళ్లు బాలురే అయినా.. ఆ కొన్ని గంటలూ నో ఎంట్రీ. వాహనాలు కూడా బంద్. కేవలం మహిళలు, యువతలు, బాలికలు మాత్రం ఆ రాత్రి ఆ రోడ్ల మీదకు వస్తారు. స్వేచ్ఛగా నడుస్తారు. పరుగులు తీస్తారు. సైక్లింగ్ చేస్తారు. ఆటలు ఆడతారు. పాటలు పాడతారు. ఫ్లాష్ డాన్స్ చేస్తారు. సాయంత్రాలు ఎలా ఉంటాయో తెలియని ఆడపిల్లలకు.. రాత్రి ఎలా ఉంటుందో చూపించబోతోంది పంజాబ్. చూపిస్తే ఏం వస్తుంది? లేట్ నైట్ డ్యూటీలు ఉండే ఉద్యోగాలు చేయడానికి ప్రోత్సాహం వస్తుంది. అయినా ఒక్కరోజుతో ఏమౌతుంది అంటారా! ఒక్క అడుగుతో ఏమౌతుంది అన్నట్లుంది. ఆ ఒక్క అడుగు వేయకుండానే మన అమ్మాయిలు 29,029 అడుగుల ఎత్తుకు చేరుకున్నారంటారా! ఎవరెస్టుపై జెండా ఎగరేసి వచ్చారంటారా!

ఇంగ్లీష్ మన ఫ్రెండ్

కమలా మేడమ్

'వెల్‌కమ్ మై ఫ్రెండ్' అంటూ మొదలయ్యే మూడు వాక్యాల బుల్లి కథ. దానికి తెలుగులో అర్థం. ఎదురుగా బొమ్మ. మరో పేజీలో 'ద ఎలిఫెంట్ అండ్ ద డాగ్ బికేమ్ వెరీ గుడ్ ఫ్రెండ్స్' అంటూ ఏనుగు- కుక్క కథ. ఇవన్నీ స్కూలుకెళ్లే పిల్లల కోసం అజ్వాని కమల మేడమ్ రూపొందించిన చిన్న కథల పుస్తకాల్లోని బుజ్జి బుజ్జి కథలు. 'ఐ కెన్ రీడ్ బై మైసెల్ఫ్' అంటూ ఆమె చిన్న పిల్లల కోసం కథల పుస్తకాలు తయారు చేశారు. ఇందుకు తగిన కారణమే ఉంది. కారణం కన్నా ఆమె స్వీకరించిన సామాజిక బాధ్యత ఉంది.

''మన దగ్గర తెలుగు మీడియంలో చదివే పిల్లలకు పదేళ్లు వచ్చేవరకు ఇంగ్లీష్‌తో పరిచయమే ఉండడం లేదు. ఐదారు తరగతుల్లో ఇంగ్లీష్ అక్షరాలు నేర్చుకోవడం, ఆ వెంటనే పాఠాలు మొదలవుతున్నాయి. బాగా చదువుతూన్న పిల్లలు కూడా ఇంగ్లీష్ భయంతో స్కూలు ఎగ్గొడతారు. నిజానికి ఇంగ్లీష్ భాష పిల్లలను బడి దొంగలుగా మార్చే మహమ్మారి కాదు. చిన్నప్పటి నుంచే ఇంగ్లీష్‌ను పరిచయం చేస్తే పెద్దయ్యాక ఇంగ్లీష్‌ని మించిన ఫ్రెండ్ మరొకరు ఉండరు. భూగోళంలో ఎక్కడికి వెళ్లినా మనకు తోడు ఎవరూ లేకపోయినా ఇంగ్లీష్ భాషే తోడుగా ఉండి నడిపిస్తుంది'' అంటారు కమలా మేడమ్. మన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యలో ఇంగ్లీష్ లేకపోవడం తో ఆమె స్వయంగా కరికులమ్ రూపొందించారు. లెవెల్-1, లెవెల్-2.. ఇలా మొత్తం 120 పుస్తకాలకు రూపమిచ్చారు. తొంభయ్ ఏళ్ల వయసులో చలాకీగా స్కూళ్లకు వెళ్లి ఆ పుస్తకాలను పిల్లలకు పంచుతున్నారు, ఇంగ్లీష్ పాఠాలు చెబుతున్నారు.

తెలుగింటి కోడలు

కమల 1931లో చెన్నైలో జన్మించారు. విద్యావంతుల కుటుంబం. తండ్రి అజ్వాని డాక్టర్, తల్లి చంద్రావతి. కమల ఆ రోజుల్లోనే ఇంజనీరింగ్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. జెట్టి దశరథరామిరెడ్డిని పెళ్లి చేసుకుని నెల్లూరును సొంతూరు చేసుకున్నారామె. ఆమెకు చదువుకోవడం, చదువు చెప్పడం ఇష్టం. ఆ ఇష్టంతోనే పెళ్లి తర్వాత ఎం.ఈ. చేశారు. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ ఇంజనీర్ ఉద్యోగం చేశారు. అదే సమయంలో టెక్నికల్ ఎడ్యుకేషన్ అవసరాన్ని తెలియచేస్తూ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆమె సూచనతో 1962లో ప్రభుత్వం తూర్పుగోదావరి జిల్లా, కాకినాడలో మహిళా పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించింది. అది ఆసియా ఖండంలోనే మహిళల కోసం స్థాపించిన తొలి పాలిటెక్నిక్ విద్యాసంస్థ. ఆ కాలేజ్‌కు ప్రిన్సిపల్‌గా కమలా మేడమ్‌నే నియమించింది ప్రభుత్వం. గుంటూరు, మహిళా పాలిటెక్నిక్ కాలేజ్, నెల్లూరు కరికులం డెవలప్‌మెంట్ సెంటర్‌లో విధులు నిర్వర్తించారు.



● ప్రభుత్వ స్కూలు పిల్లలతో కమలామేడమ్

తేలిగ్గా చదవాలి

విద్యావిధానాన్ని తేలిక పరిచిన గురువు ఆమె. సివిల్ ఇంజనీరింగ్ సిలబస్‌లో పాఠ్యాంశాలు బరువైన శాస్త్ర సాంకేతిక పదాలతో ఉండేవి. ఇంగ్లీష్ నేపథ్యం లేని విద్యార్థులకు ఏ మాత్రం కొరుకుడు పడనంత కఠినమైన పారిభాషిక పదాలుండేవి. దాంతో స్టూడెంట్స్ ఫెయిలయ్యేవాళ్లు. కొంతమంది కోర్సు సగంలో వదిలేసే వాళ్లు. ఇదంతా గమనించిన కమలామేడమ్‌కి సబ్జెక్టు సులభంగా అర్థం అయితే ఈ దుస్థితి రాదనిపించింది. తేలికైన ఇంగ్లీష్‌పదాలతో ఇంజనీరింగ్ పాఠ్యాంశాలన్నింటినీ తిరిగి రాశారామె. అలా ఇంజనీరింగ్ వాళ్ల కోసమే పదకొండు పుస్తకాలు రాశారు. ఆమె చూపించిన దారిలోనే మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ప్రొఫెసర్‌లు కూడా కొత్త పుస్తకాలు రాసుకున్నారు. విద్యార్థుల కోసం ఆమె తీసుకున్న ఆ చొరవ ఆమెను విద్యాశాఖ టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్‌ని చేసింది. కీలకమైన బాధ్యతలు నిర్వర్తించి 1989లో రిటైర్ అయ్యారు కమల.

అమెరికా వెళ్లారు.. కానీ

కమలామేడమ్‌కి ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి. అందరూ యూఎస్‌లో సెటిలయ్యారు. రిటైర్ అయిన తర్వాత భర్తతో పాటు మేడమ్ కూడా అమెరికా వెళ్లారు. ఎనిమిది మంది మనుమలు- మనుమరాళ్లతో సంపూర్ణమైన జీవితాన్ని గడిపారు. ఐదేళ్ల కిందట భర్త పోవడంతో ఆమె ఇండియాకు తిరిగి వచ్చేశారు. మిగిలిన జీవితం సమాజానికే అని స్థిరంగా నిశ్చయించుకున్నారు. నాలుగేళ్ల నుంచి ఆమె నెల్లూరు జిల్లాలోని గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్పించడం అనే మహాయజ్ఞాన్ని తలకెత్తుకున్నారు. శేష జీవితం విద్యాసేవకే అంకితం అని స్వచ్ఛంగా నవ్వారు కమలా మేడమ్.

– కొండా సుబ్రహ్మణ్యం, సాక్షి, నెల్లూరు

ఫొటోలు: **ఆవుల కమలాకర్**

ఇంగ్లీష్ మీడియం అత్యవసరం

ప్రస్తుతం అన్నిరంగాల్లో పోటీ పెరిగింది. ఉద్యోగాలు రావాలంటే ఇంగ్లీష్ రాయడం, చదవడం, మాట్లాడటం బాగా వచ్చి ఉండాలి. ఇంగ్లీష్ రాకపోవడం అనే ఒకే ఒక్క కారణంగా చాలామంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు కూడా వాళ్ల చదువుకు సంబంధం లేని చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వపాఠశాలల్లో మాతృభాషతో పాటు ఇంగ్లీషులో విద్యాబోధన జరగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారు. రాబోయే తరాల భవిష్యత్తు గురించి ఆలోచించగలిగిన దార్శనికత అది.

- అజ్వాని కమల,
విశ్రాంత జాయింట్ డైరెక్టర్,
స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు

తల్లీబిడ్డ

బెస్ట్ మమ్మీ

బిడ్డ ఉన్నాడు. తల్లెక్కడ?! ఈయనే తల్లి. తల్లి మాత్రమే కాదు. ప్రపంచంలోనే 'బెస్ట్ మమ్మీ' కూడా. ఈ మహిళా దినోత్సవం రోజు బెంగళూరులో జరుగుతున్న 'వెంపవర్' ఈవెంట్‌లో మరి కొందరు బెస్ట్ మమ్మీలతో పాటు ఈయనా 'వరల్డ్స్ బెస్ట్ మమ్మీ' అవార్డు అందుకోబోతున్నారు. పేరు ఆదిత్యా తివారి. ఉండటం పుణె. కొడుకు పేరు అవ్నీష్. నాలుగేళ్ల క్రితం రెండేళ్ల వయసున్న అవ్నీష్‌ని దత్తత తీసుకున్నారు ఆదిత్య. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అతడు. అవ్నీష్ సంరక్షణ కోసం ఉద్యోగం మానేశాడు. అవ్నీష్ కొంచెం పెద్దయితే మళ్లీ చేరొచ్చని ఆలోచన.

ఆదిత్య, అవ్నీష్

అవ్నీష్ స్పెషల్ చైల్డ్. 'డౌన్ సిండ్రోమ్' ఉంది. తెలిసీ దత్తత తీసుకున్నాడు. డౌన్ సిండ్రోమ్ శారీరకంగానూ, మానసికంగానూ త్వరగా ఎదగనివ్వదు. కానీ ఆదిత్య సంరక్షణలో త్వరత్వరగా ఎదుగుతున్నాడు అవ్నీష్! అవ్నీష్‌కి గుండెకు చిన్న రంధ్రం ఉండేది. ఏ మందులూ వాడకుండానే అది భర్తీ అయింది. బలెవాడిలోని బడికి వెళ్తున్నాడు ఇప్పుడు. డాన్స్ అంటే ఇష్టం. మ్యూజిక్, ఫొటోగ్రఫీ కూడా. ఈ తండ్రీకొడుకులిద్దరూ ఇప్పటివరకు దేశంలోని 22 రాష్ట్రాల్లో పర్యటించారు. అవ్నీష్ లాంటి పిల్లలే ఉన్న 10 వేల మంది తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు ఆదిత్య. సెమినార్‌లు, వర్క్‌షాపులు, క్లాసులు.. ఎక్కడికి వెళ్లినా అవ్నీష్‌ని వెంటబెట్టుకునే వెళ్తారు ఆయన. ఐక్యరాజ్యసమితి నుంచి పిలుపొస్తే వెళ్లి ప్రసంగించి వచ్చారు. జెనీవాలో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో కూడా వీళ్లు ప్రత్యేక ఆకర్షణ అయ్యారు. అదీ ప్రత్యేక ఆహ్వానమే. అవ్నీష్ ఇంకా కొన్ని సర్జరీలేవో జరగాలి. వాటిని చేయించడానికి తగిన సమయం, వయసు కోసం చూస్తున్నారు ఆదిత్య.

epaper.sakshi.com

నిధీ అగర్వాల్

రవితేజ

జోడీ సెట్

'ఇస్మార్ట్ శంకర్'కి ముందు నిధీ అగర్వాల్ చేసిన 'సవ్యసాచి', 'మిస్టర్ మజ్ను' కమర్షియల్ సినిమాలే అయినా 'ఇస్మార్ట్..' అంత మాస్ కాదు. ఈ సినిమా తర్వాత నిధీ అగర్వాల్ మరో ఫుల్ మాస్ సినిమా అంగీకరించారు. మాస్ హీరో రవితేజ నటించనున్న ఓ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ మూవీలో నిధీ అగర్వాల్ కథానాయికగా నటించనున్నారు. రవితేజ–నిధి జోడీ సెట్ అయిన విషయాన్ని చిత్రనిర్మాత సత్యనారాయణ కోనేరు గురువారం ప్రకటించారు. హవీష్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందనున్న ఈ చిత్రానికి రమేష్ వర్మ దర్శకుడు. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలు ఉంటారు. ఒకరు నిధీ అగర్వాల్ కాగా మరో హీరోయిన్‌ని త్వరలో ప్రకటిస్తారు. మే నెలాఖరున ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఆరంభం కానుంది.

పెద్దన్నయ్యా వద్దన్నయ్యా

రజనీకాంత్

కరోనా వైరస్సే ప్రస్తుతం ఎక్కడ చూసినా వైరల్ టాపిక్. జనాలందర్నీ భయపెడుతూ, సినిమా షూటింగులను ఇబ్బంది పెడుతోంది కరోనా. ఆల్రెడీ ఇప్పుడు కరోనా వ్యాప్తి ఉన్న దేశాల్లో ఎప్పుడో ప్లాన్ చేసిన కొన్ని సినిమాల షూటింగ్‌లు రద్దయ్యాయి. తాజాగా రజనీకాంత్ కొత్త చిత్రం 'అన్నాత్తే' కూడా కరోనా ఇబ్బందికి గురైందని సమాచారం. శివ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా నటిస్తున్న చిత్రం 'అన్నాత్తే' (పెద్దన్నయ్య). మీనా, ఖుష్బూ, నయనతార, కీర్తీ సురేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ కోల్‌కత్తా, పుణే నగరాల్లో జరగాలి. కరోనా కారణంగా ముందు అనుకున్న ప్లాన్‌ని మార్చేసారట. పెద్దన్నయ్యా.. నార్త్ వైపు వద్దన్నయ్యా అంటూ ఈ షెడ్యూల్స్‌ను కూడా సౌత్‌లోనే పూర్తి చేయాలని నిశ్చయించుకున్నారని తమిళనాడు టాక్. ఈ సినిమాను దసరాకు విడుదల చేయాలనుకుంటున్నారు.

18 పేజీల ప్రేమకథ

నిఖిల్, అల్లు అర్హా, అల్లు అరవింద

సుకుమార్ ప్రేమకథలన్నీ విభిన్నంగా ఉంటాయి. వాటి టైటిల్స్ కూడా. సుకుమార్ కథా స్క్రీన్‌ప్లే అందిస్తున్న తాజా చిత్రం '18 పేజీస్'. నిఖిల్ హీరోగా నటించనున్న ఈ సినిమాకి 'కుమారి 21ఎఫ్' ఫేమ్ సూర్య కుమార్ పల్నాటి దర్శకత్వం వహించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ సినిమా ముహూర్తం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హా క్లాప్ ఇవ్వగా, 'బన్నీ' వాస్ కుమార్తె హన్విక కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి సుకుమార్ గౌరవ దర్శకత్వం వహించారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈ చిత్రానికి సంగీతం: గోపీ సుందర్, కెమెరా: యువరాజ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: శరణ్‌రాపర్తి, బి. అశోక్.

ఈ సినిమా సమర్పించడం గర్వంగా ఉంది - తమ్మారెడ్డి భరద్వాజ

ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ

''ఇప్పటివరకూ చాలా సినిమాల్లో నా పేరు ఉంది. కానీ వాటన్నింట్లో 'పలాస' చాలా ప్రత్యేకమైన సినిమా. నాకు బాగా సంతృప్తి కలిగించిన సినిమా. 'పలాస' సినిమాను సమర్పించడం గర్వంగా ఉంది'' అన్నారు దర్శక–నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ. రక్షిత్, నక్షత్ర జంటగా కరుణకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పలాస 1978'. తమ్మారెడ్డి భరద్వాజ సమర్పణలో ధ్యాన్ అట్లూరి నిర్మించిన ఈ చిత్రం సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా సమర్పకులు తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాత ప్రసాద్ పలు విషయాలు పంచుకున్నారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ – ''కరుణకుమార్ కథ చెప్పగానే నాకు చాలా నచ్చింది. ఎక్కడా వంకలు పెట్టలేని విధంగా చెప్పాడు. గతంలో వచ్చిన 'మా భూమి' వంటి సినిమాలా అనిపించింది. ఈ కథను ప్రసాద్‌గారి దగ్గరకు తీసుకెళ్లాం. ఆయనకు కూడా నచ్చింది. కరుణ కథ చెప్పినట్టే తెరకెక్కించాడు. ఎక్కడా తప్పులు కనిపించలేదు. వర్గ విబేధాలను కరుణ అద్భుతంగా తెరకెక్కించాడు. వాస్తవ సంఘటనలకు కాస్త కమర్షియల్ అంశాలు జోడించి ఈ సినిమా తెరకెక్కించాడు. అల్లు అరవింద్‌గారు ఈ సినిమా చూసి కరుణకు వాళ్ల బ్యానర్‌లో సినిమా చేసే అవకాశం ఇచ్చారు'' అన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ– ''భరద్వాజగారు ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యేవరకూ మా నీడలా మాతోనే ఉన్నారు. ఆయన మా వెనక ఉండటం వల్ల చాలా సమస్యలు సులువుగా పరిష్కారం అయ్యాయి. మా ఇద్దరి ఆలోచనా విధానం చాలా దగ్గరగా ఉంటుంది. ప్రతిసారీ మన సినిమాల్లో గెలిచిన వాళ్ల కథనే చూపిస్తుంటాం. ఇందులో ఓడినవాళ్ల కథను చెప్పాం. అణచివేయబడుతున్నవాళ్ల కథను చెప్పాం'' అన్నారు.

ఆడపులి

విద్యాబాలన్

విద్యా బాలన్ ఆడపులిలా మారబోతున్నారు. అంటే అంత పవర్‌ఫుల్‌గా అన్నమాట. 'షేర్నీ' అనే సినిమాలో ఆమె శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. షేర్నీ అంటే ఆడపులి అని అర్థం. ఈ చిత్రం పూజా కార్యక్రమాలు జరిగాయి. మర్డర్ 3 (2011), 'సులేమానీ కీడా' (2014), 'న్యూటన్' (2017) చిత్రాలకు దర్శకత్వం వహించిన అమిత్ మసూర్‌కర్ ఈ చిత్రానికి దర్శకుడు. 'న్యూటన్'కి జాతీయ అవార్డు లభించిన విషయం తెలిసే ఉంటుంది. అలాగే ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో 90వ ఆస్కార్ అవార్డుల నామినేషన్ ఎంట్రీకి మన దేశం తరపున 'న్యూటన్' వెళ్లింది. ఇప్పుడు ఓ మంచి కథతో అమిత్ 'షేర్నీ'ని తెరకెక్కించనున్నారట. ''ఈ సినిమాలో నాది మంచి పాత్ర. చాలా థ్రిల్‌గా ఉంది'' అన్నారు విద్యాబాలన్.

25 కిలోలు కట్!

విజయ్ సేతుపతి

విలక్షణమైన సినిమాలు, పాత్రలు, నటనతో అన్ని ఇండస్ట్రీల దృష్టిని ఆకర్షిస్తున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి. తన ప్రతీ సినిమాతోనూ ప్రేక్షకులను ఏదో విధంగా ఆశ్చర్యపరుస్తున్నారాయన. ప్రస్తుతం అల్లు అర్జున్–సుకుమార్ సినిమా, వైష్ణవ్ తేజ్ 'ఉప్పెన', తమిళ సూపర్‌స్టార్ విజయ్ సినిమాల్లో కీలక పాత్రలు చేస్తున్నారాయన. అలాగే హిందీ వైపు కూడా వెళుతున్నారు. ఆమిర్ ఖాన్ టైటిల్ రోల్ చేస్తున్న 'లాల్‌సింగ్ చద్దా'లో విజయ్ సేతుపతి ఓ ప్రత్యేక పాత్ర చేస్తున్నారు. ఈ పాత్ర కోసం సుమారు 25కిలోలు తగ్గనున్నారని టాక్. ఈ సినిమాలో సేతుపతి, ఆమిర్ మిలటరీ జవానులుగా కనిపిస్తారట. ఈ పాత్రలో ఫిట్‌గా కనిపించడానికే ఈ బరువు తగ్గడం. ఆల్రెడీ అమిర్ 20 కిలోలు తగ్గిన సంగతి తెలిసిందే.

వేసవికి రెడీ

సుమంత్ అశ్విన్

సుమంత్ అశ్విన్ కథానాయకుడిగా, సలోని మిశ్రా కథానాయికగా తెరకెక్కుతోన్న చిత్రం '18+ సినిమా'. 'దండుపాళ్యం 1, 2, 3' చిత్రాల తర్వాత శ్రీనివాస రాజు దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. జ్యోస్టార్ ఎంటర్‌ప్రైజెస్ పతాకంపై ఎం.కోటేశ్వరరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాసరాజు, ఎం.కోటేశ్వరరాజు మాట్లాడుతూ – ''వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతోన్న చిత్రమిది. ఈ సినిమాకి సంబంధించిన చివరి షెడ్యూల్ తమిళనాడులోని తిరువల్లూరులో వేసిన సెట్‌లో ఈ నెల 11 నుంచి 20 వరకు జరగనుంది. ఈ షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుంది. వేసవిలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు. మకరంద్ దేశ్‌పాండే, సప్తగిరి ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ.

అందరికీ కనెక్ట్ అవుతుంది

రాహుల్ విజయ్

''**క**న్నడలో ఘన విజయం సాధించిన 'కాలేజ్ కుమార్' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేశాం. తండ్రీ కొడుకుల మధ్య సన్నివేశాలు ఈ సినిమాలో మెయిన్ హైలైట్. ప్రస్తుతం విద్యావిధానం ఎలా ఉంది? మన చదువుకు తగ్గట్లు ఉద్యోగం చేస్తున్నామా?.. వంటి విషయాల్ని ఈ సినిమాలో చర్చించాం'' అన్నారు రాహుల్ విజయ్. కన్నడ 'కాలేజ్ కుమార్' చిత్రదర్శకుడు హరి సంతోష్ ఈ చిత్రంతో తెలుగులో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రాహుల్ విజయ్, ప్రియ వడ్లమాని జంటగా రాజేంద్రప్రసాద్ ముఖ్య పాత్రలో నటించారు. లక్ష్మణ్ గౌడ సమర్పణలో ఎల్. పద్మనాభ నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా రాహుల్ విజయ్ మాట్లాడుతూ– ''ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్స్ ఉన్న ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంది. నేను ప్రతి సినిమా నుండి కొంత నేర్చుకుంటూ వస్తున్నాను. ఒక నటుడిగా నా వంతు పూర్తి కృషి చేస్తాను.. ఫలితం అనేది మన చేతిలో ఉండదు. కన్నడ ప్రేక్షకులు ఆదరించినట్టు తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సినిమాను బాగా ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఇందులో రాజేంద్రప్రసాద్, మధుబాల, నాజర్‌గార్లతో పని చేయడం సంతోషంగా అనిపించింది.. వారి దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. ప్రసుతం 'బ్లాక్ అండ్ వైట్' అనే థ్రిల్లర్ సినిమా చేస్తున్నాను. మరో రెండు ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయి'' అన్నారు.

బంజార టైటిల్ మార్పు

అమృత, ట్వింకిల్ కపూర్, తేజేష్ వీర, హరీష్ గౌలి, జీవా, జీవీ ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'బంజార'. 'క్షుద్ర' ఫేమ్ నాగుల్ దర్శకత్వం వహించారు. వర్కింగ్ యాంట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై కోయ రమేష్ బాబు, దేవ భక్తుని నవీన నిర్మించారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఈ నెలలో విడుదలకానుంది. తాజాగా 'బంజార' టైటిల్‌ని మార్చనున్నట్లు రమేష్ బాబు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– ''రొమాంటిక్ హారర్‌గా తెరకెక్కిన చిత్రమిది. ఇటీవల విడుదలైన మా టీజర్ కొన్ని వర్గాల వారి మనోభావాలను దెబ్బతీసేలా ఉందని మా దృష్టికి వచ్చింది. కథలో భాగంగానే ఆ టైటిల్‌ను పెట్టాం. 'బంజార' పేరుపై వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి వారి అభిప్రాయాలను, మనోభావాలను గౌరవించి త్వరలోనే టైటిల్ మార్చే ఆలోచనలో ఉన్నాం. ఇప్పటికే అన్ని మాధ్యమాల నుండి టీజర్‌ని తొలగించాం'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఘంటాడి కృష్ణ, కెమెరా: వెంకట్.

ఫ్యాషన్: టై అండ్ డై

రంగుల వసంతం

పువ్వుల రంగులన్నీ డ్రెస్సుల మీద విరబూస్తే.. పచ్చని లోగిళ్లలో ఉల్లాసభరితమైన రంగులు సింగారంగా అమరితే ఈ వసంత కాలాన టై అండ్ డై చేసే సందడే అవుతుంది.

● టై అండ్ డై దుస్తుల గురించి చెప్పకోవాలంటే మనం 6వ శతాబ్దికి వెళ్లాల్సి ఉంటుంది. ఇండియా, జపాన్, ఆఫ్రికా దేశాలలో ఇది అత్యంత ప్రాచీన ఫ్యాబ్రిక్ కళ. ఇప్పటికీ ఇది ట్రెండ్‌లో ఉండటం, మదిని ఉల్లాసపరచడం చూస్తుంటే ఎన్ని శతాబ్దాలు గడిచినా టై అండ్ డై ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ ఆర్ట్ అని చెప్పవచ్చు.

ఆకాంక్ష గజరియా
ఫ్యాషన్ డిజైనర్

● ఒక ప్లెయిన్ ఫ్యాబ్రిక్ పైన అక్కడక్కడా కాంట్రాస్ట్ కలర్ ఒలక బోసినట్టుగా డైయింగ్ చేయడం ఇప్పుడు ట్రెండ్ ● టై అండ్ డై ఫ్యాబ్రిక్‌తో సంప్రదాయ దుస్తులను సమకాలీన స్టైల్స్‌కు అనుగుణంగా రూపొందించడం ఆకాంక్ష గజరియా ప్రత్యేకత ● వివాహ వేడుకల్లో అయితే సంగీత్, మెహిందీ వేడుకల్లో మల్టీకలర్‌లో కనిపించే టై అండ్ డై లెహంగాలు ఇప్పుడు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి ● పార్టీవేర్ కలెక్షన్: కుర్తా, గౌన్స్, షరారా సెట్స్ వంటివి టీనేజర్స్‌నే కాదు మధ్యవయస్కులకూ నప్పుతాయి. అయితే, క్యాజువల్ వేర్‌గా కాకుండా సందడి కలిగించే పార్టీవేర్‌గానే ఈ తరహా కలెక్షన్‌కి సెలక్షన్ ఎక్కువ ● కాలానుగుణంగా దుస్తులు ధరించాలనుకునేవారికి ఈ వసంతరుతువు వైబ్రెంట్ కలర్స్‌తో ఆకట్టుకునే టై అండ్ డై దుస్తులను తమకు నచ్చిన విధంగా డిజైన్ చేసుకోవచ్చు ● టై అండ్ డై ఫ్యాబ్రిక్ విడిగా మార్కెట్లోనూ మల్టీ కలర్స్ లో లభిస్తుంది. దీనితో తమకు నచ్చిన డిజైన్‌ను చేయించుకోవచ్చు ● ఆర్గానిక్ కలర్స్‌తో రూపొందించిన టై అండ్ డై ఆర్ట్ వర్క్‌కి ఇప్పుడు ప్రాముఖ్యత ఉంది ● టాప్ టు బాటమ్ టై అండ్ డై కుర్తా షరారా సెట్ యంగేజ్‌కి ● లెహంగా, చోలీ డిజైన్లలో టాప్ లేదా బాటమ్ ఏదో ఒక భాగానికి కలర్ పార్ట్‌ని ఎంచుకోవడం స్పెషల్ అట్రాక్షన్. ● టై అండ్ డై ఫ్యాషన్ యవ్వన కాంతికి జోడీ కడుతుంది.

టై అండ్ డై పద్ధతులు

వివిధ దేశాలలో ఈ టై అండ్ డై పద్ధతులు విభిన్నంగా ఉంటాయి. ఎంపిక చేసుకున్న ఫ్యాబ్రిక్‌ను మడతలు వేయడం, దారంతో చిన్న చిన్న మూటలుగా చుట్టడం చేసి రంగుల మిశ్రమంలో ముంచుతారు. రంగును ఫ్యాబ్రిక్ బాగా పీల్చుకున్న తర్వాత దానిని అలాగే ఆరబెడతారు. మన దేశంలో అతి ప్రాచీనమైన టై అండ్ డై బాంధినికి ఉంది. ఇది అంతా చుక్కల ప్యాటర్న్‌తో ఉంటుంది. మరొకటి బాతిక్ ప్రింట్. జపనీయులు షిబోరి స్టైల్‌ను వృద్ధి చేశారు. ఈ కలర్ ప్యాటర్న్‌కి రాళ్లు, కర్ర ముక్కలు, దారాలు, రబ్బర్ బ్యాండ్స్‌ని ఉపయోగించి కుట్టడం, ముడివేయడం చేస్తుంటారు. కొన్ని టై అండ్ డై చేసిన దారాలతో ముందే అనుకున్న డిజైన్ వచ్చేలా నేత లోనే తీసుకువస్తారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

SUNBEAM SCHOOL
VELLORE CAMPUS
WANTED EXPERT FACULTY
NEET Physics, Chemistry, Botany, Zoology
Package: 10 to 18 lakhs and above p.a.
JEE Advanced Physics, Chemistry, Maths
Package: 24 lakhs and above p.a.
Stay and other perks applicable
apply to vicechairman@sunbeamcbse.org
Contact: 70407 70407 www.sunbeamcbse.org

LOYOLA PUBLIC SCHOOL
Loyola Nagar, Nallapadu, Guntur-522005, Andhra Pradesh
email : loyolapublicschool.lps@gmail.com
Contact : 0863-2290268, 2951642, 98493 31642, 9121606671
A Catholic Minority Co-Ed. administered by the Society of Jesus, Established in 1964 and Affiliated to CISCE, New Delhi.
Syllabus - ICSE (Classes I to X) and ISC (Classes XI & XII)
TEACHING STAFF REQUIRED
English & Mathematics (Classes IV to XII),
Telugu & Hindi (Classes I to VIII)
Biology, Physics & Chemistry (Classes VI to XII)
History & Geography, Computer Applications (Classes VI to X)
Accounts, History, Commerce, Economics, Business Studies (Classes XI to XII)
Typist (English, Telugu & Hindi) with Pagemaker & Photoshop
NOTE: Qualification for ICSE (P.G., B.Ed.) Qualification for ISC (M.Ed, M.Phil., Ph.D)
Apply resume along with xerox copies of their certificates on or before (26-3-2020) by post/hand.
Date of Interview: 5th April 2020(Sunday) at 8:30 AM onwards/ Principal

ప్రముఖ విద్యావేత్త వాసిరెడ్డి అమరనాథ్ సారథ్యంలో హైదరాబాద్, విజయవాడ, తిరుపతి కేంద్రాలుగా 15 వేల మంది విద్యార్థులకు సంపూర్ణాత్మక విద్యనందిస్తున్న, అగ్రశ్రేణి విద్యాసంస్థలో వచ్చే విద్యా సంవత్సరానికి టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరుగుతోంది.
• Pre-Primary Teachers • Primary Teachers - (All Subjects)
• Vice - Principals - (To teach life skills & communication skills) • High School Teachers -(All Subjects)
స్లేట్-తిరుపతి లో పనిచేయడానికి ఎంప్రెస్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లో వుండగోరు అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం మరియు ఆకర్షణీయమైన జీతం.
దూర ప్రాంతంలో వుంటూ స్లేట్ - తిరుపతిలో ఇంటర్వ్యూకు హాజరు కాగోరు అభ్యర్థులు మెయిల్‌లో రెజ్యూమ్ పంపితే టెలిఫోనిక్ ఇంటర్వ్యూ ద్వారా షార్ట్‌లిస్ట్ చేసి వారి ప్రయాణ ఖర్చులకుగాను వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.
టెలిఫోనిక్ ఇంటర్వ్యూ ద్వారా షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులకే ఈ అవకాశం!
SLATE
స్లేట్-విజయవాడ: డెమో & ఇంటర్వ్యూ : 08-03-2020 - 9 AM. విష్ణుపురం కాలని, పోరంకి, విజయవాడ. ఫోన్: 7680887964, 8332984227
స్లేట్-తిరుపతి: CBSE గుర్తింపు పొందిన రెసిడెన్షియల్ స్కూల్. డెమో & ఇంటర్వ్యూ 15-03-2020 - 9 AM. వడా తాజ్ తిరుపతి, వెంకటరామపురం. ఫోన్: 8333909103, 7729834777
or mail cv to: slateschools@yahoo.com

Join The Educational Leader
Recognition, Name and A-SIX DIGIT PAY PACKAGE !
Invites experienced teachers to train the next generation students with the latest methodologies in State / CBSE orientation
Sri Chaitanya School
Techno Curriculum
The right mentor for IIT (JEE), Medical, Olympiad & all other Competitive Exams
SRI CHAITANYA 1
PRINCIPALS
P.G with B.Ed., must have 5-10 years exp.
VICE PRINCIPALS
P.G with B.Ed., must have 2-3 years exp.
PRE-PRIMARY INCHARGES
P.G/Graduates with B.Ed./PPTTC, min. 2 years exp.
PRIMARY INCHARGES
P.G/Graduates with B.Ed., min. 3 years exp.
Teachers for Pre-Primary, Primary & High School
PG/Graduate/B.Ed, with at least 2 years experience in teaching Maths, Physics, Chemistry, Biology, Botany, Zoology, Gen. Science, Social, Hindi, English, Sanskrit, Telugu, French, Computers, Calligraphy (Handwriting).
Reasoning & Arithmetic, Social faculty for Civil Service Batch. Civil aspirants who successfully cleared mains will be given higher pay.
Teachers for PET, Dance, Music, Karate, Yoga, Arts & Crafts | DTP Operators Receptionists | Board Incharges with at least 2 years experience.
Accountants: B.Com, M.Com, MBA (freshers/experienced)
Store Incharges: UG/PG (freshers/experienced)
WALK-IN 7th, 8th & 14th, 15th of March 2020
for an Interview with original certificates between 9.00 am and 5.00 pm at the centres mentioned below
(OR) mail your resume within a week to: recruitment@srichaitanyaschool.net
Suncity (Hyderabad): H.No: 1-2/1, Shanthi Nagar Colony, Oop: Kasturba Gandhi National Memorial Trust, Hydershakote, Suncity, RR District Ph : 9000905208 / 9000947700
S R Nagar: D. No: 7-1-621/280 & 281, 254 & 255 - 3RT, Above SBI Bank, S. R. Nagar, Hyderabad, 500038 Ph : 8008904121 / 0204 / 4279
Dilsuknagar: H.No:3-10/A,Hanuman Nagar, Behind Swagath Restaurant, Chaitanyapuri,Hyderbad-500060. Ph : 8008904850 / 4851 / 4852
Kompally 4: Sri Chaitanya School, Beside SNR Garden, Kompally, Hyderabad Ph : 9000934141,8978145584
Kukatpally: Plot No:6, beside post office, Balaji Nagar, Kukatpally-500072. Ph : 9000925544, 9000944399, 9000921091
Serilingampally: Plot No:20, 21, Ajay Function Hall, Huda Trade Center,Beside Nallagandla Flyover, Serilingampally, Rangareddy(D)-500019. Ph : 9000962518, 9000903675, 8008904133
East Maredpally: 10-3-18/4, Opp: Oriental Bank Of Commerce, East Maredpally, Hyderabad - 500026. Ph : 7702789709,9000905501
Ecil 4: P.No. A/10, Electronic Complex, Kushaiguda, ECIL X Road. Hyderabad-500062 Ph : 9000979888 /8008904846
Mehdipatnam: Plot No:3, Santosh Nagar Colony, St.Ann's Women's college Road, Opp. Ratandeep Super Market, Mehdipatnam, Hyd: 500028 Ph : 8008575165,8008575142
Nallakunta: H.No:1-9-1104 To 1112,Opp Lane To Durgabai Deshmukh Hospital, Vidyangar,Adikmet, Hyderbad-500044 Ph : 8008900193,8008575139, 9000999522
Kodad: Sai Mourya towers,Near Sana College,Kodad, (Post& MD) Suryapet-Pin 508206 Ph : 8008904875 / 4872, 9000097677
www.srichaitanyaschool.net

సినిమా

బాండ్ చిత్రం వాయిదా



● డేనియల్ క్రేగ్

ఏప్రిల్ నెలలో థియేటర్స్‌లో ప్రేక్షకులను పలకరించడం బాండ్ ప్లాన్. కానీ అది జరగడం లేదు. జేమ్స్ బాండ్ లేటెస్ట్ చిత్రం 'నో టైమ్ టు డై' నవంబర్‌కు వాయిదా పడింది. జేమ్స్ బాండ్ ఫ్రాంచైజీలో వస్తున్న 25వ సినిమా ఇది. ఐదోసారి బాండ్ పాత్రలో డేనియల్ క్రెగ్ నటించారు. ఏప్రిల్ 2న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. కరోనా వైరస్ కారణంగా ఈ సినిమా విడుదల తేదీని వాయిదా వేస్తున్నట్టు చిత్ర బృందం ప్రకటించింది. ''ప్రపంచ మార్కెట్ పరిస్థితులన్నీ పూర్తిగా గమనించిన తర్వాత ఈ సినిమాను వాయిదా వేయాలని నిశ్చయించుకున్నాం'' అని పేర్కొన్నారు.

సలామ్ ఖాన్



● సల్మాన్‌ఖాన్

కరోనా వైరస్ దరిచేరకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోమని ప్రభుత్వం చెబుతూనే ఉంది. సినీ స్టార్స్ కూడా తమ స్టయిల్లో జాగ్రత్తగా ఉండమంటున్నారు. సల్మాన్ ఖాన్ తన స్టయిల్లో జాగ్రత్త చెప్పారు. 'నమస్తే.. సలామ్.. అనేవి మన సంస్కృతిలో భాగం. అందుకే ప్రస్తుతం ఎవ్వరికైనా కేవలం నమస్కారమో, సలామో చెప్పండి. కరోనా వైరస్ పూర్తిగా నశించాక అప్పుడు షేక్‌హ్యాండ్ ఇచ్చుకోండి, ఆలింగనం చేసుకోండి. అప్పటి వరకూ నమస్తేనే'' అని పక్కనున్న ఫొటోను షేర్ చేశారు సల్మాన్ ఖాన్.

● అన్నపూర్ణ

హీరోలు తప్ప వేరే పాత్రలు కనిపించడం లేదు

''సినిమా ఎప్పుడూ ఒక పాత్ర ప్రధానంగా ఉండకూడదు. నేను ఒక్కడినే అనుకోవడం వల్లే సినీ పరిశ్రమ యాభై శాతం పతనమైంది. అన్ని పాత్రలకు సమాన ప్రాముఖ్యత ఉన్నప్పుడే సినిమాలు ఆడతాయి. ఒకప్పుడు ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు సినిమాల్లో హీరో పాత్ర కూడా మిగతా పాత్రల్లో ఒకటిగా ఉండేది. ఇప్పటి సినిమాల్లో హీరోలు తప్ప మిగతా పాత్రలు కనిపించడం లేదు'' అన్నారు సీనియర్ నటి అన్నపూర్ణ. మాస్టర్ రవితేజ టైటిల్ పాత్రలో అన్నపూర్ణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అన్నపూర్ణమ్మగారి మనవడు'. నర్రా శివనాగేశ్వరరావు (శివనాగు) దర్శకత్వం వహించారు. ఎంయన్ఆర్ చౌదరి నిర్మించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ– ''1974లో 'నీడలేని ఆడది' చిత్రంతో నా సినీ ప్రయాణం ఆరంభమైంది. ఇప్పటివరకు నాలుగు భాషల్లో 900 లకు పైగా చిత్రాల్లో నటించాను. హీరోయిన్‌గా 'స్వర్గం నరకం, అమ్మాయిలు జాగ్రత్త' సినిమాలు చేశాను. నేను ఇండస్ట్రీలో అడుగుపెట్టి చాలా ఏళ్లయినా ఇప్పటికీ భయభక్తులతోనే ఉంటాను. ఎదుటి వారిని గౌరవిస్తాను. ఓ పాత్రను ఎంచుకునే ముందు 'చాలా పాత్రలు చేశాను.. అందులో ఇదొకటి' అనే భావనతో ఎప్పుడూ ఆలోచించను.. అందువల్లే ఇంకా ఇండస్ట్రీలో ఉండగలిగాను. ఆ తపన లేకపోతే కనుమరుగవుతాం. కథానాయికగా రాణించడం కష్టమనే ఆలోచనతోనే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా స్థిరపడ్డాను. ఇతరులతో నన్ను ఎప్పుడూ పోల్చుకోను. దర్శకుడు చెప్పినట్లుగానే నటిస్తాను. నిర్మాతల క్షేమాన్ని ఆలోచించి పారితోషికం తీసుకుంటాను. డిమాండ్ చేయను. ఇక 'అన్నపూర్ణమ్మగారి మనవడు' విషయానికొస్తే.. నా పేరుతోనే తెరకెక్కిన చిత్రం కావడం, పైగా బాధ్యతతో కూడిన పాత్ర కావడంతో కొంచెం భయంగానే నటించాను. నానమ్మ, మనవడి అనుబంధం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. చక్కని కటుంబ కథాచిత్రంగా శివనాగు రూపొందించాడు. జమునగారు ఒక కీలక పాత్రలో నటించారు'' అన్నారు.

సాధారణ ప్రశ్నలు.. అసాధారణ సమాధానాలు

''ఆర్ఎక్స్ 100' ఫేమ్ పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రానికి '5 డబ్ల్యూస్' (హూ, వాట్, వెన్, వేర్, వై) అనే టైటిల్‌ని ఖరారు చేశారు. 'సాధారణ ప్రశ్నలు, అసాధారణ సమాధానాలు' అనేది ఉపశీర్షిక. గుణశేఖర్ దగ్గర పలు చిత్రాలకు దర్శకత్వ శాఖలో చేసిన ప్రణ దీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తున్నారు. వల్య క్రియేషన్స్ పతాకంపై యశోద ఠాకోర్ నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్‌ని విడుదల చేశారు. పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ– ''పోలీస్, ఐపీఎస్ పాత్ర చేయాలని ప్రతి యాక్టర్ కలలు కంటారు.. అటువంటి గోల్డెన్ ఛాన్స్ నాకు వచ్చింది. నాపై, నా నటనపై నమ్మకం ఉంచిన ప్రణదీప్‌గారికి థ్యాంక్స్. ఈ పాత్ర చేయడానికి నాకు విజయశాంతిగారు స్ఫూర్తి. ఆమె నటించిన చాలా సినిమాలు చూశాను. నా ఫ్రెండ్స్ సర్కిల్‌లో కొంతమంది పోలీసులు, ఐపీఎస్ ఆఫీసర్లు ఉన్నారు. నా పాత్ర గురించి వాళ్లతో చర్చించా. ఈ సినిమాకి మంచి ఫైట్స్, డైలాగులు కుదిరాయి'' అన్నారు. ప్రణదీప్ ఠాకోర్ మాట్లాడుతూ – ''ఇదొక క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా. ఒక పోలీ సాధికారి జీవితంలో జరిగిన సంఘటన స్ఫూర్తితో ఈ కథ రాశా. ఐజీ స్వాతీ లక్రా, డీఐజీ బి. సుమతి, డీసీపీ అనసూయ గార్లతోపాటు చాలామందిని కలిసి, పరిశోధన చేసి కథ రాశా. పాయల్ చాలా బాగా నటించింది. చిత్రీకరణ కొంత బ్యాలెన్స్ ఉంది. వేసవిలో సినిమాను విడుదల చేయాలనుకుంటున్నాం'' అన్నారు. ''నేను స్త్రీవాదిని. నా భర్త తీస్తున్న సినిమా మహిళల గురించి, స్త్రీ శక్తి గురించి అవ్వడం చాలా గర్వంగా ఉంది'' అన్నారు యశోదా ఠాకోర్. ఈ కార్యక్రమంలో మాటల రచయిత శివకుమార్, కెమెరామేన్ అనిల్ బండారి పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: మహతి సాగర్, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: ప్రకాష్ జోసెఫ్, రమేష్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శరద్ వాఘ్రే.

● పాయల్ రాజ్‌పుత్

తొందరపడితే ప్రమాదమే

● ధనుష్‌బాబు, సింధూర

''నాకిదే ఫస్ట్‌టైమ్' చిత్రం ఫస్ట్ లుక్ ఆకట్టుకునే విధంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం అందించాలి'' అన్నారు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. ధనుష్‌బాబు హీరోగా సింధూర, కావ్యకీర్తి హీరోయిన్లుగా రాంరెడ్డి ముస్కు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'నాకిదే ఫస్ట్‌టైమ్'. శ్రీ వల్లిక ఫిలింస్ పతాకంపై కురుపా విజయ్ కుమార్ ముదిరాజ్ నిర్మించిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. పాటలు, ట్రైలర్‌ని తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీ అధికారిక ప్రతినిధి వేణుగోపాలాచారి రిలీజ్ చేసి, మాట్లాడుతూ– 'టైటిల్, ట్రైలర్ యూత్‌కి కనెక్టయ్యే విధంగా ఉన్నాయి. విజయ్‌కు ఈ చిత్రం మంచి పేరు, లాభాలు తీసుకురావాలి'' అన్నారు. ''టైటిల్‌లాగే నాకూ ఇదే తొలి సినిమా. దర్శక–నిర్మాతల ప్రోత్సాహంతో ఈ సినిమా చేశా'' అన్నారు ధనుష్‌బాబు. ''మంచీ చెడుని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళితేనే జీవితం సంతోషంగా ఉంటుంది.. తొందరపాటు నిర్ణయాలతో జీవితాలను ప్రమాదాల్లో పడేసుకోవద్దు అని మా చిత్రంలో చూపిస్తున్నాం'' అన్నారు రాంరెడ్డి. ''ప్రస్తుతం మా సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి'' అన్నారు విజయ్‌కుమార్ ముదిరాజ్. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ కురాకుల, కెమెరా: చరణ్ అక్కల.

సాక్షి భవిత

సోమవారం నుంచి శుక్రవారం వరకు

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

స్పర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
6-3-2020



పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇంటర్‌లోనే సివిల్స్‌పై గురి

» ఇంటర్ నుంచే సివిల్స్ దిశగా అడుగులు వేస్తున్న వైనం
» ఇంటర్, డిగ్రీతోపాటు సమాంతరంగా సివిల్స్ ప్రిపరేషన్
» విశ్లేషణ సామర్థ్యం, సమస్యలపై అవగాహన ముఖ్యం అంటున్న నిపుణులు

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్.. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి 24 ప్రతిష్టాత్మక సర్వీసుల్లో పోస్టుల భర్తీకి నిర్వహించే మూడంచెల ఎంపిక ప్రక్రియ! ఏటా జాతీయ స్థాయిలో నిర్వహించే సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించి.. ఐఏఎస్, ఐపీఎస్ తదితర ఉన్నత కొలువులు సొంతం చేసుకోవాలనేది.. దేశంలోని లక్షల మంది ప్రతిభావంతుల లక్ష్యం!! గతంలో డిగ్రీ, పీజీ పూర్తిచేశాకే సివిల్స్ గురించి ఆలోచించేవాళ్లు. కాని ఇటీవల కాలంలో ఇంజనీరింగ్, మెడిసిన్‌లాగే ఇంటర్మీడియెట్‌లోనే సివిల్స్‌పై గురి పెడుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది! ఈ నేపథ్యంలో.. ఇంటర్‌తోనే సివిల్స్ ప్రిపరేషన్ సాధ్యాసాధ్యాలపై విశ్లేషణాత్మక కథనం...

ఇంటర్ ప్లస్ జేఈఈ కోచింగ్ ఇప్పటివరకు మనందరికీ తెలిసిన విషయమే. ఇంజనీరింగ్ లక్ష్యంగా చేసుకున్న విద్యార్థులు ఇంటర్‌లో చేరిన మరుక్షణం నుంచే ఇంటర్ ప్లస్ జేఈఈ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి ట్రెండే అత్యున్నతమైన సివిల్ సర్వీసెస్ పరీక్షల విషయంలోనూ కనిపిస్తోంది. సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసేందుకు కనీస అర్హత డిగ్రీ. కాని ఇంటర్‌లో చేరగానే సివిల్స్ ప్రిపరేషన్ దిశగా కసరత్తు ప్రారంభిస్తున్నారు. అందుకోసం ఇంటర్ ప్లస్ ఇంటిగ్రేటెడ్ ఐఏఎస్/సివిల్స్ కోచింగ్ వైపు అడుగులు వేస్తున్నారు. ఇంటర్ ప్లస్ ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోచింగ్ విధానంలో.. ప్రస్తుతం పలు ఇన్‌స్టిట్యూట్‌లు ముందుగా ఇంటర్మీడియెట్, దానికి కొనసాగింపు బ్యాచిలర్ డిగ్రీ కోర్సులను అందిస్తున్నాయి. దీనికి సమాంతరంగా సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా శిక్షణనిస్తున్నాయి. ఇదే ఇప్పుడు ఇంటర్మీడియెట్ ప్లస్ ఇంటిగ్రేటెడ్ సివిల్ సర్వీసెస్ కోచింగ్‌గా గుర్తింపు పొందుతోంది. ఇంటర్‌తోనే సివిల్స్ ప్రిపరేషన్ విధానం దక్షిణ భారత దేశంలోనే ఎక్కువగా కనిపిస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాలు, చెన్నైలలో ఈ ధోరణి పెరుగుతోంది. కానీ.. ఉత్తరాదిలో బ్యాచిలర్ డిగ్రీ తర్వాతే సివిల్స్ దిశగా అడుగులు వేస్తున్నారు.

బలమైన పునాది ఓకే.. కానీ

ఇంటర్మీడియెట్ ప్లస్ ఇంటిగ్రేటెడ్ సివిల్స్ ప్రిపరేషన్ విధానం వల్ల సివిల్స్ పరీక్షల్లో విజయానికి అవసరమైన పునాది పడుతుంది. ఫలితంగా సివిల్స్ పరీక్షల్లో చిన్న వయసులోనే విజయం సాధించే అవకాశాలు మెరుగవుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది కొంత వరకు వాస్తవమే అయినప్పటికీ.. సివిల్ సర్వీస్ పరీక్షల విధానాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. ప్రతి రెండు, మూడేళ్లకి ఏదో ఒక మార్పు కనిపిస్తోంది. దాంతో ఇంటిగ్రేటెడ్ విధానంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు.. ఎంపిక విధానంలో మధ్యలో మార్పులు జరిగితే మళ్లీ మొదటికి రావాల్సి వస్తుంది.

తరగతి గది బోధన

ఇంటిగ్రేటెడ్ సివిల్స్ ప్రిపరేషన్ విధానంలో అధిక శాతం తరగతి బోధనకే ప్రాధాన్యం ఉంటోంది. దీంతో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయానికి అవసరమైన పరిశీలన, విశ్లేషణ సామర్థ్యం, స్వీయ అవగాహన వంటి విషయాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా సివిల్స్ పరీక్షల్లో విజయానికి సమకాలీన పరిణామాలపై అవగాహన, పరిసరాల పరిశీలన చాలా అవసరం. అంతర్జాతీయంగా, జాతీయంగా, స్థానికంగా జరిగే పరిణామాలను నిరంతరం తెలుసుకోవాల్సి ఉంటుంది. అధిక సమయం తరగతి గది బోధనకే కేటాయించాల్సిన పరిస్థితుల్లో తన చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవడం,అవగాహన పెంచుకోవడం కష్టంగా మారే ఆస్కారముంది. ఫలితంగా చివరకు అది సివిల్స్ పరీక్షల్లో విజయంపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే వాదన వినిపిస్తోంది.

ఆప్షనల్స్ పరంగా

ఇంటర్ నుంచి సివిల్స్ విధానంలో.. ఆప్షనల్‌లో మెరుగ్గా రాణించే అవకాశం ఉంది. ఇంటర్‌లో హెచ్ఈసీ, బీఏలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, జాగ్రఫీ వంటి సబ్జెక్ట్‌లు చదివిన అభ్యర్థులు.. మెయిన్‌లో ఈ ఆప్షనల్స్‌లో ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. వీరికి బ్యాచిలర్ స్థాయి నుంచే ఆయా సబ్జెక్ట్‌లపై పూర్తి స్థాయి పట్టు లభిస్తుంది. మరోవైపు సివిల్స్ మెయిన్‌కు ఉపయోగపడేలా శిక్షణ ఇస్తుండటం కూడా కలిసొస్తుంది. తద్వారా ఆప్షనల్ పేపర్లలో మంచి మార్కులు సాధించే అవకాశముంది.

లక్ష్యంపై స్పష్టత ఉంటేనే

ఇంటర్ ప్లస్ ఇంటిగ్రేటెడ్ సివిల్స్ ప్రిపరేషన్ విధానంలో విద్యార్థులకు తమ భవిష్యత్తు లక్ష్యంపై స్పష్టత ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. లేకుంటే తర్వాత కాలంలో ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు. ఈ విధానంలో అధిక శాతం ఇన్‌స్టిట్యూట్‌లు ఇంటర్మీడియెట్ స్థాయిలో హెచ్ఈసీ, సీఈసీ వంటి గ్రూప్‌లనే అందిస్తున్నాయి. ఆ తర్వాత కొనసాగింపుగా బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో బీఏ కోర్సులను మాత్రమే బోధిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిర్దిష్ట లక్ష్యం లేకుండా ఇంటిగ్రేటెడ్ విధానంలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు.. భవిష్యత్తులో సివిల్స్ పరీక్షల్లో ప్రతికూల ఫలితాలు ఎదురైతే.. వారికి కెరీర్ పరంగా చాలా పరిమితమైన ప్రత్యామ్నాయాలు ఉంటాయనేది నిపుణుల అభిప్రాయం.

సరైన నిర్ణయమేనా?!

ప్రస్తుతం అధిక శాతం మంది విద్యార్థులు.. వారి తల్లిదండ్రులు, ఇతరుల సలహాతోనే ఇంటర్‌తోనే సివిల్స్ ప్రిపరేషన్ దిశగా అడుగులు వేస్తున్నారు. అంటే..16,17ఏళ్ల వయసులోనే నిర్ణయం జరిగిపోతోంది. ఈ వయసులో విద్యార్థులకు తమ కెరీర్ లక్ష్యాల గురించి, తమ శక్తి సామర్థ్యాల గురించి సరైన అవగాహన ఉండదు. దాంతో వారు సరైన నిర్ణయం తీసుకోలేరనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సబ్జెక్ట్‌ల విషయంలోనూ సొంతంగా ఆలోచించే పరిణితి కూడా తక్కువే. మరోవైపు ఇంటిగ్రేటెడ్ ప్రిపరేషన్‌లో విద్యార్థులు ఎక్కువ సమయం తరగతి బోధనకే పరిమితమవుతున్నారు. ఫలితంగా సమకాలీన అంశాలను ఎలా అవగాహన చేసుకోవాలి.. పరీక్షల్లో, భవిష్యత్‌లో అన్వయించుకోవడం..వాటి ప్రభావం ఏంటి? తదితర అంశాలపై సొంత ఆలోచన ఉండటంలేదు. అంతేకాకుండా ఇంటర్ ప్లస్ ఇంటిగ్రేటెడ్ సివిల్స్ విధానంతో.. సివిల్స్ పరీక్షల్లో విజయం సాధిస్తున్న వారు ఎంతమంది? అంటే స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. డిగ్రీ అర్హతతోనే విజయం సాధించి సర్వీసులకు ఎంపికైన వారి సంఖ్య అయిదు నుంచి ఆరు శాతం మధ్యలోనే ఉంటోంది.

డిగ్రీ తర్వాతే సివిల్స్ కసరత్తు

ప్రస్తుతం సివిల్స్ పరీక్షలు రాస్తున్న వారిలో 70 శాతం మంది బ్యాచిలర్ డిగ్రీ తర్వాతే సివిల్స్ కసరత్తు ప్రారంభిస్తున్నారు. డిగ్రీ తర్వాత అడుగులు వేస్తేనే సత్ఫలితాలు లభిస్తాయనే అభిప్రాయం ఎక్కువ మంది అభ్యర్థుల్లో కనిపిస్తోంది. విజేతల్లో అధిక శాతం మంది బ్యాచిలర్ డిగ్రీ తర్వాత రెండు, లేదా మూడో ప్రయత్నంలో విజయం సాధిస్తున్నారు. పీజీ తర్వాతే సివిల్స్‌వైపు చూస్తున్న వారి సంఖ్య కూడా అధికంగానే ఉంది. దీనికి కారణం.. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత సివిల్స్ కసరత్తు ప్రారంభించి.. సమాంతరంగా పీజీ కూడా చదువుతున్నారు. పీజీలో సివిల్స్‌కు ఉపయోగపడే సబ్జెక్టును ఎంచుకుంటున్నారు. పీజీ స్థాయిలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, ఆంత్రోపాలజీ, జాగ్రఫీ, పొలిటికల్ సైన్స్, లిటరేచర్ సబ్జెక్ట్‌లను స్పెషలైజేషన్‌గా చదువుతున్నారు. దాంతో వీరికి ఓ వైపు సబ్జెక్టు నైపుణ్యం.. మరోవైపు మానసిక పరిణితి రెండూ లభిస్తున్నాయి. ఇవి సివిల్స్‌లో విజయానికి దోహదం చేస్తున్నాయి.

సమస్యలపై అవగాహన

సివిల్స్ పరీక్షలో.. అభ్యర్థులకు సామాజిక సమస్యలపై ఉన్న అవగాహన.. ఆయా సమస్యలపై స్పందించే తీరును పరిశీలించే విధంగా ప్రశ్నలు అడుగుతున్నారు. కాబట్టి సామాజిక పరిస్థితులు తెలుసుకోవడం, స్వీయ విశ్లేషణ నైపుణ్యాలు పెంచుకోవడం పరీక్షల్లో విజయానికి ఎంతో కీలకంగా మారుతోంది. దీన్ని గుర్తించే చాలామంది అభ్యర్థులు డిగ్రీ, పీజీ తర్వాత ఈ దిశగా కసరత్తు ప్రారంభిస్తున్నారు. ఇంటర్‌తోనే ఇంటిగ్రేటెడ్ సివిల్స్ శిక్షణతో సమస్యలపై అవగాహన, స్వీయ విశ్లేషణ వంటి నైపుణ్యాలు లభించే అవకాశం తక్కువనే అభిప్రాయం వినిపిస్తోంది.

ఏ కోర్సుతో ఎంతమంది

ఇటీవల కాలంలో సివిల్స్ ఫలితాలు, అభ్యర్థుల విద్యా నేపథ్యాలను చూస్తే.. పీజీ, బీటెక్ అభ్యర్థులు దాదాపు 60 శాతం మేరకు ఉంటున్నారు. ఆ తర్వాత క్రమంలో ఎంబీఏ, లా, ఎంబీబీఎస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివిన అభ్యర్థులు నిలుస్తున్నారు. ఇక వయో వర్గాల వారీగా చూసినా.. విజేతల్లో అధిక శాతం మంది 24 ఏళ్ల నుంచి 28 ఏళ్ల మధ్య వయసు వారే ఉంటున్నారు. అంటే.. వ్యక్తిగతంగా పూర్తి స్థాయి అవగాహన, పరిణితి ఉన్న అభ్యర్థులే విజయం సాధిస్తున్నారని చెప్పొచ్చు.

కోచింగ్‌తో ప్రయోజనం

ఇంటర్‌తోనే ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోచింగ్ వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా..! అనే సందేహం తలెత్తడం సహజం. దీనివల్ల బేసిక్స్ పరంగా అభ్యర్థులకు బలమైన పునాది ఏర్పడుతుంది. సివిల్స్ పరీక్షల తీరుతెన్నులపై ముందు నుంచే అవగాహన లభిస్తుంది. పరీక్ష విధానంపై స్పష్టత వస్తుంది. ఆన్సర్ రైటింగ్ స్కిల్స్, ప్రజంటేషన్ నైపుణ్యాలు అలవడే అవకాశం ఉంది. అంతిమంగా ఇవి కొంత మేరకే ఉపయోగపడతాయనేది అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. సివిల్స్‌లో విజయానికి అభ్యర్థికి ప్రతి అంశంపై స్వీయ అవగాహన, విశ్లేషణ నైపుణ్యం తప్పనిసరి. వాటిని వ్యక్తపరిచే కోణంలో ఆన్సర్ రైటింగ్ స్కిల్స్, ప్రజెంటేషన్ అదనపు నైపుణ్యాలుగా దోహదపడతాయి.

ఇంటర్‌లోనే సివిల్స్ ప్రిపరేషన్.. సానుకూలతలు-ప్రతికూలతలు

సానుకూలతలు	ప్రతికూలతలు
✦ బేసిక్స్‌పై బలమైన పునాది ఏర్పడుతుంది.	✦ సమకాలీన అంశాలపై అవగాహన లేకపోవడం
✦ సివిల్స్ విధానంపై చిన్న వయసులోనే అవగాహన వస్తుంది.	✦ స్వీయ విశ్లేషణ, క్రిటికల్ థింకింగ్ లేమి
✦ ఆప్షనల్ సబ్జెక్ట్‌ల పరంగా మెరుగ్గా రాణించే అవకాశం.	✦ మానసికంగానూ పరిణితి తక్కువగా ఉండటం
✦ ప్రజెంటేషన్ స్కిల్స్ మెరుగయ్యే వీలుంది.	✦ ప్రత్యామ్నాయ కెరీర్స్ విషయంలో ఇబ్బందులు

బ్యాచిలర్ డిగ్రీ నుంచి బెటర్

"సివిల్స్ లక్ష్యంగా చేసుకున్న అభ్యర్థులు బ్యాచిలర్ డిగ్రీ నుంచి ఆ దిశగా కసరత్తు ప్రారంభిస్తే సత్ఫలితాలు సొంతం చేసుకోవచ్చు. ఇంటర్ నుంచే కృషి చేయాలనే ఆలోచన రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే ఈ విషయంలో స్వీయ ఆసక్తి మేరకే ముందుకు సాగాలి. విద్యార్థులు తరగతి బోధనకే పరిమితం కాకుండా.. సొంతంగా ఆలోచించే సామర్థ్యం పెంచుకునేందుకు కృషి చేయాలి. అప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయి.

– శ్రీరంగం శ్రీరామ్,
డైరెక్టర్, శ్రీరామ్స్ ఐఏఎస్

ఉద్యోగ సమాచారం

ఐటీఐ లిమిటెడ్- 60

బెంగళూరులోని భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన ఐటీఐ లిమిటెడ్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 60 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టులు:** ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్, ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ, మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తదితర పోస్టులున్నాయి.
» **అర్హత:** పోస్టును బట్టి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎంబీఏ, సీఏ/ ఐసీడబ్ల్యూఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరితేదీ:** మార్చి 20, 2020
» **హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేదీ:** మార్చి 25, 2020
» **వెబ్‌సైట్:** http://www.itiltd.in

మిధాని-18

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 18 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **విభాగాల వారీ ఖాళీలు:** జూనియర్ మేనేజర్-4, అసిస్టెంట్ మేనేజర్-1, జూనియర్ ఆర్టిసన్-9, ఎన్‌డీటీ ఆపరేటర్-4.
» **అర్హత:** పోస్టులను బట్టి పదోతరగతి, ఐటీఐ, సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఈ/బీటెక్, ఎంబీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **వయసు:** పోస్టులను బట్టి 28-35 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక:** ఎగ్జిక్యూటివ్ పోస్టులను ఇంటర్వ్యూ, నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులను రాత పరీక్ష, ట్రేడ్/స్కిల్ టెస్ట్ ఆధారంగా భర్తీ చేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరితేదీ:** మార్చి 18, 2020
» **వెబ్‌సైట్:** http://midhani-india.in

బెల్-84

బెంగళూరులోని భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 84 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **విభాగాల వారీ ఖాళీలు:** డిప్యూటీ ఇంజనీర్-1, ప్రాజెక్ట్ ఇంజనీర్-67, ట్రెయినీ ఇంజనీర్-16.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేసుకోవాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరితేదీ:** మార్చి 14, 2020
» **వెబ్‌సైట్:** www.bel-india.in

సీఐఎంఏపీ-23

లఖ్‌నవూలోని సీఎస్ఐఆర్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ (సీఐఎంఏపీ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 23 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టులు:** సీనియర్ టెక్నికల్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ తదితర పోస్టులున్నాయి.
» **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ, బీఎస్సీ, బీఈ/బీటెక్, ఎంఎస్సీ ఉత్తీర్ణత, నిర్దిష్ట అనుభవం ఉండాలి.
» **ఎంపిక:** పోస్టులను బట్టి ట్రేడ్/స్కిల్ టెస్ట్, రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తుకు చివరితేదీ:** ఏప్రిల్ 3, 2020
» **దరఖాస్తుకు చివరితేదీ:** ఏప్రిల్ 22, 2020
» **వెబ్‌సైట్:** www.cimap.res.in

ఎసై, కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపరేషన్

స్టడీ మెటీరియల్, బిట్ బ్యాంక్, జీకే, ఆన్‌లైన్ టెస్టులు, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్, వీడియో గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM

SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

నేటి టాబ్లాయిడ్ విద్య పేజీల్లో...
10th Class
SRIGAYATRI EDUCATIONAL INSTITUTIONS
TELUGU

అప్రెంటీస్

డీఆర్‌డీఓ

డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ)కి చెందిన కొచ్చి (కేరళ)లోని నేవల్ ఫిజికల్ అండ్ ఓషినోగ్రఫిక్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఓఎల్) పలు అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

✦ **మొత్తం ఖాళీల సంఖ్య:** 41
✦ **ట్రేడులు:** ఫిట్టర్-04, టర్నర్-02, మెషినిస్ట్-03, డాఫ్ట్స్‌మెన్-11, టూల్ అండ్ డై మేకర్-01, ఇంజక్షన్ మోల్డింగ్ మెషిన్ ఆపరేటర్-01, వెల్డర్-02, ఎలక్ట్రానిక్ మెకానిక్-06, ఎలక్ట్రీషియన్-03, సీఓపీఏ-03, సెక్రటేరియల్ ఆసిస్టెంట్-01, ఫ్రంట్ ఆఫీస్ ఆసిస్టెంట్-04.

అర్హతలు

ఈ అప్రెంటిస్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణత సాధించిన వారై ఉండాలి.

✦ **ఎంపిక:** రాత పరీక్ష, పర్సనల్ ఇంటరాక్షన్ ద్వారా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు విధానం

ఈ అప్రెంటిస్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంస్థ అధికారికి మెయిల్ ఐడీకి నోటిఫికేషన్‌లో పేర్కొన్న నమూనా ప్రకారం మార్చి 06, 2020లోపు పంపాలి.

✦ **మెయిల్ ఐడీ:** trainingofficer@npol.drdo.in
✦ **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in/

ఆర్ఆర్‌సీఈఆర్

భారతీయ రైల్వేకు సంబంధించి కోల్‌కతా ప్రధాన కేంద్రంగా ఉన్న ఈస్టన్ రైల్వే పలు అప్రెంటిస్ పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ (ఆర్ఆర్‌సీ) అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతుంది.

✦ **మొత్తం ఖాళీల సంఖ్య:** 2792
✦ **ట్రేడులు:** ఫిట్టర్, వెల్డర్, లైన్‌మెన్, వైర్‌మెన్, ఎలక్ట్రీషియన్.
✦ **అర్హత:** ఈ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు పదోతరగతి లేదా తత్సమాన విద్యతోపాటు ఎన్‌సీవీటీ లేదా ఎస్‌సీవీటీ సర్టిఫికెట్ కలిగిన వారై ఉండాలి.
✦ **వయసు:** 15-24 ఏళ్ల మధ్య ఉండాలి.
✦ **ఎంపిక విధానం:** అకడమిక్ మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్యమైన సమాచారం

✦ **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
✦ **దరఖాస్తుకు చివరి తేదీ:** 13.03.2020
✦ **వెబ్‌సైట్:** http://www.rrcer.com/

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్

కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ పరిధిలోని హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ 120 అప్రెంటిస్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

✦ **ట్రేడ్ అప్రెంటీస్ ఖాళీలు:** 120
✦ **ట్రేడులు:** ఎలక్ట్రీషన్, వెల్డర్, ఫిట్టర్, టర్నర్, డ్రాఫ్ట్స్‌మెన్, సర్వేయర్, కార్పెంటర్, ప్లంబర్ తదితరాలు.
✦ **అర్హతలు:** దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు పదోతరగతి పూర్తి చేసి సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణత సాధించిన వారై ఉండాలి.
✦ **వయసు:** 25 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
✦ **ఎంపిక విధానం:** రాతపరీక్ష అధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్యమైన సమాచారం

✦ **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
✦ **దరఖాస్తులకు చివరి తేదీ:** 12.03.2020
✦ **పరీక్ష తేదీ:** 29.03.2020
✦ **వెబ్‌సైట్:** www.hindustancopper.com

నూమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్

కేంద్ర ప్రభుత్వానికి చెందిన గువహాటిలోని నూమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్ పలు అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను కోరుతుంది.

✦ **పోస్టులు:** అప్రెంటిస్ ట్రెయినీ
✦ **మొత్తం ఖాళీలు:** 101
✦ **విభాగాలు:** సివిల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్, ఎల్ఎల్బీ, ఫిట్టర్, టర్నర్, వెల్డర్ తదితరాలు.

అర్హతలు

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు సంబంధిత ట్రేడులో లేదా సబ్జెక్టులో ఐటీఐ, డిప్లొమా(ఇంజనీరింగ్), బీఎస్సీ, బీకాం, బీఏ/ఎంఏ, ఎంబడీఏ ఉత్తీర్ణత సాధించిన వారై ఉండాలి.

ఎంపిక విధానం: అకడమిక్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

ముఖ్యమైన సమాచారం

✦ **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
✦ **దరఖాస్తు చివరి తేదీ:** 10.03.2020
✦ **వెబ్‌సైట్:** www.apprenticeship.gov.in

కెరీర్ కౌన్సెలింగ్

» జేఎన్‌టీయూ అనంతపూర్ నుంచి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాను. యాప్ డవలప్‌మెంట్‌లో కెరీర్ కోరుకుంటున్నాను. యాప్ డవలపర్‌గా మారేందుకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవడం ఎలాగో తెలపండి?

–షరీఫ్

✦ ప్రస్తుతం చదివిన డొమైన్‌తో సంబంధం లేకుండా.. అన్నిరకాల కోర్సులు పూర్తిచేసిన వారికి చక్కటి ఉపాధి కల్పిస్తున్న విభాగం.. మొబైల్ యాప్ డెవలప్‌మెంట్. పెరుగుతున్న స్మార్ట్‌ఫోన్స్ వినియోగం.. మొబైల్ గేమ్స్‌కు యువత ఆదరణతోపాటు.. యాప్ ఆధారిత సేవలవైపు ఎక్కువ మంది మొగ్గు చూపుతున్న నేపథ్యంలో యాప్ డెవలపర్స్‌కు మంచి డిమాండ్ నెలకొంది. దీనికి సంబంధించి ప్రత్యేక కోర్సులు, శిక్షణ ద్వారానే యాప్ డెవలప్‌మెంట్ నైపుణ్యాలు సొంతమవుతాయి. ముఖ్యంగా యాప్ డెవలప్‌మెంట్ విభాగంలో కెరీర్ ప్రారంభించాలనుకుంటే.. సీ, సీ++, ఆబ్జెక్టివ్ సి వంటి కంప్యూటర్ లాంగ్వేజ్‌ల ప్రోగ్రామింగ్ స్కిల్స్ ఎంతో ముఖ్యం.

✦ ప్రస్తుతం ట్రిపుల్ ఐటీలు, ఐఐటీలు, ఎన్ఐటీలు సహా పలు ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లు యాప్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన కోర్సులను అందిస్తున్నాయి. వీటితోపాటు పలు ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్స్ సైతం యాప్ డెవలప్‌మెంట్‌పై శిక్షణనిస్తున్నాయి. ఉడెమీ, ఎడ్యురేక, ఎడెక్స్ తదితర ఆన్‌లైన్ లెర్నింగ్ పోర్టల్స్‌లో సైతం ఆన్‌లైన్ విధానంలో మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా గూగుల్, ఒరాకిల్ సంస్థలు అందిస్తున్న సర్టిఫికేషన్ కోర్సులు కూడా పూర్తి చేయొచ్చు. వీటిని పూర్తి చేసుకుంటే మరిన్ని అవకాశాలు లభిస్తాయి.

✦ ఈ రంగంలో రాణించేందుకు.. సాంకేతిక నైపుణ్యాలతోపాటు క్రియేటివిటీ, అడాప్టబిలిటీ స్కిల్స్ కూడా ఉండాలి. అప్పుడే వినియోగదారుల అవసరాలు, మార్కెట్‌లో నెలకొన్న డిమాండ్‌కు అనుగుణంగా యాప్స్‌ను డెవలప్ చేసే నైపుణ్యం లభిస్తుంది.

✦ నైపుణ్యాలున్న అభ్యర్థులకు నెలకు రూ.18 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం అందుతోంది. స్వయం ఉపాధి కోణంలోనూ యాప్ డెవలపర్స్‌కు అవకాశాలు విస్తృతం. సొంతంగా యాప్‌ను డెవలప్ చేసే ముందు దానికి సంబంధించి మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం ఎంతో అవసరం. ఫ్రీలాన్సింగ్ విధానంలో పనిచేస్తూ ఆదాయం పొందే అవకాశం ఉంది.

» నేను 2013లో ఆర్గానిక్ కెమిస్ట్రీ పూర్తిచేశాను. కెమిస్ట్రీ విభాగంలో నాకు ఎలాంటి అవకాశాలు లభిస్తాయో చెప్పండి?

–ఆర్ సుదర్శన్

✦ కెమిస్ట్రీ విద్యార్థులకు ప్రస్తుతం జాబ్ మార్కెట్‌లో అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా కెమికల్ లేబొరేటరీస్, క్లినికల్ లేబొరేటరీస్, హెల్త్‌కేర్ ఇండస్ట్రీ, ఫార్మా ఇండస్ట్

సాక్షి స్పోర్ట్స్
శుక్రవారం
6-3-2020

సంయుక్తంగా అగ్రస్థానంలో హారిక

'ఫిడే' మహిళల గ్రాండ్‌ప్రి చెస్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక వరుసగా రెండో విజయం సాధించింది. స్విట్జర్లాండ్‌లోని లుసానేలో గురువారం జరిగిన నాలుగో రౌండ్ గేమ్‌లో హారిక 27 ఎత్తుల్లో నానా జాగ్‌నిద్జే (జార్జియా)పై గెలిచింది. మంగళవారం జరిగిన మూడో రౌండ్‌లో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ జూ వెన్‌జున్‌ను హారిక ఓడించిన సంగతి తెలిసిందే. 12 మంది అగ్రశ్రేణి క్రీడాకారిణులు పాల్గొంటున్న ఈ టోర్నీలో నాలుగో రౌండ్ తర్వాత హారిక మూడు పాయింట్లతో అలెగ్జాండ్రా గోర్యాచికినా (రష్యా)తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉంది.

వర్షం తెచ్చిన విజయం

తొలిసారి టి20 ప్రపంచకప్ ఫైనల్లో భారత మహిళలు

వర్షం కారణంగా ఇంగ్లండ్‌తో సెమీస్ రద్దు

ఒక్క బంతి కూడా సాధ్యం కాని ఆట ● ఆదివారం ఆస్ట్రేలియాతో ఆఖరి సమరం

అద్భుత ప్రదర్శనతో సాధించిన వరుస విజయాలు అసలు సమయంలో అక్కరకు వచ్చాయి. వర్షంతో మైదానంలో అడుగు పెట్టకపోయినా విజయం మన జట్టును వెతుక్కుంటూ వచ్చింది. ఫలితంగా టి20 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు తొలిసారి ఫైనల్లోకి అడుగు పెట్టింది. ఇంగ్లండ్‌తో జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్‌లో వాన కారణంగా ఒక్క బంతి పడకపోయినా... లీగ్ దశలో అజేయంగా నిలిచిన హర్మన్ సేన తుది పోరుకు అర్హత సాధించింది. మెగా టోర్నీలో మనపై ఉన్న ఘనమైన రికార్డును కొనసాగించాలనుకున్న ఇంగ్లండ్‌ను వరుణుడు కరుణించకపోవడంతో నిరాశతో టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇక లక్ష మంది ప్రేక్షకుల సమక్షంలో ఆదివారం ఆతిథ్య ఆస్ట్రేలియాను ఓడించడమే భారత్ అంతిమ లక్ష్యం కానుంది.

సిడ్నీ: టి20 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు ఫైనల్లోకి ప్రవేశించింది. గురువారం ఇక్కడి సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్‌సీజీ)లో ఇంగ్లండ్‌తో జరగాల్సిన తొలి సెమీఫైనల్ మ్యాచ్ భారీ వర్షం కారణంగా పూర్తిగా రద్దయింది. ఊహించినట్లుగానే సిడ్నీ నగరాన్ని వర్షం ముంచెత్తడంతో ఈ మ్యాచ్‌లో అసలు టాస్ వేయడం కూడా సాధ్యం కాలేదు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అప్పటికీ వాన కురుస్తూనే ఉంది. ఆ తర్వాత సుదీర్ఘ సమయం పాటు ఎదురు చూసినా వాన తగ్గే అవకాశం కనిపించలేదు. దాంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. సెమీఫైనల్ మ్యాచ్‌కు ఎలాంటి రిజర్వ్ డే లేదు. వాన వల్ల ఆట సాధ్యం కాని పక్షంలో లీగ్ దశలో అత్యధిక విజయాలు/ పాయింట్లు సాధించిన జట్టు ముందంజ వేస్తుందని టోర్నీ నిబంధనలు చెబుతున్నాయి. గ్రూప్ 'ఎ'లో ఆడిన నాలుగు మ్యాచ్‌లు కూడా గెలిచి అజేయంగా నిలిచిన హర్మన్ సేన మొత్తం 8 పాయింట్లు సాధించింది. గ్రూప్ 'బి'లో మూడు మ్యాచ్‌లు మాత్రమే నెగ్గిన ఇంగ్లండ్ మరో మ్యాచ్‌లో ఓటమి పాలైంది. భారత జట్టు టి20 ప్రపంచకప్‌లో ఫైనల్‌కు అర్హత సాధించడం ఇదే తొలిసారి. గతంలో జరిగిన ఆరు టోర్నీల్లో మూడుసార్లు మన జట్టు సెమీఫైనల్‌కే పరిమితమైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రతిష్టాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో ఆదివారం జరిగే ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాతో భారత్ తలపడుతుంది. లీగ్ దశలో ఎలాంటి ఉదాసీనతకు తావు లేకుండా ప్రతీ మ్యాచ్‌లో విజయంపై దృష్టి పెట్టడం భారత్‌కు కలిసొచ్చింది. ఈ క్రమంలో శ్రీలంక, బంగ్లాదేశ్‌లతో పాటు పటిష్టమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లను కూడా ఓడించి మన జట్టు తమ సత్తాను ప్రదర్శించింది.

అప్పుడు బౌండరీలు... ఇప్పుడు లీగ్ పాయింట్లు!

మెగా టోర్నీలలో ఐసీసీ నిర్వహణా వైఫల్యం

International Cricket Council

గత ఏడాది పురుషుల వన్డే ప్రపంచకప్‌ను ఇంగ్లండ్ జట్టు 'బౌండరీ కౌంట్' ద్వారా గెలుచుకున్నప్పుడు న్యూజిలాండ్ జట్టు గుండె బద్దలైంది. ఇదేం నిబంధన అంటూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)పై క్రికెట్ ప్రపంచం ధ్వజమెత్తింది. అయితే నిబంధనల ప్రకారమే గెలిచాం కాబట్టి మమ్మల్ని తప్పు పట్టవద్దంటూ ఇంగ్లండ్ పదే పదే చెప్పుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఐసీసీ పెట్టిన 'నో రిజర్వ్ డే' నిబంధన అదే ఇంగ్లండ్ మహిళల జట్టు కొంప ముంచింది. టి20 ప్రపంచకప్‌లోనే కాకుండా ఓవరాల్‌గా కూడా భారత్‌పై ఉన్న ఘనమైన రికార్డు, తాజా ఫామ్‌ను బట్టి ఈ మ్యాచ్‌లో గెలవగలమని భావించిన ఇంగ్లండ్‌కు నిరాశ తప్పలేదు. ఈ నిష్క్రమణ అనంతరం టీమ్ కెప్టెన్ హెథర్ నైట్‌తో సహా మాజీ క్రికెటర్లు మైకేల్ వాన్, స్టువర్ట్ బ్రాడ్‌లు రిజర్వ్ డే లేకపోవడాన్ని ప్రశ్నిస్తున్నారు. రెండు సందర్భాల్లోనూ ఐసీసీ పనితీరుపైనే సందేహాలు రేకెత్తాయి. మన వన్డే కెప్టెన్ మిథాలీ రాజ్ చెప్పినట్లు సగటు భారత అభిమానిగా భారత్ ఫైనల్ చేరడం సంతోషం కలిగిస్తున్నా... ఇలా ఆడకుండా ముందుకు వెళ్లడం మాత్రం నిరాశ పర్చే అంశం. అసలు టి20 ప్రపంచ కప్ అంటే తక్కువ వ్యవధిలో ముగిసిపోవాలి కాబట్టి రెండు సెమీస్‌లకు రిజర్వ్ డే అంటే కష్టం అంటూ ఐసీసీ ఇచ్చిన వివరణే హాస్యాస్పదం. ప్రపంచకప్‌లాంటి టోర్నీ రెండు రోజులు పెరిగినా ఎవరికీ అభ్యంతరం ఉండదు. అయితే టోర్నీకి ముందు నిబంధనల గురించి కెప్టెన్ అంగీకారం తీసుకునే విషయంలోనే అసలు సమస్య ఉంది. మనం ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకునే టప్పుడో, ఏదైనా వెబ్‌సైట్‌లు వీక్షించేందుకు ప్రయత్నించినప్పుడు పైనుంచి కింది వరకు సుదీర్ఘ నిబంధనలు ఉంటే అవేవీ చదవకుండా చివర్లో 'ఐ అగ్రీ' అంటూ ఓకే చేయడం అందరికీ అనుభవమే! వరల్డ్ కప్ విషయంలోనూ అలాగే జరిగినట్లు అనిపించింది. వివరాలు ఏమీ తెలియకుండా, ప్రశ్నలు అడగకుండా కెప్టెన్లు సంతకం చేసేశారు. ఇప్పుడు రిజర్వ్ డే గురించి అడిగితే ఇది చూపించి నిబంధనల్లో లేదని, అందరూ అంగీకరించారని చెబుతూ ఐసీసీ తప్పించుకుంది. మరో మాజీ క్రికెటర్ ఇయాన్ బిషప్ మాత్రం ఇది అందరికీ ఒక పాఠం కావాలంటూ సూచన చేశాడు. 'ఇకపై ఏదైనా టోర్నీ ప్రారంభానికి ముందు నిబంధనలు పూర్తిగా చదువుకోవాలని ఆటగాళ్లు, క్రికెట్ బోర్డులకు తెలియాలి. అయితే నిజాయితీగా చెప్పాలంటే అదృష్టాన్ని నమ్ముకోకుండా మెగా టోర్నీలో మీ రాతను మీరే రాసుకోమని కూడా ఇది నేర్పించింది. నాకౌట్ మ్యాచ్‌లకే కాదు... టోర్నీ ఆరంభంలోనూ బాగా ఆడాల్సిన అవసరం ఉందని అర్థమైంది. ఇది చూపించి ముందంజ వేసిన భారత్‌కు అభినందనలు' అని బిషప్ వ్యాఖ్యానించాడు. వర్షం వెంటాడినా సరే... అదృష్టవశాత్తూ కుదించిన మ్యాచ్‌తోనైనా సరే ఆతిథ్య ఆస్ట్రేలియా ఫైనల్ చేరింది. ఆ మ్యాచ్ కూడా రద్దయి ఉంటే ఇంగ్లండ్‌లాగే ఆసీస్ కూడా నిష్క్రమించాల్సి వచ్చేది.

"వేరే జట్ల సంగతి తెలీదుకానీ మాకైతే వర్షం నిబంధనలపై అవగాహన ఉంది. ఏదైనా కారణంగా సెమీస్ జరగకపోతే లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఫైనల్ వెళుతుందని తెలుసు. అందుకే ఆరంభం నుంచి కూడా ప్రతీ మ్యాచ్‌లో గెలవాలనే లక్ష్యంతోనే బరిలోకి దిగాం. మేం ఫైనల్ చేరడంలో జట్టు సభ్యులందరి పాత్ర ఉంది. సెమీస్ మ్యాచ్ జరగకపోవడం దురదృష్టకరం. అయితే నిబంధనలు అలాగే ఉన్నాయి. మేమేమీ చేయలేం. మున్ముందు రిజర్వ్ డే ఉంచాలనే ఆలోచన మంచిదే. 'తొలిసారి ఫైనల్' అనే అనుభూతి గొప్పగా ఉంది. మా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాం. సెమీస్ చూసేందుకు అమ్మా, నాన్న రావడం నా ఆనందాన్ని రెట్టింపు చేసింది. వారు నేను అంతర్జాతీయ క్రికెట్ ఆడగా ఎప్పుడూ చూడలేదు. వారు ఇప్పుడు ఫైనల్ మ్యాచ్‌కు హాజరవుతారు. నా తల్లిదండ్రులే కాదు భారత్‌లో ఎంతో మంది మా విజయాన్ని కోరుకుంటున్నారు. మేం గెలిస్తే అది నిజంగా గొప్ప ఘనత అవుతుంది.

–హర్మన్‌ప్రీత్ కౌర్, భారత కెప్టెన్

(ఫైనల్ జరిగే మార్చి 8 హర్మన్ 31వ పుట్టిన రోజు కూడా)

"హర్మన్ దగ్గర భవిష్యత్తు గురించి చెప్పే మాయా అద్దం ఏదైనా ఉందేమో నాకు తెలీదు. వచ్చే టోర్నమెంట్‌కు ముందు ఆమె దగ్గర నేను తీసుకుంటా. ఎవరూ సెమీస్‌లో వర్షం పడుతుందని ఊహించరు. అలాంటి అరుదైన సందర్భం కోసం ఎవరూ ప్రణాళికలు రూపొందించుకోరు. రిజర్వ్ డే గురించి అసలు చర్చ జరగనే లేదు. ముందుగా సెమీస్‌కు అర్హత సాధించాలని, అక్కడ గెలిచి ఫైనల్ చేరాలని మాత్రమే అనుకున్నాం. ప్రతీ మ్యాచ్ గెలవాలని ఎవరైనా ప్రయత్నిస్తారు. ఈ తరహాలో నిష్క్రమించడం, వరల్డ్ కప్ ముగించడం అసహనం కలిగిస్తోంది. దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి మాకు నష్టం కలిగించింది. గత మూడు మ్యాచ్‌లలో బాగా ఆడాక సెమీస్ కోసం ఉత్సాహంగా ఎదురు చూశాం. చివరకు ఇలా జరిగింది.

– హెథర్ నైట్, ఇంగ్లండ్ కెప్టెన్

క్వార్టర్ ఫైనల్లో మనీశ్, ఆశిష్, సచిన్

అమ్మాన్ (జోర్డాన్): టోక్యో ఒలింపిక్స్ ఆసియా క్వాలిఫయింగ్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో గురువారం బరిలోకి దిగిన ముగ్గురు భారత బాక్సర్లు అదరగొట్టారు. మనీశ్ కౌశిక్ (63 కేజీలు), ఆశిష్ కుమార్ (75 కేజీలు), సచిన్ కుమార్ (81 కేజీలు) క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లి టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించేందుకు విజయం దూరంలో నిలిచారు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో మనీశ్ 5-0తో చు ఎన్ లాయ్ (చైనీస్ తైపీ)పై, ఆశిష్ 5-0తో ఒమర్‌బెక్ బెక్‌జిగిట్ యులు (కిర్గిస్తాన్)పై నెగ్గగా... డీ ఇవోపో (సమోవా)ను సచిన్ ఓడించాడు.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
లేఖ సంఖ్య: 476/2019/డి2 స్వల్పకాలిక టెండరు ప్రకటన తేది: 04.03.2020
కామారెడ్డి జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీ నర్సరీలకు 50% ప్యూర్డ్ వర్జిన్ యు.వి.ఫిల్టరింగ్ కలిగిన (గ్రీన్ షెడ్ నెట్) 150.00 స్క్వేర్ మీటర్ పొడవు, 3.00 మీటర్ల వెడల్పు కలిగి 150.00 స్క్వేర్ మీటర్లు కలిగిన బ్లాక్/రోల్ సరఫరా చేయుటకు అర్హత కలిగిన డీలర్ల నుండి సీల్ టెండర్లు కోరడమైనది. టెండర్ షెడ్యూలుకై రూ॥లు 1000/- డి.డి. రూపములో "డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, కామారెడ్డి" గారి పేరున చెల్లించాలి ఈ క్రింది కనబర్చిన కార్యాలయము నుండి తేది: 10.03.2020 నుండి 16.03.2020 మధ్యాహ్నం 1.00 గం॥ వరకు. కార్యాలయ వేళల్లో టెండర్లు పొందగలరు. టెండర్లు తేది: 16.03.2020 మ॥ 2.00 గం॥ల వరకు స్వీకరించబడును. టెండర్లు తేది: 16.03.2020 రోజున మ॥ 3.00 గం॥లకు అడిషనల్ కలెక్టర్ (జాయింట్ కలెక్టర్), కామారెడ్డి గారి కార్యాలయములో టెండర్ల సమక్షంలో తెరువబడును. పూర్తి వివరములకు జిల్లా అటవీ శాఖాధికారి, కామారెడ్డి గారి కార్యాలయములో సంప్రదించగలరు. ఫోన్: 08468-222660.
సం/- (శ్రీమతి జె.వసంత)
జిల్లా అటవీ శాఖాధికారి, కామారెడ్డి.
DIPR Ro.No.2599-DP/CL/Advt/1/2019-20, Dt: 05.03.2020

ఆసీస్ ఆరోసారి...

● ప్రపంచ కప్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్
● సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 5 పరుగులతో విజయం

సిడ్నీ: ప్రపంచకప్‌లలో దురదృష్టాన్ని పక్కన పెట్టుకొని పరుగెత్తే దక్షిణాఫ్రికాకు మరోసారి అలాంటి అనుభవమే ఎదురైంది. టి20 మహిళల ప్రపంచకప్ లీగ్ దశలో అజేయంగా నిలిచిన ఆ జట్టు... సెమీస్‌లో స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు సన్నద్ధమైన తరుణంలో వర్షం వెంటాడింది. ఫలితంగా ఓవర్లు తగ్గి ఒక్కసారిగా లక్ష్యం మారిపోయింది. ఒత్తిడికి లోనైన సఫారీ టీమ్ చివరకు ఓటమిని ఆహ్వానించింది. ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియాతో గురువారం జరిగిన సెమీఫైనల్లో 5 పరుగుల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో) ఓడి నిష్క్రమించింది. ఆసీస్ వరుసగా ఆరోసారి ప్రపంచకప్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. ఇప్పటివరకు వన్డే, టి20 ప్రపంచకప్‌లు అన్నీ కలిపి దక్షిణాఫ్రికా పురుషులు, మహిళలు జట్లు ఒక్కసారి కూడా సెమీఫైనల్ దశను దాటలేకపోయాయి. సిడ్నీలో భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి సెమీస్ రద్దయిన తర్వాత వర్షం తెరిపినివ్వడంతో నిర్ణీత సమయానికి రెండో సెమీస్ ప్రారంభమైంది. ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 134 పరుగులు చేసింది. కెప్టెన్, 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మెగ్ లానింగ్ (49 బంతుల్లో 49 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడింది. అనంతరం విరామం సమయంలో మళ్లీ వాన రావడంతో దక్షిణాఫ్రికా లక్ష్యాన్ని 13 ఓవర్లలో 98 పరుగులుగా నిర్దేశించారు. ఐదు ఓవర్లలోపే ఆ జట్టు 3 కీలక వికెట్లు కోల్పోయింది. లారా వోల్వార్ట్ (27 బంతుల్లో 41 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) చివరి వరకు పోరాడినా లాభం లేకపోయింది.

ICAR - NAARM & UoH, హైదరాబాద్
దిగువ తెలిపిన వాటి కోసం అడ్మిషన్స్ ప్రకటిస్తోంది
పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఇన్ అగ్రికల్చర్ (PGD-TMA) - 2020
(ఒక సంవత్సరం డిస్టెన్స్ లర్నింగ్ ప్రోగ్రామ్)
పూర్తిచేసిన దరఖాస్తులు స్వీకరించుటకు పొడిగించబడిన ఆఖరి తేది: 15 మార్చి, 2020
తదుపరి వివరాలకు https://www.naarm.org.in కు లాగాన్ అవండి.
సంప్రదించవలసిన నంబర్లు: 040-24581271/24581308/341, ఇ-మెయిల్: tma2020@naarm.org.in
JD (Admn) & రిజిస్ట్రార్

INDIAN INSTITUTE OF SCIENCE EDUCATION AND RESEARCH, TIRUPATI
(An Autonomous Institution under Ministry of HRD., Govt. of India)
Karakambadi Road, Tirupati - 517 507
RECRUITMENT FOR VARIOUS NON-TEACHING POSITIONS
IISER Tirupati invites online applications from Indian nationals having excellent academic record and relevant work experience for various Non-teaching positions.
For detailed advertisement, please visit www.iisertirupati.ac.in and click on the link "Opportunities-Technical/Administration".
The last date for submission of online applications is April 22, 2020.
Advt. No.08/2020/IISER-T/Rect./05.03.2020 Sd/- Registrar

భారత్ ముందుకెళ్లేనా?

నేటి నుంచి క్రొయేషియాతో డేవిస్ కప్ క్వాలిఫయర్స్ మ్యాచ్

జాగ్రెబ్ (క్రొయేషియా): డేవిస్ కప్ ఫైనల్స్ టోర్నమెంట్ బెర్త్‌పై కన్నేసిన భారత పురుషుల టెన్నిస్ జట్టుకు నేటి నుంచి కఠిన సవాల్ ఎదురుకానుంది. డేవిస్ కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా రెండు రోజుల పాటు సాగే ఈ పోరులో భారత్... 2014 యూఎస్ ఓపెన్ విజేత మారిన్ సిలిచ్‌తో కూడిన క్రొయేషియాను ఎదుర్కోనుంది. అయితే మారిన్ సిలిచ్ మినహా మిగతా క్రొయేషియా ఆటగాళ్లు చెప్పుకోదగ్గ స్థాయి ప్లేయర్లు కాకపోవడం భారత్‌కు కలిసొచ్చే అంశం. సుమీత్ నాగల్, ప్రజ్నేశ్ గుణేశ్వరన్, లియాండర్ పేస్, రోహన్ బొపన్న, రామ్‌కుమార్ రామనాథన్‌లతో కూడిన భారత్ ఈ మ్యాచ్‌లో అండర్ డాగ్స్‌గా బరిలో దిగనుంది. తన కెరీర్‌లో చివరి డేవిస్ కప్ సీజన్ ఆడుతున్న లియాండర్ పేస్ ఘనమైన ముగింపు పలకాలనే పట్టుదలతో ఉన్నాడు. రెండు సింగిల్స్... డబుల్స్... రెండు రివర్స్ సింగిల్స్ పద్ధతిన జరిగే ఈ పోరులో మూడు మ్యాచ్‌లను గెలిచిన జట్టు మాడ్రిడ్ వేదికగా నవంబర్‌లో జరిగే డేవిస్ కప్ ఫైనల్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధిస్తుంది. శుక్రవారం జరిగే రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లో ప్రజ్నేశ్ గుణేశ్వరన్, రామ్‌కుమార్ రామనాథన్‌లు బరిలో దిగనున్నారు. భారత నంబర్‌వన్ సుమీత్ నాగల్‌కు అవకాశం ఇవ్వకపోవడం గమనార్హం. తొలి మ్యాచ్‌లో బోర్నా గోజోతో ప్రజ్నేశ్; రెండో మ్యాచ్‌లో ప్రపంచ 37వ ర్యాంకర్ మారిన్ సిలిచ్‌తో రామ్‌కుమార్ తలపడతారు. శనివారం జరిగే డబుల్స్ మ్యాచ్‌లో మ్యాట్ పావిచ్-స్కుగోర్‌లతో లియాండర్ పేస్-రోహన్ బోపన్న... నాలుగో మ్యాచ్‌లో సిలిచ్‌తో ప్రజ్నేశ్; ఐదో మ్యాచ్‌లో గోజోతో రామ్‌కుమార్ ఆడతారు. చివరిసారిగా ఈ రెండు జట్లు 1995లో న్యూఢిల్లీ వేదికగా తలపడగా... అందులో భారత్ 3-2తో గెలుపొందింది.

ఒక్కో దేశం నుంచి ఇద్దరు...

ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో పతాకధారులుగా పురుష, మహిళా క్రీడాకారులకు అవకాశం

లుసానే: టోక్యో ఒలింపిక్స్‌లో కొత్త సాంప్రదాయానికి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) తెర తీస్తోంది. మెగా ఈవెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పతాకధారులుగా (ఫ్లాగ్ బేరర్లు) ఇకపై ఒక దేశం నుంచి ఇద్దరిని అనుమతిస్తున్నట్లు ఐఓసీ ప్రకటించింది. 'ఒక పురుష అథ్లెట్, ఒక మహిళా అథ్లెట్‌ను ఆయా దేశాలు తమ ఫ్లాగ్ బేరర్లుగా నామినేట్ చేయవచ్చు. ఇందు కోసం నిబంధనలు మార్చాం. అన్ని దేశాలు దీని ప్రకారం ఫ్లాగ్ బేరర్లను ఎంపిక చేస్తే బాగుంటుంది' అని ఐఓసీ వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ఒలింపిక్స్‌తో పోలిస్తే 2020 ఒలింపిక్స్‌లో మహిళా సమానత్వానికి అమిత ప్రాధాన్యతనిస్తున్నామని, ఇందులో పాల్గొనే అథ్లెట్లలో 48.8 శాతం మహిళలే ఉండటం దీనికి రుజువని కూడా ఐఓసీ పేర్కొంది. తొలిసారిగా ఒలింపిక్స్‌లో పాల్గొనే ప్రతీ దేశం నుంచి కనీసం ఒక పురుష, ఒక మహిళా అథ్లెట్ ఉండేలా చర్యలు తీసుకున్నామని కూడా స్పష్టం చేసింది. జూలై 24 నుంచి ఆగస్టు 9 వరకు టోక్యోలో ఒలింపిక్స్ జరగనున్నాయి.

OSMANIA UNIVERSITY, HYDERABAD
NOTIFICATION
TSLAWCET/TSPGLCET-2020
(Conducted under the aegis of TSCHE, Government of Telangana State, Hyderabad)
TS Law Common Entrance Test (TSLAWCET-2020) for admission into 3/5 years L.L.B. courses and TS PG Law Common Entrance Test (TSPGLCET-2020) for admission into 2-years L.L.M. courses offered by State Universities in Telangana including their affiliated colleges for the academic year 2020-21 will be conducted by Osmania University, Hyderabad, Telangana State. Eligible candidates shall apply only through online mode from 06.03.2020 to 06.04.2020 (without late fee), and may log onto https://lawcet.tsche.ac.in for detailed information.

Test	Date and Time	Registration Fee
TS LAWCET - 2020	27.05.2020 (11.00 AM -12.30 PM)	Rs.800/- (Rs.500/- for SC/ST & PH)
TS PGLAWCET - 2020	27.05.2020 (11.00 AM - 12.30 PM)	Rs.1000/- (Rs.800/- for SC/ST & PH)

The Registration fee may be paid at TS/AP Online Centres in Telangana State and Andhra Pradesh and also through payment gateway mentioned in Application.
Date: 02.03.2020 Convener
Place: Hyderabad TSLAWCET/TSPGLCET-2020
DIPR RO No: 800-PP/CL/ADVT/1/2019-20, Dt. 05.03.2020

భారత్‌కు రెండో గెలుపు

దుబాయ్: ఫెడ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్‌కు రెండో విజయం లభించింది. దక్షిణ కొరియాతో గురవారం జరిగిన మూడో లీగ్ మ్యాచ్‌లో భారత్ 2-1తో గెలిచింది. తొలి మ్యాచ్‌లో రుతుజా భోసలే 7-5, 6-4తో జాంగ్ సు జియోంగ్‌ను ఓడించింది. రెండో మ్యాచ్‌లో భారత నంబర్‌వన్ అంకిత రైనా 4-6, 0-6తో నా లే హాన్ చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. దాంతో స్కోరు 1-1తో సమమైంది. నిర్ణాయక మూడో మ్యాచ్‌లో సానియా మీర్జా-అంకిత రైనా జంట 6-4, 6-4తో నా లే హాన్-నా రి కిమ్ జోడీపై గెలిచి భారత్ విజయాన్ని ఖాయం చేసింది.

APPGECET-2020
Conducted on behalf of APSCHE by
ANDHRA UNIVERSITY, VISAKHAPATNAM-530003
NOTIFICATION
Applications are invited for A.P. Post Graduate Engineering Common Entrance Test (APPGECET-2020) for admission into M.Tech/M.Pharmacy/Pharma.D (PB) courses for the academic year 2020-2021. Eligible candidates can submit their applications through online mode only by paying the application fee of Rs.1000/- (for OC/BC candidates) or Rs.500/- (for SC/ST candidates). The detailed information regarding APPGECET-2020 is available on the website: https://sche.ap.gov.in/pgecet. A separate notification will be issued for GATE / GPAT qualified candidates.

Commencement of online submission of Applications	09-03-2020
Last date for submission of applications online without late fee	09-04-2020
Dates of Entrance Tests	Time of Tests
02.05.2020 to 04.05.2020	10.00 AM to 12.00 Noon & 02.00 PM to 04.00 PM

Last date for filling online application with late fee of Rs.5000/- is 18.04.2020.
Place : Visakhapatnam CONVENER
Date : 05-03-2020 AP PGECET - 2020

ఈ పదవి ఓ గౌరవం: చీఫ్ సెలక్టర్ సునీల్ జోషి

న్యూఢిల్లీ: భారత క్రికెట్‌కు మరోసారి సేవ చేయడానికి బీసీసీఐ చీఫ్ సెలక్టర్ రూపంలో అవకాశం లభించిందని... దీనిని తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని చీఫ్ సెలక్టర్ సునీల్ జోషి వ్యాఖ్యానించారు. 49 ఏళ్ల జోషిని చీఫ్ సెలక్టర్‌గా నియమిస్తూ బీసీసీఐ క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) బుధవారం నిర్ణయం తీసుకుంది. 'మన దేశానికి మరోసారి సేవ చేయడానికి దక్కిన గౌరవంగా, హక్కుగా ఈ పదవిని నేను భావిస్తున్నాను. నన్ను బీసీసీఐ చీఫ్ సెలక్టర్‌గా ఎంపిక చేసిన సీఏసీ ప్యానల్ సభ్యులైన మదన్ లాల్, ఆర్పీ సింగ్, సులక్షణా నాయక్‌లకు కృతజ్ఞతలు' అని ఆయన అన్నారు. కర్ణాటకకు చెందిన జోషి 1996-2001 మధ్య సాగిన తన కెరీర్‌లో 15 టెస్టులు, 69 వన్డేలు ఆడాడు. అనంతరం హైదరాబాద్, యూపీ, జమ్మూ కశ్మీర్ జట్లకు కోచ్‌గా... 2017 నుంచి 2019 ప్రపంచ కప్ వరకు బంగ్లాదేశ్ జట్టుకు... 2019 జులై నుంచి కొన్ని నెలలపాటు అమెరికా జట్టుకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా తన సేవలను అందించారు.

అనుబంధం - I
తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక శాఖ
40 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ స్టాక్ (సెక్యూరిటీస్) 2060 వేలం

మొత్తం	:	రూ. 565.00 కోట్లు
జారీ ధర	:	ప్రతి రూ. 10,000.00 లకు రూ. 10,000.00
కరెన్సీ	:	40 సంవత్సరాలు
రుణ దరఖాస్తు స్వీకరణ వ్యవధి	:	మొత్తం అందిన వెంటనే నోటీసు లేకుండా 09.03.2020న వ్యాపార వేళల తరువాత తక్షణమే ముగుస్తుంది.

పైన తెలిపిన రుణానికి తెలంగాణ ప్రభుత్వం సబ్‌స్క్రిప్షన్లను అభ్యర్థిస్తోంది. పూర్తి వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ మరియు ముంబై నుండి ప్రభుత్వ వ్యాపార వేళలలో పొందవచ్చును.
కె.రామకృష్ణ రావు
ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ, ఆర్థిక శాఖ
DIPR RO No.2591-DP/CL/Advt/1/2019-20, Dt: 05.03.2020

సాక్షి బిజినెస్
శుక్రవారం
6-3-2020
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
61	18
38,471	11,269

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)

నాస్‌డాక్	8,759	259
డోజోన్స్	26,164	925
ఎఫ్‌టీఎస్‌ఈ 100	6,705	110
డాక్స్	11,945	183
షాంఘై	3,072	60
నికాయ్	21,329	229

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎన్‌డీవీ	72.06	74.25
£	బ్రిటన్ పౌండ్	ఎన్‌డీవీ	92.89	96.12
€	యూరో	ఎన్‌డీవీ	80.33	83.27
¥	జపాన్ ఎన్ (100)	ఎన్‌డీవీ	67.17	69.69
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎన్‌డీవీ	47.59	49.78
S$	సింగపూర్ డాలర్	ఎన్‌డీవీ	52.10	53.86
SAR	సౌదీ రియాల్	ఫామస్‌కుక్	18.84	20.16
UAE D	యూఏఈ దిర్హామ్	ఫామస్‌కుక్	19.56	20.59
¥	చైనా యువాన్	ఫామస్‌కుక్	9.53	11.06

ఆర్‌బీఐ గుప్పిట్లో 'యస్'!

విత్‌డ్రాయల్స్‌పై పరిమితులు • ఏప్రిల్ 3 దాకా మారటోరియం
అప్పటిదాకా రూ. 50వేల విత్‌డ్రాయల్‌కే అనుమతి
బ్యాంక్ బోర్డు రద్దు • అడ్మినిస్ట్రేటర్ నియామకం

న్యూఢిల్లీ: కార్పొరేట్ గవర్నెన్స్ లోపాలు, మొండిబాకీల భారం, నిధుల కొరత కష్టాలతో సతమతమవుతున్న ప్రైవేట్ రంగ యస్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంక్ కొరడా ఝుళిపించింది. బ్యాంక్ బోర్డును రద్దు చేయడంతో పాటు ఖాతాదారులకు షాక్‌నిచ్చేలా విత్‌డ్రాయల్స్‌పై పరిమితులు విధించింది. ఖాతాదారులకు రూ. 50,000కు మించి చెల్లింపులు జరపకుండా 30 రోజుల మారటోరియం విధిస్తూ ఆర్‌బీఐ గురువారం ఆదేశాలు జారీ చేసింది. మార్చి 5 నుంచి అమల్లోకి వచ్చిన మారటోరియం ఏప్రిల్ 3 దాకా కొనసాగుతుంది. వైద్యం, ఉన్నత విద్య, వివాహం వంటి అత్యవసర సందర్భాల్లో మాత్రమే రూ. 50,000కు మించి విత్‌డ్రా చేసుకోవడానికి వీలుంటుంది. అటు యస్ బ్యాంకు ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిన నేపథ్యంలో బోర్డును కూడా రద్దు చేసిన ఆర్‌బీఐ.. ప్రభుత్వ రంగ ఎస్‌బీఐ మాజీ సీఎఫ్‌వో ప్రశాంత్ కుమార్‌ను అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. భారీ స్కామ్‌తో కుదేలైన పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోఆపరేటివ్ (పీఎంసీ) బ్యాంకుపైనా ఆర్‌బీఐ కొన్నాళ్ల క్రితం ఇలాంటి ఆంక్షలే విధించింది. అది జరిగిన 6 నెలల వ్యవధిలోనే యస్ బ్యాంక్‌పైనా రిజర్వ్ బ్యాంక్ అటువంటి చర్యలే తీసుకోవడం గమనార్హం.

ఆందోళన వద్దు .. డిపాజిట్లు భద్రమే..

మొండిబాకీల భారం, డిపాజిట్ల విత్‌డ్రాయల్స్, రేటింగ్ డౌన్‌గ్రేడ్స్ వంటి పలు ప్రతికూల అంశాలతో బ్యాంకు పరిస్థితి నానాటికి దిగజారిందని ఆర్‌బీఐ పేర్కొంది. 'పరిస్థితి చక్కదిద్దుకోవడానికి, విశ్వసనీయమైన పునరుద్ధరణ ప్రణాళికతో నిధులు సమీకరించుకోవడానికి యస్ బ్యాంక్ మేనేజ్‌మెంట్‌కు తగినన్ని అవకాశాలు ఇచ్చాం. కానీ ప్రణాళికలు అమలు చేయడంలో అది విఫలమైంది. ఈ పరిణామాలన్నీ చూసిన తర్వాత.. ఖాతాదారుల ప్రయోజనాల పరిరక్షణ కోసం యస్ బ్యాంకుపై మారటోరియం విధించాలంటూ ప్రభుత్వానికి సూచించడం మినహా మరో మార్గాంతరం లేదని భావించాం. తదనుగుణంగానే కేంద్రం నిర్ణయం తీసుకుంది' అని ఆర్‌బీఐ పేర్కొంది. ఖాతాదారులు ఆందోళన చెందనక్కర్లేదన్న ఆర్‌బీఐ.. డిపాజిట్లు భద్రంగానే ఉంటాయని, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడతామని భరోసానిచ్చింది. బ్యాంకింగ్ రంగ నియంత్రణ చట్ట నిబంధనల ప్రకారం యస్ బ్యాంక్ పునరుద్ధరణ లేదా మరో బ్యాంకులో విలీనం చేయడానికి సంబంధించి త్వరలోనే తగు ప్రణాళికను రూపొందిస్తామని ఆర్‌బీఐ పేర్కొంది. డిపాజిటర్లు సుదీర్ఘకాలం ఇబ్బందులు పడకుండా మారటోరియం ముగిసేలోగానే దీన్ని అమలు చేస్తామని తెలిపింది.

'యస్' నుంచి 'నో' వరకూ...!

క్యూ4 ఆర్థిక ఫలితాలు వెల్లడి. రూ.1,507 కోట్ల నికర నష్టాలు

- **ఏప్రిల్ 29, 2019:** యస్ బ్యాంక్ రేటింగ్‌ను డౌన్‌గ్రేడ్ చేసిన మాక్వైరీ బ్రోకరేజ్ సంస్థ.
- **ఏప్రిల్ 30, 2019:** క్యూ4 ఫలితాల ప్రభావంతో 30% పతనమైన షేర్
- **మే 9, 2019:** యస్ బ్యాంక్ లాంగ్ టర్మ్ రేటింగ్‌ను ప్రధాన రేటింగ్ ఏజెన్సీలైన ఇండియా రేటింగ్స్, ఇక్రాలు డౌన్ గ్రేడ్ చేశాయి.
- **మే 15, 2019:** యస్ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డ్‌లో అదనపు డైరెక్టర్‌గా ఆర్‌బీఐ మాజీ డిప్యూటీ గవర్నర్ ఆర్. గాంధీ నియామకం
- **జూలై 18, 2019:** రాణా కపూర్ తన పూర్తి వాటా షేర్లను తనఖా పెట్టారన్న వార్తలు వచ్చాయి. భారీగా పతనమైన బ్యాంక్ షేర్
- **ఆగస్టు 10, 2019:** సీఎఫ్‌ఓగా అనురాగ్ అద్లాఖ నియామకం
- **సెప్టెంబర్ 21, 2019:** యస్ బ్యాంక్‌లో 2.75 శాతం వాటా విక్రయించిన రాణా కపూర్. 6.89 శాతానికి తగ్గిన వాటా
- **అక్టోబర్ 3, 2019:** యస్ బ్యాంక్ గ్రూప్ ప్రెసిడెంట్ రజత్ మోంగా రాజీనామా
- **నవంబర్ 1, 2019:** ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ క్వార్టర్‌లో రూ.600 కోట్ల నష్టాలు
- **డిసెంబర్ 6, 2019:** యస్ బ్యాంక్‌కు నెగిటివ్ అవుట్ లుక్ ఇచ్చిన రేటింగ్ ఏజెన్సీ మూడీస్. 9 శాతానికి పైగా పతనమైన షేర్ ధర
- **డిసెంబర్ 17, 2019:** కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో యస్ బ్యాంక్ విలీనం కానున్నదని వినిపించిన వార్తలు
- **జనవరి 10, 2020:** కార్పొరేట్ గవర్నెన్స్ సరిగ్గా లేదంటూ రాజీనామా చేసిన బోర్డ్ మెంటర్ ఉత్తమ్ ప్రకాశ్ రాజీనామా
- **జనవరి 13, 2020:** ఇన్‌సైడర్ ట్రేడింగ్ చోటు చేసుకుందని, ఈ విషయమై సెబీ దర్యాప్తు చేయాలని లేఖ రాసిన ఉత్తమ్ ప్రకాశ్ అగర్వాల్. 6 శాతం పతనమైన షేర్ ధర
- **మార్చి 5, 2020:** ఎస్‌బీఐ నేతృత్వంలోని కన్సార్షియమ్... యస్ బ్యాంక్‌లో వాటా కొనుగోలు చేయాలన్న ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపిందని వార్తలు. 26 శాతం లాభంతో రూ.36.85కు ఎగసిన షేర్.

- **జూన్ 12, 2018:** యస్ బ్యాంక్ ఎమ్‌డీ, సీఈఓగా మూడేళ్లపాటు రాణా కపూర్ పునర్నియామకానికి వాటాదారుల ఆమోదం
- **సెప్టెంబర్ 19, 2018:** రాణా కపూర్ పదవీ కాలాన్ని జనవరి 31,2019 వరకే తగ్గించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- **సెప్టెంబర్ 21, 2018:** యస్ బ్యాంక్ షేర్ ఒకే రోజు 30 శాతం పతనం, రూ.21,951 కోట్ల మార్కెట్ క్యాప్ ఆవిరి
- **సెప్టెంబర్ 28, 2018:** ప్రమోటర్ షేర్లను విక్రయించబోనని, కూతుళ్లకు ఇచ్చేస్తానని రాణా కపూర్ ప్రకటన. యస్ బ్యాంక్ డెట్ ఇన్‌స్ట్రుమెంట్స్‌కు క్రెడిట్ వాచ్ రేటింగ్‌ను ఇస్తున్నామని కేర్ రేటింగ్స్ వెల్లడి
- **అక్టోబర్ 17, 2018:** రాణా కపూర్‌కు మరింత గడువును ఇవ్వడానికి నిరాకరించిన ఆర్‌బీఐ. 2019, ఫిబ్రవరి 1 కల్లా కొత్త సీఈఓను నియమించుకోవాలని ఆదేశం
- **అక్టోబర్ 25, 2018:** గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి. మార్కెటు మార్కెట్ నష్టాలు రెట్టింపు కావడం, మొండి బకాయిలకు కేటాయింపులు అధికంగా ఉండటంతో ఫలితాలు అంచనాలను అందుకోలేకపోయాయి. రుణ నాణ్యత భారీగా క్షీణించింది.
- **నవంబర్ 14, 2018:** చైర్మన్ పదవికి అశోక్ చావ్లా రాజీనామా. ఇండిపెండెంట్ డైరెక్టర్ పదవి నుంచి వైదొలగిన వసంత్ గుజరాతీ
- **నవంబర్ 19, 2018:** మరో ఇండిపెండెంట్ డైరెక్టర్ రెంటాల చంద్రశేఖర్ రాజీనామా
- **నవంబర్ 27, 2018:** యస్ బ్యాంక్ రేటింగ్‌ను డౌన్ గ్రేడ్‌చేసిన మూడీస్ సంస్థ.
- **మార్చి 1, 2019:** యస్ బ్యాంక్ ఎమ్‌డీ, సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన రవనీత్ గిల్. 3 శాతం ఎగసిన షేర్ ధర
- **మార్చి 5, 2019:** స్విఫ్ట్ కార్యకలాపాల విషయంలో నిబంధనలు పాటించనందుకు రూ. 1 కోటి జరిమానా విధించిన ఆర్‌బీఐ
- **ఏప్రిల్ 26, 2019:** గత ఆర్థిక సంవత్సరం

ఓ మై గాడ్... వెంకన్నే రక్షించాడు!

కొన్ని నెలల కిందటే రూ.1300 కోట్ల డిపాజిట్ల ఉపసంహరణ

సాక్షి, అమరావతి: టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ముందు చూపుతో తీసుకున్న నిర్ణయంపై భక్తులు, టీటీడీ అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన యస్ బ్యాంక్ నుంచి కొద్ది నెలల క్రితమే రూ.1,300 కోట్ల విలువైన డిపాజిట్లను ఉపసంహరించుకొని వాటిని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోకి మరలించారు. యస్ బ్యాంక్‌లో ఖాతాదారులు రూ.50,000 మించి తీసుకోవడానికి వీలు లేదంటూ ఆర్‌బీఐ ఆంక్షలు విధించడం తెలిసిందే. గత ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడి ప్రైవేటు బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన విషయం తెలియడంతో చైర్మన్ ఆ మొత్తాన్ని ప్రభుత్వరంగ బ్యాంకులోకి తరలించారు. డిపాజిట్లు ఉపసంహరించుకోవద్దంటూ తీవ్రమైన ఒత్తిళ్లు వచ్చినా ఖాతరు చేయకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. సీఎం ఆదేశాలతో యస్ బ్యాంకు నుంచి రూ.1,300 కోట్లు ఉపసంహరించుకున్నారు.

ఎస్‌బీఐ చేతికి..?

ఎల్ఐసీతో కలిసి టేకోవర్ వార్తలు

రిజర్వ్ బ్యాంక్ మారటోరియం విధిస్తున్నట్లు ప్రకటించడానికి ముందు.. యస్ బ్యాంక్‌ను ఎల్ఐసీతో కలిసి ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సారథ్యంలోని కన్సార్షియం టేకోవర్ చేయనుందంటూ వార్తలు వచ్చాయి. దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కన్సార్షియం మొత్తం 49 శాతం వాటాలు కొనేలా ప్రతిపాదనలు ఉన్నట్లు సమాచారం. నియంత్రణాధికారాలు దక్కే స్థాయిలో వాటాలు కొనుగోలు చేసేందుకు సంబంధించి త్వరలోనే అధికారికంగా ప్రకటన కూడా రావొచ్చని అధికార వర్గాలు పేర్కొన్నాయి. గురువారం ముంబైలో ఎస్‌బీఐ బోర్డు సమావేశం కావడం ఈ వార్తలకు ఊతమిచ్చింది. యస్ బ్యాంక్ మూతబడే పరిస్థితి ఉండబోదంటూ ఎస్‌బీఐ చైర్మన్ రజనీష్ కుమార్ వ్యాఖ్యలు చేసిన కొన్నాళ్లకే ఈ పరిణామం చోటు చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొటక్ మహీంద్రా వంటి ప్రైవేట్ దిగ్గజ బ్యాంకులు.. యస్ బ్యాంక్‌ను టేకోవర్ చేసేందుకు అనువైనవంటూ గతంలో ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఈ వార్తలపై వివరణనివ్వాలంటూ ఎస్‌బీఐ, యస్ బ్యాంకులకు స్టాక్ ఎక్స్ఛేంజీలు సూచించాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిబంధనల ప్రకారం అలాంటి పరిణామాలేమైనా ఉన్న పక్షంలో వెల్లడిస్తామంటూ ఎస్‌బీఐ తెలియజేసింది. అటు యస్ బ్యాంక్ కూడా .. ఇప్పటిదాకా తమకు దీనిపై ఆర్‌బీఐ లేదా ప్రభుత్వం లేదా ఇతరత్రా నియంత్రణ సంస్థలు, ఎస్‌బీఐ నుంచి ఏ విధమైన సమాచారమూ రాలేదని తెలిపింది. అటు, బ్రోకరేజీ సంస్థలు మాత్రం యస్ బ్యాంక్ పరిస్థితి ఆశావహంగా లేదంటూ వ్యాఖ్యానించాయి. ఒకవేళ ఇన్వెస్టర్లకు బలవంతంగా అంటగట్టినా.. మొండిబాకీల రిస్కులు భారీగా ఉన్నందున బ్యాంకు విలువను సున్నా కింద లెక్కగట్టి తీసుకోవడమే జరగవచ్చని జేపీ మోర్గాన్ వర్గాలు వ్యాఖ్యానించాయి.

షేరు టార్గెట్ @ రూ. 1

అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ, జేపీ మోర్గాన్ యస్ బ్యాంక్ షేర్ టార్గెట్ ధరను రూ.1కు (గతంలో రూ.55)కు తగ్గించింది. రేటింగ్‌ను అండర్ వెయిట్‌గా కొనసాగించింది. ప్రస్తుత ధర (రూ.37)కు బాగా ఎక్కువ డిస్కౌంట్‌కు కొత్త మూలధనం లభించే అవకాశాలున్నందున టార్గెట్ ధరను రూ.1కు తగ్గిస్తున్నామని జేపీ మోర్గాన్ వివరించింది. గురువారం 52 వారాల కనిష్ట స్థాయికి పడిపోయిన యస్ బ్యాంక్ షేరు.. ఆ తర్వాత టేకోవర్ వార్తలతో బీఎస్‌ఈలో 26% పెరిగి రూ.36.85 వద్ద క్లోజయ్యింది.

బ్యాంకు ఆర్థిక పరిస్థితి.. / 2019 సెప్టెంబర్ ఆఖరు నాటికి

రుణాలు	రూ. 2,24,505 కోట్లు
డిపాజిట్లు	రూ. 2,09,497 కోట్లు
క్యూ2లో నష్టాలు	రూ. 600 కోట్లు
స్థూల ఎన్‌పీఏలు	7.39 శాతం
నికర ఎన్‌పీఏలు	4.35 శాతం
షేర్ ఆల్‌టైం గరిష్టం	రూ. 404
తాజా కనిష్ట స్థాయి	రూ. 28
ప్రస్తుత మార్కెట్ క్యాప్	రూ. 9,398 కోట్లు

పీఎఫ్ వడ్డీ రేటు 8.5 శాతానికి తగ్గింపు

- 2019-20 రేటు ప్రకటించిన ఈపీఎఫ్ఓ
- 7 ఏళ్ల కనిష్ట స్థాయికి కుదింపు

న్యూఢిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ, ఈపీఎఫ్ఓ.. 2019-20 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్‌పై వడ్డీ రేటును 8.5 శాతానికి సవరించింది. అంతక్రితం ఏడాది (2018-19) ఈ రేటు 8.65 శాతంగా ఉండగా.. ఈ సారి ఏకంగా 7-ఏళ్ల కనిష్ట స్థాయికి తగ్గించింది. భవిష్య నిధి సంస్థకు సంబంధించి అత్యున్నత నిర్ణయాత్మక అధికారం కలిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ (సీబీటీ) ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకుందని ట్రస్టీల సమావేశం అనంతరం కేంద్ర కార్మిక మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రకటించారు. దాదాపు ఆరు కోట్ల చందాదారులపై ఇది ప్రభావం చూపనుండగా.. 8.5 శాతం వడ్డీ రేటుతో.. రూ. 700 కోట్లు మిగులు ఉండనున్నట్లు వివరించారు. ఇక తాజా రేటు 2012-13 ఏడాది నాటి స్థాయిదని మంత్రిత్వ శాఖ సమాచారంలో వెల్లడైంది. 8.55 శాతం వడ్డీ రేటుతో అయితే రూ. 300 కోట్ల మిగులు ఉండేదని వెల్లడించింది. ఈపీఎఫ్ఓ 2015-16లో అత్యధికంగా 8.8 రేటును తమ ఖాతాదారులకు ఇచ్చింది.

శ్రీమంతులు పెరిగారు!

- ప్రస్తుతం దేశంలో యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ సంఖ్య 5,986
- 2024 నాటికి 73 శాతం వృద్ధితో 10,534కు చేరిక
- ఈక్విటీలే ప్రధాన ఇన్వెస్ట్‌మెంట్స్; ఆ తర్వాత బాండ్లు, రియల్టీలో..
- అత్యంత ఖరీదైన నగరాల్లో ఢిల్లీ, ముంబై, బెంగళూరు
- గ్లోబల్ నైట్‌ఫ్రాంక్ వెల్త్ రిపోర్ట్-2020 వెల్లడి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రపంచవ్యాప్తంగా అల్ట్రా హైనెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ (యూహెచ్ఎన్‌డబ్ల్యూఐ) సంఖ్య వేగంగా పెరుగుతోంది. భౌగోళిక రాజకీయ అస్థిరతలు, మందగించిన ఆర్థికాభివృద్ధి వంటివి శ్రీమంతుల సంపద వృద్ధికి విఘాతాన్ని కలిగించడం లేదు. ప్రస్తుతం మన దేశంలో 5,986లుగా ఉన్న యూహెచ్ఎన్‌డబ్ల్యూఐల సంఖ్య.. 2024 నాటికి 73 శాతం వృద్ధితో 10,354లకు చేరుతుందని నైట్ ఫ్రాంక్ అంచనా వేసింది. రూ.220 కోట్లకు పైగా నికర సంపద ఉన్న వాళ్లని యూహెచ్ఎన్‌డబ్ల్యూఐగా పరిగణించారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా అల్ట్రా శ్రీమంతులున్న దేశం అమెరికా. ఇక్కడ 2,40,575 మంది యూహెచ్ఎన్‌డబ్ల్యూఐలుంటే.. చైనాలో 61,587 మంది, జర్మనీలో 23,078 మంది ఉన్నారు. నైట్‌ఫ్రాంక్ వెల్త్ రిపోర్ట్-2020లోని పలు ఆసక్తికర అంశాలివే..

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సంపద కలిగిన నగరం న్యూయార్క్. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా లండన్, పారిస్ నగరాలు నిలిచాయి. మన దేశం నుంచి ముంబై 44వ స్థానంలో, ఢిల్లీ 58, బెంగళూరు 89వ స్థానంలో నిలిచాయి. 2024 నాటికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద సంపద కలిగిన కేంద్రంగా ఆసియా నిలుస్తుందని, ఐదేళ్ల వృద్ధి అంచనా 44 శాతం ఉంటుందని నివేదిక తెలిపింది. ఆసియాలో చూస్తే.. 73 శాతం వృద్ధితో ఇండియా మొదటి స్థానంలో నిలవగా.. ఆ తర్వాతి స్థానాల్లో 64 శాతంతో వియత్నాం, 58 శాతంతో చైనా, 57 శాతం వృద్ధితో ఇండోనేషియా దేశాలుంటాయని రిపోర్ట్ పేర్కొంది. ''ఇండియా ఆర్థికాభివృద్ధికి పెరుగుతున్న వినియోగదారుల సంఖ్యేనని.. ఇదే సంపద సృష్టికి సహాయపడుతుందని నైట్‌ఫ్రాంక్ చైర్మన్ అండ్ ఎండీ శిషీర్ బైజాల్ తెలిపారు. ప్రపంచ ఉత్పత్తులు, సేవలకు ఇండియా ప్రధాన మార్కెట్‌గా మారిందని చెప్పారు. అంతర్జాతీయ కంపెనీలకు ఉత్పాదక కేంద్రంగా భారత్ అవతరించిందని పేర్కొన్నారు.

ఈక్విటీలే ప్రధాన పెట్టుబడులు..

మన దేశంలోని మొత్తం యూహెచ్ఎన్‌డబ్ల్యూఐలలో 83% మంది ఈక్విటీల్లో, 77 శాతం మంది బాండ్లలో, 51% మంది ప్రాపర్టీల్లో పెట్టుబడులు ఆసక్తిగా ఉన్నారు. 2019లో యూహెచ్ఎన్‌డబ్ల్యూఐలు పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్స్ విభాగాల వారీగా చూస్తే.. 29% ఈక్విటీల్లో, 21% బాండ్లలో, 20% రియల్ ఎస్టేట్‌లో, 7% బంగారం, ఇతర ఆభరణాల్లో పెట్టుబడులు పెట్టారు.

102 చ.మీ. స్థలం @ ఏడున్నర కోట్లు

2018 డిసెంబర్ నుంచి 2019 డిసెంబర్ మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా లగ్జరీ రెసిడెన్షియల్ మార్కెట్ ధరల వృద్ధిలో మన దేశం నుంచి ఢిల్లీ, బెంగళూరు, ముంబై నగరాలు చోటు దక్కించుకున్నాయి. ప్రైమ్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ ఇండెక్స్ (పీఐఆర్ఐ)లో జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్, పోర్చుగల్‌లోని లిస్బన్‌లు తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన నగరం పశ్చిమ యూరప్‌లోని మోనాకో. ఇక్కడ మిలియన్ డాలర్లు (సుమారు రూ.7.5 కోట్లు)తో కొనగలిగే స్థలం కేవలం 16.4 చదరపు మీటర్ల (చ.మీ.). అదే మన దేశంలోని లగ్జరీ మార్కెట్లయిన ఢిల్లీలో 197 చ.మీ., ముంబైలో 102.2 చ.మీ., బెంగళూరులో 336 చ.మీ. స్థలం వస్తుంది.

కరోనా దెబ్బతో కుప్పకూలిన 'ఫ్లైబీ'

లండన్: కరోనా వైరస్ మహమ్మారి ధాటికి బ్రిటన్‌కు చెందిన విమాన యాన సంస్థ 'ఫ్లైబీ' కుప్పకూలింది. విమాన సేవలు నిర్వహించలేమంటూ చేతులెత్తేసింది. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఫ్లైట్స్ ఏర్పాటు చేసే పరిస్థితుల్లో లేమని తమ వెబ్‌సైట్లో ప్రకటించింది. అన్ని ఫ్లైట్స్‌ను నిలిపివేశామని, బ్రిటన్‌లో తక్షణం వ్యాపారం నిలిపివేస్తున్నామని పేర్కొంది. వాస్తవానికి ఈ ఏడాది జనవరిలోనే ఎయిర్‌లైన్ మూతబడే పరిస్థితి ఎదురైనా.. బ్రిటన్ ప్రభుత్వం పన్నులపరంగా కొంత వెసులుబాటు నివ్వడంతో కాస్త ఊపిరి పీల్చుకుంది. ఇంతలోనే పులిమీద పుట్రలా కరోనా వైరస్ సెగకు విమానసేవలు రద్దు అవుతుండటంతో కంపెనీ కోలుకోలేని పరిస్థితులు తలెత్తాయి. బ్రిటన్‌లో దేశీయంగా విమానసేవలు అందించే భారీ సంస్థ అయిన ఫ్లైబీలో 2,000 మంది సిబ్బంది ఉన్నారు.

27 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయిన ఎస్‌బీఐ కార్డ్స్ ఐపీఓ

న్యూఢిల్లీ: ఎస్‌బీఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ కంపెనీ ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్)కు ఇన్వెస్టర్ల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ నెల 2న మొదలై గురువారం ముగిసిన ఈ ఐపీఓ 27 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబయింది. కరోనా వైరస్ స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపుతున్నప్పటికీ, ఈ ఐపీఓ విశేషంగా విజయవంతం కావడం విశేషం. రూ.750-755 ప్రైస్‌బాండ్‌తో వచ్చిన ఈ ఐపీఓ ద్వారా ఈ కంపెనీ రూ.10,355 కోట్ల నిధులు సమీకరిస్తుందని అంచనా. దాదాపు 37 లక్షల దరఖాస్తులు వచ్చాయి. మొత్తం రూ.2,69,000 కోట్ల విలువైన బిడ్‌లు వచ్చాయి. ఈ నెల 16న ఈ షేర్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నది. కాగా గురువారం నాటికి గ్రే మార్కెట్ ప్రీమియమ్ (జీఎమ్‌పీ) రూ.160గా ఉందని సమాచారం.

బ్యాంక్ విలీన షేర్ల మార్పిడి ఖరారు

న్యూఢిల్లీ: పది ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు విలీనం ఈ నెలాఖరుకు పూర్తవ్వనున్నది. ఈ విలీనానికి సంబంధించి బ్యాంక్ షేర్ల మార్పిడి నిష్పత్తి గురువారం ఖరారైంది. వివరాలు...

పీఎన్‌బీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(ఓబీసీ), యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ)లు విలీనమవుతున్నాయి. ప్రతి వెయ్యి ఓబీసీ షేర్లకు గాను 1,150 పీఎన్‌బీ షేర్లను, ప్రతి వెయ్యి యూబీఐ షేర్లకు గాను 121 పీఎన్‌బీ షేర్లను కేటాయిస్తారు. రికార్డ్ డేట్‌ను ఈ నెల 25గా నిర్ణయించింది.

యూనియన్ బ్యాంక్...: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆంధ్రా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్‌లు విలీనమవుతున్నాయి. ప్రతి వెయ్యి ఆంధ్రా బ్యాంక్ షేర్లకు 325 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లను, ప్రతి వెయ్యి కార్పొరేషన్ బ్యాంక్ షేర్లకు 325 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లను జారీ చేస్తారు.

కెనరా బ్యాంక్: ఈ బ్యాంక్‌లో సిండికేట్ బ్యాంక్ విలీనమవుతోంది. ప్రతి వెయ్యి సిండికేట్ బ్యాంక్ షేర్లకు 158 కెనరా బ్యాంక్ షేర్లను కేటాయిస్తారు.

వీడని కోవిడ్-19 వైరస్ భయాలు

- సానుకూలంగానే అంతర్జాతీయ సంకేతాలు
- మన దగ్గర 30కు చేరిన కోవిడ్-19 వైరస్ కేసులు
- దీంతో ఆరంభ లాభాలు ఆవిరి
- 61 పాయింట్ల లాభంతో 38,471కు సెన్సెక్స్
- 18 పాయింట్లు పెరిగి 11,269కు నిఫ్టీ

కోవిడ్-19 (కరోనా) వైరస్ భయాలు వీడకపోవడంతో స్టాక్ మార్కెట్ గురువారం నష్టాల్లోనే ముగిసింది. వీక్లీ ఎన్ఎస్ఈ డెరివేటివ్స్ కాంట్రాక్టుల ముగింపు నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీలు తీవ్రమైన ఒడిదుడుకులకు గురయ్యాయి. అంతర్జాతీయ సంకేతాలు సానుకూలంగా ఉన్నా, స్టాక్ సూచీలు స్వల్ప లాభాలతోనే గట్టెక్కాయి. ఇంట్రాడేలో 479 పాయింట్లు ఎగసిన సెన్సెక్స్ చివరకు 61 పాయింట్ల లాభంతో 38,471 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 18 పాయింట్లు పెరిగి 11,269 పాయింట్ల వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 15 పైసలు పుంజుకున్నా (ఇంట్రాడేలో), ఆ ప్రభావం కనిపించలేదు.

501 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్

ఆసియా మార్కెట్ల జోరుతో సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైంది. రోజులో ఎక్కువ భాగం లాభాల్లోనే ట్రేడైంది. ఒక దశలో 479 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ట్రేడింగ్ చివర్లో 22 పాయింట్లు నష్టపోయింది. మొత్తం మీద రోజంతా 501 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. మన దేశంలో కోవిడ్-19(కరోనా) వైరస్ కేసులు 30కు పెరగడంతో సెన్సెక్స్, నిఫ్టీలు ఆరంభ లాభాలను నిలబెట్టుకోలేకపోయాయి. కాగా భారత్ వంటి వర్ధమాన దేశాల్లో కోవిడ్-19 (కరోనా) వైరస్ విధ్వంసం తీవ్రంగానే ఉండగలదనే ఆందోళనతో విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలు కొనసాగిస్తున్నారని నిపుణులంటున్నారు. టెలికం, బ్యాంక్‌ల మొండి బకాయిల సంబంధిత అంశాల కారణంగా సమీప భవిష్యత్తులో ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయని వారంటున్నారు. కరోనా వైరస్ కల్లోలం కారణంగా ఏర్పడిన ఆర్థిక ప్రతికూలతలను ప్రపంచ దేశాలన్నీ కలసికట్టుగా సమర్థవంతంగా ఎదుర్కొగలవన్న అశలతో ఆసియా మార్కెట్లు పెరిగాయి.

అమెరికా మార్కెట్లు.. భారీ పతనం

కరోనా వైరస్ బారిన పడి మృతి చెందిన వారి సంఖ్య అమెరికాలో 11కు చేరడం ఆ దేశ మార్కెట్లను భారీగా నష్టాల పాలు చేసింది. యూరప్ మార్కెట్లు 1-1.6% మేర నష్టపోగా, ఈ వార్త రాసే సమయానికి(రాత్రి గం.12.05) అమెరికా స్టాక్ సూచీలు 3-3.5 % నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఎస్‌జీఎక్స్ నిఫ్టీ 300 పాయింట్లు (2.67%) నష్టాల్లో ట్రేడవుతోంది. ఈ నష్టాలే కొనసాగితే, నేడు (శుక్రవారం) మన మార్కెట్‌కు భారీగా నష్టాలు తప్పవని నిపుణులంటున్నారు.

ఐవీఆర్‌సీఎల్‌కు గాబ్స్ మెగాకార్ప్ ఆఫర్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: లిక్విడేషన్ ప్రక్రియ ఎదుర్కొంటున్న మౌలిక రంగ కంపెనీ ఐవీఆర్‌సీఎల్ కొనుగోలుకు గాబ్స్ మెగాకార్ప్ లిమిటెడ్ ముందుకొచ్చింది. ఫిబ్రవరి 27న ఈ-వేలం ప్రక్రియలో రూ.1,654.77 కోట్లతో బిడ్ దాఖలు చేసింది. సికింద్రాబాద్‌కు చెందిన గాబ్స్‌ను (గతంలో రిలయన్స్ ఫైర్ అండ్ సేఫ్టీ) 1996లో స్థాపించారు. నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ నిర్ణయంపై ఈ సేల్ ఆధారపడి ఉంటుందని ఐవీఆర్‌సీఎల్ తెలిపింది. ఆర్థిక సంస్థలకు ఐవీఆర్‌సీఎల్ రూ.14,000 కోట్లకుపైగా రుణాలు బాకీ ఉంది.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	44,520	0
బంగారం (22 క్యారెట్లు)	42,400	0
వెండి (కిలో)	49,700	▼ 300
హైదరాబాద్/చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	43,280	▼ 60
బంగారం (22 క్యారెట్లు)	41,220	▼ 60
వెండి (కిలో)	49,700	▼ 30
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	43,600	▼ 200
బంగారం (22 క్యారెట్లు)	40,310	▼ 250
వెండి (కిలో)	47,500	▼ 200
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	44,380	▼ 80
బంగారం (22 క్యారెట్లు)	41,280	▼ 100
వెండి (కిలో)	48,000	0
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	44,600	▼ 30
బంగారం (22 క్యారెట్లు)	41,220	▼ 60
వెండి (కిలో)	47,400	▼ 200

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన పాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	46.30 $ (రాత్రి 11.30కు)	46.78 (బుధవారం ముగింపు)
బ్రెంట్	50.48 $ (రాత్రి 11.30కు)	51.13 (బుధవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 6-3-2020

విశాఖ	350-00
చిత్తూరు	323-00
వరంగల్	278-00
విజయవాడ	310-00
గోదావరి	310-00
5-3-2020 ఫామ్ ధర...	
హైదరాబాద్	275-00

శాంసంగ్ గెలాక్సీ ఎస్20 సిరీస్ విడుదల

హైదరాబాద్: ప్రముఖ మొబైల్ రిటైల్ చైన్ సెలెక్ట్ మొబైల్స్.. శాంసంగ్ గెలాక్సీ ఎస్20 సిరీస్ స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ తొలి 5జీ ఆధారిత ఫ్లాగ్‌షిప్ సిరీస్‌ను సెలెక్ట్ బ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్‌టీఆర్ గురువారం విడుదలచేశారు.

కనీస టారిఫ్ లేకుంటే గుత్తాధిపత్యమే

టెల్కోల అభిప్రాయం

న్యూఢిల్లీ: కనీస టారిఫ్‌లను నిర్ణయించే విషయంలో టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ జోక్యం చేసుకోకపోతే మార్కెట్లో గుత్తాధిపత్యానికి దారి తీసే ప్రమాదముందని టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా ఆందోళన వ్యక్తం చేసింది. టెలికం రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి బైటపడేందుకు కనీసం రెండేళ్లపాటైనా కనీస ధర విధానాన్ని కొనసాగించాలంటూ భారతి ఎయిర్‌టెల్ పేర్కొంది. టెలికం రంగం ఆరోగ్యంగా ఉండాలంటే డేటా సేవలకు కనీస చార్జీలను నిర్ణయించాల్సిన అవసరం ఉందని జియో అభిప్రాయపడింది. ప్రస్తుతానికి 1 జీబీ డేటాకు రూ. 15గా టారిఫ్ నిర్దేశించాలని.. వినియోగం పెరిగే కొద్దీ ఆరు నుంచి తొమ్మిది నెలల్లో దీన్ని రూ.20కి పెంచవచ్చని తెలిపింది. ప్రస్తుతం జీబీ డేటాకు చార్జీలు రూ. 9-12 దాకా ఉంటోంది. టెలికం సేవల టారిఫ్ అంశాలపై ట్రాయ్ రూపొందించిన చర్చాపత్రంపై టెల్కోలు ఈ మేరకు తమ అభిప్రాయాలు తెలియజేశాయి. మరోవైపు, టెలికం రంగానికి ఊరట చర్యలేమైనా ఉంటే.. మొత్తం పరిశ్రమ స్థాయిలోనే ఉంటాయని,



ఏదో ఒక కంపెనీకి పరిమితం కాబోవని టెలికం శాఖ వర్గాలు తెలిపాయి. లైసెన్సు ఫీజు, స్పెక్ట్రం యూసేజీ చార్జీల బాకీల విషయంలో ఊరట కోసం వొడాఫోన్ ఐడియా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వొడాఫోన్ గ్రూప్ సీఈవో నిక్ రీడ్ శుక్రవారం కేంద్ర సమాచార శాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్‌తో భేటీ కానున్నారు.

సైయంట్ ప్రెసిడెంట్, సీఓఓగా కార్తికేయన్ నటరాజన్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: టెక్నాలజీ సర్వీసెస్ అండ్ సొల్యూషన్స్ కంపెనీ సైయంట్ తన మేనేజ్‌మెంట్‌ని విస్తరించింది. ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ)గా కార్తికేయన్ నటరాజన్‌ను నియమించినట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈయన గ్లోబల్ బిజినెస్ ఆపరేషన్స్ విభాగానికి నాయకత్వం వహిస్తారని.. ఏరోస్పేస్, డిఫెన్స్, కమ్యూనికేషన్స్, ట్రాన్స్‌పోర్టేషన్, సెమికండక్టర్, ఎనర్జీ, యూటిలిటీస్ వంటి విభాగాల వృద్ధికి తోడ్పాడునందిస్తారని సైయంట్ ఎండీ అండ్ సీఈఓ కృష్ణ బొడనపు ప్రకటనలో తెలిపారు. కార్తికేయన్ గతంలో ఈయన టెక్ మహీంద్రాలో ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఇంజనీరింగ్ స్ట్రాటర్జీస్ విభాగాన్ని నాయకత్వం వహించారు.

హైదరాబాద్ వద్ద హిండ్‌వేర్ వాటర్ హీటర్ ప్లాంట్

భారత్‌లో ఇదే అతిపెద్ద ప్లాంటు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హిండ్‌వేర్ బ్రాండ్‌తో గృహోపకరణాల తయారీలో ఉన్న సామానీ హోమ్ ఇన్నోవేషన్ హైదరాబాద్ వద్ద వాటర్ హీటర్ ప్లాంటును నెలకొల్పుతోంది. ఇందుకోసం కంపెనీ ఇప్పటికే 6 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసింది. వాటర్ హీటర్ల తయారీలో భారత్‌లో ఇదే అతిపెద్ద ప్లాంటు కానుంది. ఏటా ఆరు లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యంతో ఇది రానుంది. ఎంత మొత్తం వెచ్చించేది ఇప్పుడే చెప్పలేమని సామానీ హోమ్ ఇన్నోవేషన్ సీఈవో రాకేశ్ కౌల్ సాక్షి బిజినెస్ బ్యూరోకు తెలిపారు. 2021 సెప్టెంబరు నుంచి ఈ ప్లాంటులో తయారీ ప్రక్రియ ప్రారంభం కానుంది.

రియల్‌మి-6 సిరీస్ విడుదల

ప్రారంభ ధర రూ. 12,999

న్యూఢిల్లీ: చైనాకు చెందిన మొబైల్ హ్యాండ్‌సెట్స్ తయారీ కంపెనీ 'రియల్‌మి' తాజాగా 6 సిరీస్ స్మార్ట్ ఫోన్లను గురువారం భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. అల్ట్రా స్మూత్ డిస్‌ప్లే కలిగిన ఈ నూతన సిరీస్ ప్రారంభ ధర రూ. 12,999గా ఉన్నట్లు ప్రకటించింది. రియల్‌మి 6, 6ప్రో ఫోన్లలో.. 64ఎంపీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) క్వాడ్ కెమెరా, రియల్‌మి యూఐ ఆధారిత ఆండ్రాయిడ్ 10 ఓఎస్, కేవలం 60 నిమిషాల్లో సున్నా నుంచి 100 శాతం చార్జింగ్ అయ్యే సౌలభ్యం ఉన్నట్లు సంస్థ ఇండియా సీఈఓ మాధవ్ శేత్ వెల్లడించారు. ఇందులో హైఎండ్ ధర రూ. 18,999 వరకు ఉన్నట్లు తెలిపారు. ఇక 2.4 సెంటీమీటర్ల స్మార్ట్ బ్యాండ్‌ను విడుదల చేసింది.

ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ సంస్థపై దివాలా పిటిషన్

సింగపూర్: ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఐటీఎన్ఎల్) విదేశీ అనుబంధ సంస్థ ఐటీఎన్ఎల్ ఆఫ్‌షోర్ పీటీఈ లిమిటెడ్‌పై సింగపూర్ కోర్టులో గ్లోబల్ బ్యాంకింగ్ దిగ్గజం- హెచ్ఎస్‌బీసీ దివాలా అస్త్రాన్ని ప్రయోగించింది. సంస్థపై 'వైండింగ్ అప్' పిటిషన్ దాఖలు చేసింది. రూ.1,000 కోట్లకుపైగా బకాయిలు రాబట్టే క్రమంలో హెచ్ఎస్‌బీసీ ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రుణ సంక్షోభంలో కూరుకుపోయిన ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ గ్రూప్‌లోని ఒక సంస్థపై ఈ తరహా పిటిషన్ దాఖలు కావడం ఇదే తొలిసారి. ఐటీఎన్ఎల్ ఆఫ్‌షోర్ పీటీఈ లిమిటెడ్ జారీచేసిన 1,000 మిలియన్ల చైనా యువాన్ల (రూ.1,050 కోట్లకుపైగా) విలువైన బాండ్లలో హెచ్ఎస్‌బీసీ పెట్టుబడులు పెట్టింది. నిజానికి ఈ బాండ్లు 2021లో మెచ్యూరిటీకి వస్తాయి.

50 బిలియన్ డాలర్ల ఎగుమతులకు 'కోవిడ్' దెబ్బ!

ఫిబ్రవరిపై ఐక్యరాజ్యసమితి అంచనాలు

ఐక్యరాజ్యసమితి: కోవిడ్-19 వల్ల ఒక్క ఫిబ్రవరిలోనే 50 బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ ఎగుమతులకు విఘాతం కలిగిఉండవచ్చని ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. ముఖ్యంగా తయారీ రంగ ఎగుమతులు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూలతలను ఎదుర్కొన్నట్లు పేర్కొంది. అంతర్జాతీయ వాణిజ్యం, కమోడిటీలకు సంబంధించి యూఎన్‌సీటీఏడీ (యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్) విభాగం చీఫ్ పమేలా కోక్-హమిల్టన్ ఈ అంశంపై మాట్లాడారు. చైనా మ్యానుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ)ని ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. ఈ సూచీ ఫిబ్రవరిలో 20 పాయింట్లు పడిపోయి 37.5కు చేరిన విషయాన్ని ప్రస్తావించారు. 2004 తర్వాత ఈ స్థాయికి సూచీ పడిపోవడం ఇదే తొలిసారి.

కరోనాకు బీమా కవరేజ్ ఉంది

అధికారికంగా ప్రకటించిన కౌన్సిల్

ముంబై: సాధారణ బీమా పాలసీలకు కరోనా వైరస్ (కోవిడ్ -19) కవరేజ్ ఉందని జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ప్రకటించింది. అంటువ్యాధులకు బీమా వర్తిస్తుందని, ఇందులో భాగంగానే ప్రపంచాన్ని వణికిస్తోన్న కరోనా వైరస్‌కు సైతం హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటుందని బీమా రంగంలోని 44 కంపెనీలను సభ్యులుగా కలిగి ఉన్న కౌన్సిల్ స్పష్టంచేసింది. ఈ అంశంపై చైర్మన్ ఏ.వీ గిరిజా కుమార్ మాట్లాడుతూ.. 'దాదాపు మనుగడలో ఉన్న అన్ని ఆరోగ్య బీమా పాలసీలకు కరోనా కవరేజ్ ఉంది. ఈ విషయాన్ని బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) బుధవారం ప్రకటించింది. కవరేజ్ వర్తింపజేయడం కోసం కొత్త విధానాన్ని రూపొందించాల్సిన అవసరం లేదని, ఈ వ్యాధి కేసులకు త్వరితగతిన చికిత్స అందేలా చూడాలని పరిశ్రమను మాత్రమే ఐఆర్‌డీఏఐ కోరింది' అని వ్యాఖ్యానించారు.

ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ విశ్వనాథన్ బాధ్యతల విరమణ!

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్‌గా ఎన్ఎస్ విశ్వనాథన్ తన బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించారు. మార్చి 31వ తేదీలోపు ఈ నిర్ణయం అమల్లోకి వస్తుంది. ఆరోగ్యం సహకరించకపోవడమే దీనికి ప్రధాన కారణం. 2016 జూన్ 28న ఆయన మూడేళ్ల కాలానికి డిప్యూటీ గవర్నర్‌గా నియమితులయ్యారు. గత ఏడాది జూన్‌లో ఆయన పదవీకాలాన్ని కేంద్రం మరో ఏడాది పొడిగించింది. దీనిప్రకారం ఆయన ఈ ఏడాది జూలై 3న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అత్యున్నత స్థాయి వర్గాల కథనం ప్రకారం అనారోగ్య కారణాల వల్ల బాధ్యతల నుంచి తప్పించాలన్న ఆయన విజ్ఞప్తిని రిజర్వ్ బ్యాంక్ అంగీకరించింది. కేంద్ర క్యాబినెట్ ఇంకా ఆమోదించాల్సి ఉంది. క్యాబినెట్ ఆమోదం ఎప్పుడైనా లభించే వీలుంది. రాజీనామాను క్యాబినెట్ ఆమోదిస్తే, 2018లో శక్తికాంత్ దాస్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత పదవీవిరమణ సమయానికంటే ముందే బాధ్యతల నుంచి వైదొలగిన రెండవ వ్యక్తిగా విశ్వనాథన్ నిలుస్తారు. 2019 జూన్‌లో డిప్యూటీ గవర్నర్‌గా విరాల్ ఆచార్య బాధ్యతలు విరమించారు. వ్యక్తిగత అంశాలు దీనికి కారణమని అప్పట్లో ఆచార్య ప్రకటించారు. నిజానికి ఏప్రిల్ చివరివరకైనా బాధ్యతల్లో కొనసాగాలని 62 సంవత్సరాల విశ్వనాథన్ భావించారు.

రథంపై ఊరేగుతున్న స్వామివారు

యాదాద్రిలో వైభవంగా రథోత్సవం

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి కల్యాణ దంపతులు లక్ష్మీనరసింహులు రథంపై ఊరేగారు. సాయంత్రం 7 గంటలకు బాలాలయంలో ఆచార్యులు ఆగమశాస్త్ర ప్రకారం రథోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం రథాంగ హోమం, రథబలి తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపించారు. ఆ వెంటనే స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకార సేవా రథంపై అధిష్ఠింపజేసి బాలాలయంలో రథోత్సవం నిర్వహించారు. ఇక రాత్రి 8 గంటలకు యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం నుంచి పట్టణ పుర వీధుల్లో రథోత్సవం జరిపించారు.

వైభవంగా పగిడిద్దరాజు జాతర

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను తలపించేలా సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతరను గురువారం భద్రాద్రి జిల్లా గుండాల మండలం యాపలగడ్డలో వైభవంగా నిర్వహించారు. ఆరెం వంశీయుడైన పగిడిద్దరాజును, కంకవనాన్ని అడవి నుంచి ఆలయానికి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. అనంతరం పూజలు చేశారు. మేడారం జాతర ముగిసిన సుమారు నెల రోజులకు ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీ.

– సాక్షి ఫొటో జర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం

మహిళా కండక్టర్‌పై కానిస్టేబుల్ దాడి

జడ్చర్ల: బస్సులో టికెట్ తీసుకోవాలని అడిగిన మహిళా కండక్టర్‌పై ఓ కానిస్టేబుల్ దాడికి పాల్పడ్డాడు. వివరాలు.. హైదరాబాద్-2 డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు గురువారం ఉదయం కొల్లాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. మధ్యలో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కోర్టు వద్ద ఓ నిందితుడితో కలిసి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణరెడ్డి, కానిస్టేబుల్ ఆర్‌కే గౌడ్ బస్సు ఎక్కారు. దీంతో టికెట్ తీసుకోవాలని కండక్టర్ శ్రీలత వారిని అడగగా కానిస్టేబుల్ తీసుకోవడానికి నిరాకరించాడు. తాము పోలీసులమని విధి నిర్వహణలో ఉన్నామని బదులిచ్చాడు. వారెంట్ చూపించాలని కోరగా తాము కొత్త బస్టాండ్‌లో దిగుతామని చెప్పాడు. ఆర్టీసీ అధికారులు తనిఖీ చేస్తే తమపై చర్యలు తీసుకుంటారని ఆమె చెప్పగా తాను రూ.పది వేలైనా చెల్లిస్తానంటూ దుర్భాషలాడాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. కొత్త బస్టాండ్ సమీపంలోకి బస్సు చేరుకుంటున్న సమయంలో సదరు కానిస్టేబుల్ నిందితుడి చేతులకు వేసిన గొలుసుతో కండక్టర్ తలపై బాదగా ఆమెకు స్వల్ప గాయమైంది. దీంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం కండక్టర్‌ను చికిత్స నిమిత్తం బాదేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇదిలాఉండగా తనపైనే కండక్టర్ శ్రీలత చేయి చేసుకుందని కానిస్టేబుల్ ఆర్‌కే గౌడ్ పేర్కొన్నారు.

ప్రయాణికులతో సంతకాలు తీసుకుంటున్న కండక్టర్ శ్రీలత

రాష్ట్రీయం

ఆర్టీసీలో కొత్త అధ్యాయం!

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణకు యాజమాన్యం ఆదేశాలు

- ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ
- మహిళా ఉద్యోగులు, ప్రయాణికులకు సన్మానాలు
- మేనేజింగ్ డైరెక్టర్ నుంచి ఆదేశాలు

సాక్షి, కామారెడ్డి: ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోలలో వేడుకలు నిర్వహించాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నుంచి ఈ మేరకు ఆయా డిపోలకు ఆదేశాలు అందాయి. సమాజాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో గొప్పదని భావిస్తున్న ఆర్టీసీ.. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, మహిళా శక్తి లేని సమాజాన్ని ఊహించుకోలేమని పేర్కొంటూ మహిళా దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని ఆయా డిపోల అధికారులను ఆదేశించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్టీసీ యాజమాన్యం మహిళా దినోత్సవాన్ని నిర్వహించడానికి చర్యలు చేపట్టడంపై కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆర్టీసీలో 49,337 మంది ఉద్యోగులు ఉండగా.. అందులో 5,066 మంది మహిళలు ఉన్నారు. మహిళా ఉద్యోగులు.. పురుషులతో సమానంగా పని చేస్తూ సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఉద్యోగుల కృషిని గుర్తించిన యాజమాన్యం.. అన్ని డిపోలలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సంకల్పించింది. మహిళా దినోత్సవం రోజున వారికి స్పెషల్ క్యాజువల్ లీవ్‌లు మంజూరు చేయాలనీ నిర్ణయించింది.

సన్మానంతో ప్రోత్సాహం..

ప్రజారవాణాలో కీలకమైన ఆర్టీసీలో మహిళా ఉద్యోగులే కాకుండా సంస్థలో పనిచేస్తున్న పురుష ఉద్యోగుల కుటుంబాలు ముఖ్యంగా వారి భార్యలు, అలాగే మహిళా ప్రయాణికుల పాత్రను ఆర్టీసీ యాజమాన్యం గుర్తించింది. మహిళా దినోత్సవం రోజున మహిళా ఉద్యోగులతో పాటు పురుష ఉద్యోగుల భార్యలు, మహిళా ప్రయాణికులను సన్మానించి వారిని ప్రోత్సహించాలని నిర్ణయించింది.

మహిళా కండక్టర్లను వీడని కష్టాలు

ఆర్టీసీ యాజమాన్యం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులను గుర్తించడం సంతోషమే అయినా తమకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలేదని సంస్థలోని మహిళా కార్మికులు

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బస్సుల్లో కండక్టర్లుగా పనిచేస్తున్నవారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నెలసరి సమయంలో వారి ఇబ్బంది అంతాఇంతా కాదు. నెలలో కనీసం మూడు రోజుల పాటు ప్రత్యేక సెలవులు ఇవ్వాలని ఎంతో కాలంగా మహిళా కండక్టర్లు కోరుతున్నారు. అలాగే ప్రసూతి సెలవులు ఆరు నెలలతో పాటు మూడు నెలల పాటు చైల్డ్‌కేర్ సెలవులను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇవ్వాలని కోరుతున్నారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న యాజమాన్యం తమ సమస్యల పరిష్కారంపై కూడా దృష్టి పెట్టాలని పలువురు మహిళా కార్మికులు కోరుతున్నారు.

ప్రమాదం కాదు.. ఆత్మహత్య!

- మలుపు తిరిగిన పెద్దపల్లి ఎమ్మెల్యే సోదరి కుటుంబం జలసమాధి కేసు
- భార్యాభర్తల డైరీల్లో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనతో రాతలు
- చేతిరాత నిపుణుల పరిశీలనకు డైరీలు

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సోదరి కుటుంబం కరీంనగర్ కాకతీయ కాలువలో కారుతో సహా జలసమాధి అయిన కేసు కీలక మలుపు తిరిగింది. ఎమ్మెల్యే బావ నారెడ్డి సత్యనారాయణరెడ్డి, సోదరి రాధలకు సంబంధించి లభ్యమైన డైరీల్లో రాసిన రాతలు జరిగిన సంఘటన బలవన్మరణమనే అభిప్రాయాన్ని కలిగిస్తున్నాయి. సత్యనారాయణరెడ్డి కారు జనవరి 27న కాలువలో పడగా, ఓ ప్రమాదం కారణంగా కాలువలో నీటి ప్రవాహాన్ని నిలిపివేయడంతో ఫిబ్రవరి 12న జలసమాధి అయిన కారు వెలుగు చూసింది. కాగా వీరి కారు నీళ్లలో పడడానికి రెండు రోజుల ముందే ప్రమాదవశాత్తూ సుల్తానాబాద్‌కు చెందిన దంపతులు ప్రయాణిస్తున్న కారు కాలువలో పడి కొట్టుకుపోయి, భార్యాభర్తలు చనిపోయిన సంఘటన ఈ ఘటనకు ప్రేరణ ఇచ్చి ఉంటుందని విశ్లేషిస్తున్నారు. ఆత్మ హత్య చేసుకునే ఉద్దేశంతోనే భార్య రాధ, కూతురు వినయశ్రీతో కలసి సత్యనారాయణరెడ్డి కారును కాకతీయ కాలువలోకి తీసుకెళ్లినట్లు పోలీసులు నిశ్చితాభిప్రాయానికి వచ్చారు. ఆరేళ్ల క్రితం కొడుకు మరణించిన నాటి నుంచి మానసికంగా తీవ్ర వేదన అనుభవిస్తున్న భార్యాభర్తలు ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో కలత చెంది ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. కరీంనగర్ మార్కెట్‌లో ఎరువుల దుకాణం నడిపే సత్యనారాయణరెడ్డి, షాపులోని డైరీలో ఆత్మహత్య చేసుకునే ఉద్దేశంతో రాసిన రాతలు వెలుగుచూసినట్లు పోలీసులు చెబుతున్నారు. తన కుటుంబం చనిపోతే ఆస్తిని తిరుమల తిరుపతి దేవస్థానానికి అప్పగించాలని ఆ డైరీలో రాసి ఉందని తెలుస్తోంది. అలాగే సత్యనారాయణరెడ్డి నివాసంలో సోదాలు జరిపినప్పుడు దొరికిన డైరీలు, పుస్తకాల్లో ఆయన భార్య రాధ ఆత్మహత్యకు సిద్ధమైన భావన వచ్చేలా పలు చోట్ల రాసుకున్నట్లు సమాచారం. డైరీల్లో ఇంకేం రాశారనే విషయంలో పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. ఎరువుల దుకాణంలో దొరికిన డైరీతోపాటు ఇంట్లో లభించిన పుస్తకాలు, డైరీలను కూడా హైదరాబాద్‌లోని చేతిరాత నిపుణుల పరిశీలనకు పంపిస్తున్నట్లు కరీంనగర్ కమిషనర్ కమలాసన్ రెడ్డి 'సాక్షి'కి తెలిపారు. కాగా, ఆరేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో కొడుకు మరణించడంతో సత్యనారాయణరెడ్డి, ఆయన భార్య రాధ తీవ్ర వేదనకు లోనయ్యారని సమాచారం. అప్పటి నుంచి పలు మార్లు ఆత్మహత్య, చావుల గురించి సన్నిహితుల వద్ద మాట్లాడేవారని తెలిసింది.

కుంటిసాకులతో కూల్చొద్దు

- సచివాలయ భవనాల కేసులో పిటిషనర్ల వాదన
- విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: అగ్నిప్రమాదాలు జరిగితే నివారణ చర్యలు తీసుకోలేకపోతున్నామని, భవనాలు నీరుగారుతున్నాయన్న కారణంతో నిక్షేపంగా ఉన్న భవనాల్ని కూల్చి, తిరిగి కొత్తగా సచివాలయాన్ని నిర్మిస్తామని ప్రభుత్వం చెప్పడాన్ని పిటిషనర్ల తరపు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇలాంటి కుంటిసాకులు చెప్పి భవనాల్ని కూల్చేయకూడదని చెప్పారు. కొత్తగా సచివాలయాన్ని నిర్మించేందుకు రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్లు ఖర్చు చేయాలనే ప్రతిపాదన అమలు జరిగితే ప్రజాధనం వృధా అవుతుందని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది సరసాని సత్యంరెడ్డి వాదించారు. సచివాలయ భవనాల్ని కూల్చరాదని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, ఎంపీ ఎ.రేవంత్‌రెడ్డి, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాలపై గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్‌రెడ్డిలతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. గ్రామాల్లో మరుగుదొడ్లు దూరంగా ఉన్నాయని చెప్పి ఇళ్లను కూల్చేస్తారా లేక మరుగుదొడ్లను కూల్చేస్తారా అని న్యాయవాది ప్రశ్నించారు. ఎమ్మెల్సీగా ఉన్న జీవన్‌రెడ్డి పిల్ వేయకూడదని ఎలా చెబుతారని, ప్రజాధనం వృధా అవుతుంటే పిల్స్ వేయడం పౌరునిగా ఆయన బాధ్యతని చెప్పారు. పిల్స్‌కు విచారణ అర్హత లేదని ప్రభుత్వం చెప్పడంపై ఆయన అభ్యంతరం చెప్పారు. ప్రజాధనాన్ని వృధా చేయడమంటే నేరానికి పాల్పడినట్లేనని, ఇలాంటి సందర్భాల్లో ఆరు నెలలు జైలు శిక్ష విధించేలా చట్టాలున్నాయని సత్యంరెడ్డి గుర్తు చేశారు. ఢిల్లీ సచివాలయానికి వేల సంవత్సరాల చరిత్ర ఉందని, పాతబడిందని చెప్పి ఒక్క ఇటుకను కూడా తొలగించలేదన్నారు. అదే విధంగా చార్మినార్‌ను నిర్మించి 400 ఏళ్లకు పైబడిందని, ఇలాంటి చారిత్రక కట్టడాలకు మరమ్మతులు చేయాలేగానీ కూల్చేసి మళ్లీ కట్టేస్తామనడం అవివేకమని వ్యాఖ్యానించారు. సచివాలయాన్ని ఖాళీ చేయడం వల్ల పాలన అంతా తలోచోటుకు చేరిందని, సీఎం ప్రగతి భవన్‌లో ఉంటే ఇతరులు వేరువేరు భవనాల నుంచి పాలన చేస్తున్నారని చెప్పారు. ప్రధాన కార్యదర్శి కార్యాలయాన్ని బీఆర్‌కే భవనంలో ఏర్పాటు చేశారని, హుస్సేన్‌సాగర్ కనబడేందుకు ఏకంగా రూ.6 కోట్లు ఖర్చు చేశారని, ఆ సీఎస్ ఉన్నది కేవలం ఆరేడు మాసాలేనని చెప్పారు. ఎంపీ రేవంత్‌రెడ్డి తరపున న్యాయవాది రజనీకాంత్‌రెడ్డి, విశ్వేశ్వరరావు తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్‌లు వాదించారు. వాదనలు శుక్రవారం కూడా కొనసాగనున్నాయి.

సెన్సార్ బోర్డు అధికారిగా బాలకృష్ణ

సాక్షి, హైదరాబాద్: ఇకపై ఎలాంటి జాప్యం లేకుండా సెన్సార్ ధృవీకరణ పత్రం మంజూరుకు కృషి చేస్తానని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) ప్రాంతీయ అధికారి వి.బాలకృష్ణ తెలిపారు. గురువారం సీబీఎఫ్‌సీ ప్రాంతీయ అధికారిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి అయిన బాలకృష్ణ ఇంతకు ముందు సమాచార, ప్రసార మంత్రిత్వశాఖలో క్షేత్ర ప్రచార అధికారిగా, యోజన తెలుగు మాస పత్రిక ఎడిటర్‌గా, ఆలిండియా రేడియో న్యూస్ ఎడిటర్‌గా, పత్రికా సమాచార కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేశారు. ఇద్దరు ఉప రాష్ట్రపతుల వద్ద ఇన్ఫర్మేషన్ అధికారిగా పని చేసి బదిలీపై హైదరాబాద్ సెన్సార్ బోర్డు ప్రాంతీయ అధికారిగా నియమితులయ్యారు.

'పంచాయతీ కార్యదర్శులకు' ప్రసూతి సెలవులు

సాక్షి, హైదరాబాద్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు శుభవార్త. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల తరహాలోనే వీరికి కూడా 120 రోజుల ప్రసూతి సెలవులు ప్రకటిస్తూ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.

మేడ్చల్ స్టేషన్‌కు పీయూష్ అభినందన

సాక్షి, హైదరాబాద్: చూడముచ్చటగా సింగారించుకున్న మేడ్చల్ రైల్వేస్టేషన్‌పై ఆ శాఖ మంత్రి పీయూష్ గోయల్ అభినందనలు కురిపించారు. రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ మెట్లపై జాతీయ పక్షి నెమలి, జంతువు పులి చిత్రాలున్న ఫొటోలను ట్విట్టర్‌లో ఆయన పోస్ట్ చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే అన్ని స్టేషన్లను ముస్తాబు చేస్తోంది. ఇప్పటికే 40 స్టేషన్లను సుందరీకరించింది. అందులో మేడ్చల్ కూడా ఒకటి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited,Sakshi Press, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792, Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.